ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
31-10-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 271, పేజీలు : 12 వెల : 6.50

మహారాష్ట్ర స్పీకర్‌కు 'సుప్రీం' మళ్లీ గడువు 9లో

లిక్కర్ స్కాం: సిసోడియాకు 'సుప్రీం'లో చుక్కెదురు

# బాబుపై మరో కేసు

## మద్యం కంపెనీలకు అక్రమ అనుమతి!



**విజయవాడ,అక్టోబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై సిఐడి మరో కేసును నమోదు చేసింది. మద్యం కంపెనీలకు అక్రమంగా అనుమతినిచ్చారన్న ఆరోపణలపై పిసి యాక్ట్ కింద ఈ కేసును సిఐడి నమోదు చేసింది. ఈ మేరకు ఎసిబి కోర్టుకు ఎఫ్ఐఆర్ నకలను సోమవారం సిఐడి అధికారులు అందజేసారు. ఇప్పటికే రెండు కేసులో ఎసిబి కోర్టులో చంద్రబాబుపై కేసులకు సంబంధించి పిటి వారెంట్లు విచారణ పరిధిలో ఉన్నాయి.

**చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు!**

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెలుగుదేశం పార్టీ చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై తీర్పు హైకోర్టు రిజర్వు చేసింది. మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై మంగళవారం నిర్ణయం వెల్లడిస్తామన హైకోర్టు న్యాయమూర్తి స్పష్టం చేసారు. మెయిన్ బెయిల్ పిటిషన్‌పై వాదనలు ఎప్పుడనేది మంగళ వారం నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. స్కిల్ కేసులో ఎసిబి కోర్టు బెయిల్ఇచ్చేందుకు నిరాకరించడంతో చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించారు. చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాది దమ్మా లపాటి శ్రీనివాస్‌వాదించారు. మరో సీనియర్ న్యాయవాది సిద్దార్ధ లూథ్రా వర్చువల్‌గా వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి హాజరయ్యారు. చంద్రబాబు ఆరోగ్యం దృష్ట్యా బెయిల్ ఇవ్వాలని, కంటికి ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారనపి చంద్రబాబు తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు, చంద్రబాబు ఆరోగ్య విషయంలో ప్రభుత్వం వైద్యుల సూచనలను పరిగణన లోకి తీసు కుని చికిత్సను అందిస్తోందని ≫2



# ఇక పారిశ్రామిక విప్లవం

## ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకింగ్స్‌లో ఏపి ప్రథమస్థానం

### సిఎం జగన్ అధ్యక్షతన స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశం

### సమావేశంలో మొత్తంగా రూ.19,037 కోట్ల పెట్టుబడులకు ఆమోదం

**విజయవాడ,అక్టోబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామికరంగంలో అనుహ్య మార్పులు వస్తున్నాయని, వాటిని అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు స్థిరమైన కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఇండస్ట్రీయల్ ఉత్పాదకతలో సాంకేతికంగా అంతర్జాతీయంగా చోటు చేసుకుంటున్న విప్లవాత్మక మార్పులను రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి వినియోగించుకుంటున్నామని తెలిపారు. మనం ఈ విధానంలో అడుగులు ముందుకు వేస్తున్నందునే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకింగ్స్‌లో దేశంలోనే ప్రథమస్థానంలో ఉన్నామన్నారు. సిఎం జగన్ క్యాంపు కార్యాలయంలో సిఎం జగన్ అధ్యక్షతన స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్(ఎస్ఐపీబీ) పలు పరిశ్రమలకు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ఇవాళ జరిగిన స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు(ఎస్ఐపీబీ) సమావేశంలో మొత్తంగా రూ.19,037 కోట్లు పెట్టుబడులకు ఆమోదం లభించింది. తద్వారా 69, 5656మందికి ఉద్యోగాలులభిస్తాయి. రూ.4,640 కోట్లు పెట్టుబడితో చిత్తూరు జిల్లా పుంగనూరులో ఎలక్ట్రిక్ బస్సుల తయారీ పరిశ్రమ, విజయనగరం జిల్లా ఎస్ కోటలో జెఎస్‌డబ్ల్యూ ఇండస్ట్రియల్‌ను రూ.531కోట్లు పెట్టుబడితో ఏర్పాటు చేస్తారు. శ్రీకాకుళం జిల్లా అచ్యుతాపురం ఎస్ఈజెడ్‌లో స్టైల్ కంపెనీ ఆధ్వర్యంలో రూ.166 కోట్లు పెట్టుబడితో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎలక్ట్రానిక్ ప్రొడక్ట్స్ తయారీ యూనిట్‌ను, నెల్లూరు జిల్లా కృష్ణపట్టణం కోస్టల్ ఆంధ్రా పవర్‌లిమిటెడ్ (రిలయన్స్ పవర్) తన పారిశ్రామిక కార్యకలాపాన్ని మార్చుకునేందుకు నిర్ణయం సమావేశంలో నిర్ణయం చేసారు. వీటన్నింటికి ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది.

థర్మల్ పవర్ స్థానంలో కొత్త తరహా, సాంప్రదాయేతర పర్యావరణహిత గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఆమ్మోనియా ఉత్పత్తి ప్లాంటుకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. దీనికి రూ.6,174 కోట్లు పెట్టుబడి అవుతుంది. ఇవి కాక తూర్పుగోదావరి జిల్లా కడియం వద్ద రూ.4వేలు కోట్లుతో ఆంధ్రా పేపరు లిమిటెడ్ విస్తరణ, విశాఖ పట్టణం జిల్లా అచ్చుతాపురం ఎస్ఇజెడ్‌లో ఎటిపి టైర్ లిమిటెడ్ విస్తరణను రూ.679కోట్లు పెట్టుబడి చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి సమీపంలో ఎలక్ట్రోస్టీల్ లిమిటెడ్ కంపెనీని రూ.933 కోట్లు పెట్టుబడి విస్తరించేందుకు. ఏలూరు జిల్లా కొమ్మూరు వద్ద రూ.114 కోట్లు పెట్టుబడితో శ్రీవెంకటేశ్వర బయోటెక్ లిమిటెడ్‌కు, విశాఖ పట్టణం జిల్లా పద్మనాభ మండలం మద్దివద్ద రూ.50 కోట్లు పెట్టుబడితో ఒరిల్ ఫుడ్స్‌లిమిటెడ్ ఏర్పాటుకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది.

ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ పారిశ్రామికరంగం పోకడలను అవగతం చేసుకోవాలన్నారు. ఆమేరకు పారిశ్రామిక విధానంలో మార్పులు, చేర్పులు చేయాలన్నారు. ప్రపంచ పారిశ్రామిక రంగం పోకడలను అవగతం చేసుకోవాలన్నారు. ఈ ప్రయాణం మరింతగా ముందుకు సాగాలన్నారు. పరిశ్రమల పట్ల ≫10




సోమవారం ఎస్ఎల్‌బిసి సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన

# రాష్ట్రం పనితీరు పట్ల కేంద్రం ప్రశంసలు

## ఎస్ఎల్‌బిసి సమావేశంలో రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన

**విజయవాడ,అక్టోబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పనితీరు పట్ల కేంద్రం ప్రశంసలు కురిపిస్తుందని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం జరిగిన 224వ ఎస్ఎల్బీసీ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక సంవత్సరంలో బ్యాంకులు రూ.1.68లక్షల కోట్ల రుణ లక్ష్యాన్ని సాధించడం అభినందనీయమన్నారు.

గత ఏడాది రుణ లక్ష్యం కన్నా 20శాతం అధికంగా ఇది ఉందన్నారు. ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలు మెరుగ్గా ఉందని కేంద్రమంత్రి మెచ్చుకున్నట్లు తెలిపారు. పిఎం ముద్ర, స్టాండప్ ఇండియా సంబంధిత పథకాల రుణాలపై బ్యాంకర్లు మరింత దృష్టి సారించాలన్నారు. వ్యవసాయమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటి త్రైమాసికంలో వ్యవసాయ రంగానికి 38శాతానికి మించి బ్యాంకర్లు రుణాలు ఇవ్వడం అభినందనీయమన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామ సుబ్రణయన్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరిక నిర్మూలన తద్వారా పేదల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం అనేక అబివృద్ధి అమలు చేస్తోందనా న్నరు. ఈ కార్యక్రమాలకు తమ సహకారం ఉంటుందన్నారు. సిఎం జగన్‌ను అభినందించారు. ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ గుహనాధన్ నరేంద్రతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

# హైకోర్టు జడ్జిగా జస్టిస్ గుహనాధన్ ప్రమాణం

## రాజ్‌భవన్‌లో లాంఛనంగా కార్యక్రమం

**విజయవాడ,అక్టోబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ గుహనాధన్ నరేంద్ర సోమవారం ప్రమాణస్వీకారం చేసారు. రాజ్‌భవన్‌లో లాంఛనంగా జరిగిన ఒక కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ గుహనాధన్ నరేంద్రతో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ జస్టిస్ గుహనాధన్ నరేంద్ర కర్ణాటక నుంచి ఏపీకి బదిలీపై వచ్చిన విషయాన్ని ప్రకటించారు. ప్రమాణ స్వీకారం అనంతరం జస్టిస్ గుహనాధన్ నరేంద్రను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాగూర్ అభినందించారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, డిజిపి కెవి రాజేంద్ర నాద్‌రెడ్డి ఎపి, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన న్యాయమూర్తులు, సీనియర్ అడ్వకేట్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సిఎం జగన్ హాజరు కావాల్సి వుంది. రైలుప్రమాద మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను ఆయన పరామర్శించడానికి వెళ్లడంతో ఆయన కార్యక్రమం వాయిదా పడింది.

# కరవుపై సమీక్షించే తీరిక సర్కార్‌కు లేదా?

## సాగునీటికోసం రాష్ట్ర వ్యాప్తంగా రైతుల ఆందోళన

### సిఎం జగన్‌కు నారా లోకేష్ బహిరంగ లేఖ

**అమరావతి, అక్టోబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎండిన పంటలు చూస్తే గుండె తరుక్కుపోతోందని, పంటలను రైతులు తగులబెడుతుంటే కళ్లల్లో నీళ్ల తిరుగుతున్నాయని టిడిపి జాతీయ ప్రధాన కార్య



దర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈమేరకు సోమ వారం ఆయన సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. నేడు వరివేసిన పొలాల్లో ఉరి చేసు కుంటున్న రైతులను చూస్తే హృదయం ద్రవించి పోతోందన్నారు.. నీరు వదిలి పంటలను కాపాడాలంటూ అధికారుల కాళ్లపై పడి ప్రాధేయపడుతున్న అన్నదాతలు, సాగునీటి కోసం రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్న రైతులే రాష్ట్రమంతా కన్పిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించక పోతే, ఆంధ్రప్రదేశ్ రైతుల్లేని రాష్ట్రం అయ్యే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్రంలోగత వందేళ్లలో ఇంతటి కరువు పరిస్థితులు ఎన్నడూ లేవన్నారు. తొలిసారి అతి తక్కువ వర్షపాతం మీ పాలనలో నమోదైందన్నారు. రైతు ఆత్మహత్యల్లో ఎపి దేశంలోనే 3వస్థానంలో ఉదన్నారు.

అనేక మండలాల్లో తీవ్రమైన వర్షాభావ పరిస్థితులను కేంద్రానికి విన్పించటంలో వైఎస్సార్సీ ప్రభుత్వం విఫలమైందన్నారు.. మీ ప్రభుత్వంలో ఖరీఫ్ పంటలే నీటికి కటకటలాడుతుంటేరబీసాగు ప్రశ్నార్ధకమే అవుతుందన్నారు. కొన్ని ప్రాజెక్టుల్లో నీటి నిల్వలేదని, మరికొన్ని ప్రాజెక్టుల్లో నీరున్నా, పంటలు ఎండిపోతున్నా.. నీరు వదలటం లేదన్నారు. ఈ అస్తవ్యస్థ పరిస్థితుల్ని ప్రజలకు వివరించేందుకు వచ్చిన చంద్రబాబు గొంతు నొక్కేందుఎకు తప్పుడు కేసులు పెట్టి జైలులో బంధించారన్నారు. వ్యవస్థల్ని మేనేజ్ చేస్తూ చంద్రబాబును జైలులో నిర్బంధించే కుట్రలపై సమీక్షించే సమయం ఉంది కానీ, కరువుపై సమీక్షించే తీరికలేని సిఎం ఉండటం ప్రజల దురదృష్టకరం అని ≫2

## టిడిపి తెలంగాణ అధ్యక్షుడు

# కాసాని రాజీనామా

## ఎన్నికల్లో పార్టీ పోటీ చేయకపోవడంపై నిరసన



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు 30:** తెలంగాణ తెలుగుదేశం పార్టీకి షాక్ తగిలింది. తెలంగాణ టిడిపికి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వహించిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. తెలంగాణ ఎన్నికల్లో పోటి చేసేందుకు జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆసక్తిచూపడం లేదని ఆరోపిం చారు. తెలంగాణలో టిడిపి పోటీకి అధిష్ఠానం నిరాకరించినందునే ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం సాయంత్రం తన నివాసంలో మనస్తాపంతోనే టిడిపికి రాజీనామా చేస్తున్నానని, తన రాజీనామా విషయం చంద్రబాబుకు పంపించానని వెల్లడించారు. తెలంగాణలో పోటీ చేయాలని పార్టీ క్యాడర్ కోరుతున్నారని... నారా లోకేశ్‌కు 20 సార్లు ఫోన్ చేసినా స్పందించలేదని కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో పోటీ చేయాలా వద్దా అని తేల్చుకోలేకపోవడం, పార్టీ నేతల నుంచి స్పష్టత లేకపోవడమే తన రాజీనామాకు ప్రధాన కారణమని తెలిపారు. టిడిపిలో చేరి 11 నెలలుగా గ్రామాల్లో పార్టీ జెండా ఎగరాలని చంద్రబాబు కోరారని, టిడిపి ఉనికి కోసం రావాలని ఆనాడు చంద్రబాబు పిలువడంతో పార్టీలోకి వెళ్లానని తెలిపారు. తనకు పూర్తి స్వేచ్ఛ కలిపి ≫2

# సామాన్యులకు న్యాయంకోసమే బస్సుయాత్ర

## ● ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర, రాయలసీమను కలుపుతూ సాగుతున్న యాత్ర ● పాడేరులో మంత్రి పి. రాజన్నదొర



సోమవారం పాడేరు బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి రాజన్నదొర

**పాడేరు,అక్టోబరు 30,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఉత్తరాంధ్ర, రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంతాల ప్రజలను గౌరవించాలనే ఆలోచనలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మూడురాజధానులను కలుపుతూ వైఎస్సార్సీ సాధికారత సామాజిక బస్సు యాత్రను ప్రారంభించారని ఇందులో బాగంగా పాడేరు నియోజక వర్గంలో ఈ యాత్ర చేపట్టడం జరిగిందని ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి పి రాజన్నదొర తెలిపారు. వైఎస్సార్సీ సాధికార సామాజిక బస్సు యాత్రకు ముఖ్యఅతిదిగా హాజరైన ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర, ఉత్తరాంధ్ర వైఎస్సార్సీ ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డితో కలిసి పాడేరు మెడికల్ కాలేజీ ఆవరణలో ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి రాజన్నదొర మాట్లాడారు. సామాజిక సాధికారత అంటే సామాన్యులేనని వీరు దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల వారే సామాన్యులన్నారు. ఈ సమాన్యులకు న్యాయం చేయడమే సామాజిక ≫2



సోమవారం పాడేరు బహిరంగ సభకు హాజరైన అశేష ప్రజానీకం

# కేజ్రీవాల్‌కు ఇడి నోటీసులు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి , హైదరాబాద్,అక్టోబర్30:** ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) నోటీసులు జారీ చేసింది. నవంబర్ 2న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. లిక్కర్ పాలసీ వ్యవహారంలో ఏప్రిల్‌లో సిఎం కేజ్రీవాల్‌ను సిబిఐ అధికారులు ప్రశ్నించిన విషయం తెలిసిందే.



ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన సిఎం జగన్ 2లో

గాజాలోని ఆస్పత్రిపై బాంబుల వర్షం 8 వేలకు చేరిన మృతుల సంఖ్య 9లో

నవంబర్ 10 నుండి పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు 3లో



ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న సిఎం జగన్, చిత్రంలో మంత్రి బొత్స తదితరులు



రైలు ప్రమాదంపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ తిలకిస్తున్న సిఎం జగన్

# ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన సిఎం

## మృతుల కుటుంబాలకు 10లక్షల సాయం

### రైలు ప్రమాద దుర్ఘటన నన్ను కలచివేసింది: ముఖ్యమంత్రి

**బొబ్బిలికొత్తవలస, ఎల్ కోట, అక్టోబర్ 30ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా కొత్తవలస వద్ద 29రాత్రి జరిగిన రైలు ప్రమాదం నన్ను కలిచివేసిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కొత్తవలస చేరుకొన్నా ముఖ్యమంత్రి జగన్ సంఘటనస్థలం చేరుకొనడానికి ట్రాఫిక్ నిలిచిపోతుందని ట్రాఫిక్ పునరుద్ధరణ పనులకు అంతరాయమేర్పడుతుందని అధికార్లు తెలియజేయడంతో ఘటనాస్థలం సిఎం నిర్ణయం మార్చుకున్నారు. పోలీస్ శిక్షణ గ్రౌండ్లో హెలికాప్టర్ దిగి సర్వజన ఆసుపత్రికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించి కావలసిన సహాయ చర్యలుతీసుకోవాలని అధికార్లను ఆదేశించారు. మెరుగైన వైద్యం అందించాలని, జిల్లా అధికార్లు, వైద్యులను ఆదేశించారు. ఫోటో పరిశీలించారు. బాధిత కుటుంబా లకు భరోసాకల్పించారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ విజయనగరంజిల్లా రైలు ప్రమాద ఘటనలో 14మంది మరణించడం బాధాకరమని నాహృదయం కలిచివేసిందని అన్నారు. మృతులు కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేసారు. ఈఘటనలో గాయ పడి విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారు కోల్కొనేంతవరకు ప్రభుత్వం తోడుగా నిలుస్తుందని అన్నారు.వారికి మంచి వైద్యం అందించడంతోపాటు మరణించిన వారికుటుంబాలకు క్షతగాత్రులకు నష్టపరిహారం ఎక్స్గ్రేషియాను అందించాలని సిఎం జగన్ అధికార్లను ఆదేశించారు. ఏరియల్ రివ్యూద్వారా విజయనగరం రైలు ప్రమాద ఘటనాస్థలాన్ని సిఎం జగన్ పరిశీలించారు. రాష్ట్ర విద్యాశాఖామంత్రిబొత్స సత్యానారాయణ, మంత్రి గుడివాడ అమర్నాథ్, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీర భద్రస్వామి, జెడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే, శంబంగి వెంకటచినప్పలనాయుడు, కడుబండి శ్రీనివాసరావు, అలజంగి జోగారావు, బొత్స అప్పల నరసయ్య, ఎంఎల్సీలు వరుదు కళ్యాణి పి సురేష్, ఇందుకూరి రఘురాజు, రాష్ట్ర బాలల హక్కుల చైర్మన్ కేసలి అప్పారావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్, ఎస్పీదీపికా పాటిల్ ,సిఎంఓ కార్యాలయ అధికార్లు, ప్రజా ప్రతినిధులు, డాక్టర్లు సిఎం జగన్ వెంట ఉన్నారు.

**రైలు ప్రమాదంలో మృతి చెందిన వారు**

జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ప్రకటన మేరకు విజయనగరం జామి మండలం గోడికొమ్ముకు చెందిన కంచుబారికి రవి, 2శ్రీకాకుళం జిల్లా జి సిగడాం ధరి ఎస్ఐకోటపురానికి చెందిన గిడిజాల లక్ష్మి,3గరివిడి మండలం కాపుసోంపురం చెందిన కరణం అప్పలనాయుడు, 4విజయనగరంకు చెందిన వైకల్యాల సంస్థలో పనిచేస్తున్న చల్లాసతీష్, 5 గుర్తుతెలియనివ్యక్తి, 6 గుర్తుతెలియనివ్యక్తి, 7 విశాఖ ఎన్ఎడి ప్రాంతానికి చెందిన లోకోపైలెట్ ఎస్ఎపంఎస్రావు సోదరుడు హర్షవర్ధన్ , విజయనగరం జిల్లా కొత్తవలస మండలం గ్యాంగ్మెన్ చింతల కృష్ణం నాయుడు, 9 గరివిడి కి చెందిన పిల్లానాగరాజు,10 పలాససింజర్లైన్ గాడ్డు ఎం శ్రీనివాస్, 11శ్రీకాకులం జిల్లా జిసిగడాంకు చెందిన టంకాల సుగున్నమ్మ,12 విజయనగరంజిల్లా చీపురుపల్లికి చెందిన రెడ్డిపేటకు చెందిన రెడ్డిసీతం నాయుడు , 13 విజయనగరం జిల్లా గరివిడి మండలం గదబవలసకు చెందిన మజ్జి రాము, మరో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు మృతిచెందారని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి తెలియజేసారు. మృతులకు ప్రభుత్వం తరుపున పరిహారం రాష్ట్ర ప్రభుత్వం 10లక్షలరూపాయిలు , కేంద్రప్రభుత్వం 2లక్షల రూపాయలు ప్రకటించాయి. ప్రమాద స్థలంలో సహాయ చర్యలు యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు రెస్క్యూటీం, రైల్వే సిబ్బంది, రైల్వే అధికార్లు, పోలీసులు స్వచ్ఛంద సంస్థల సహాయ చర్యలు చేపడుతున్నారు.

**నిర్లక్ష్యానికి నిపుడద్దం**

విజయనగరం రైలు ప్రమాదం రైల్వేశాఖ నిర్లక్ష్యానికి నిపుడద్దంగా నిలుస్తుంది. ఒక్కిశారిగాలోనే సిగ్నలింగ్ లోపంతోనే జరిగిన ప్రమాదంగా బావిస్తుండడంతో ఆఘటన నుంచి రైల్వేశాఖ ఇంకా గుణపాఠం నేర్చు కోలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.దేశ వ్యాప్తంగా ఉలిక్కిపడేలా చేసిన ఘోర రైలు ప్రమాదం ఒడిస్సా బాలాసోర్సమీపంలోని మహానగర బజార్ రైల్వే స్టేషన్వద్ద మూడు రైలు ఢీకొన్న ఘటన ఈప్రమాదంలో వందలాది ప్రయానికులు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికి ఆఘటనుంచి కోలుకోక ముందే మరోప్రమాదం ఆదేతరహాలో అదే మార్గంలో జరిగింది .ఇది రైల్వే శాఖ నిర్లక్ష్యానికి పరాకాష్టగా నిల్చే ఘటన. రైల్ నెంబర్ 08532- విశాఖ -పలాస రైలు కంటకాపల్లి స్టేషన్ బయలు దేరిన పది నిమిషాలకు చిరంపుకల్లివద్ద మధ్య లైనులో రైలు నిలిచింది. ఆవెనుక కంటకాపల్లి నుంచి వస్తున్న 08504 విశాఖ -రాయగడ ప్యాసింజర్ వేగంగా ఢీకొట్టడంతో రెండు రైళ్లకు సంబంధించి 5 బోగీలు ఒకదానిపై ఒకటి పడి నుజ్జునుజ్జయ్యా. కొన్ని బోగీలు పక్క ట్రాక్పై ఆగివున్న గూడ్సురైలుపై పడ్డాయి, రెండు రైల్ల లో కలిసి 14వందల మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం అప్పటివరకు 14మంది మరణించగా 52మందికి గాయాలయ్యాయి. ఇదే తరహాలో సిగ్నలింగ్లోపంపైఒడిస్సాలో ఘోరరైలు ప్రమాదం జరిగినా రైల్వేశాఖ ఇంకా గుణపాఠం నేర్చు కోలేక పోయిందీ ఇంకా ఇవే తప్పిదాలు జరుగుతున్నాయి. మనుష్యుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుంది రైల్వే శాఖ సిగ్నిలింగ్లోపం ఉందని నిపుణులు రైల్వేశాఖ నిర్లక్ష్యం ప్రధర్శిస్తుంది. ఎందుకంటే విశాఖ పలాస రైలు మధ్యలైనులో ఎందుకు నిల్చింది .ఎగువనున్న ఆలమంద స్టేషన్ నుంచి సిగ్నలు అందకపోవడం కారణమా లేక ప్రమాద సమయంలో అక్కడ వైర్లుతెగిపడి ఉన్నాయా అన్న సందేహం తేలాల్సి ఉంది అని అంటున్నారు. ఎందుకంటే ఒక మార్గంలో ఒక రైలు ఆగి ఉన్నప్పుడు మరో రైలుకు ఎలా అనుమతించారన్న ప్రశ్న వినిపిస్తుంది. ఆటోసిగ్నలింగ్ లోపం వలనే ఆదేమార్గంలో విశాఖ రాయగడరైలు వచ్చేసిందింటున్నారు. ఒకవేళ సిగ్నల్ లేక విశాఖ పలాస రైలును ఆమధ్య లైనులో నిల్పున్నట్లు అయితే విశాఖ రాయిగడ రైలుకు సమాచారం చేరవలసి ఉంటుంది. లేక హైటెన్షన్వైయిర్లు తెగిపడి ఉండడంవలన రైలు నిలిచి వేసినట్లు అయితే అదికూడా వెనుక వచ్చే రైలుకు సమాచారం ఇవ్వవలసి ఉంటుంది. ఈరెండు ఎందుకు జరగలేదనే కోణంలో ధర్యాప్తు సాగుతుంది .సిగ్నల్ లోపమా మానవ తప్పిదమా తేల వలసి ఉంది.

# కాసాని రాజీనామా

≫ స్వామి హామీ ఇచ్చారు. ఈ మేరకు కొన్నేళ్లుగా కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో పార్టీ కోసం పని చేస్తున్నామని తెలిపారు. ఈసారి ఎన్నికల్లో పోటీ చేయవద్దని చంద్రబాబు చెప్పిన మాట విడగానే ఏం అనాలో తనకు తెలియలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు జైలుకు వెళ్లడంతో టిడిపికి తిప్పలు తప్పడం లేదని కాసాని తెలిపారు. ఎన్నికల కోసం పార్టీ నేతలు ఏళ్లుగా ఎదురు చూసిన వారికి అన్యాయం జరిగిందని వివ రించారు. బీసీలకు అధిక సీట్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలి అని మొదట నిర్ణయం చేసిన అటువైపు అడుగులు వేయలేదు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల కోసం 30 మందిని ఫైనల్ చేసినా వారికి టిడిపి అధిష్టానం బిఫామ్ ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో తనకు ఎంతో బాధ కలిగించిందని, తప్పని పరిస్థితిలో రాజీనామా చేయాల్సి వచ్చిందని తెలిపారు. తన క్యాడర్ను సంప్రదించిన తర్వాతే భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తానని తెలిపారు. కుత్బుల్లాపూర్ నుంచి ఎమ్మెల్యే పోటీ చేసేందుకు ఆయన ఆసక్తి చూపారు. గతంలోనే బిఆర్ఎస్ నుంచి ఎంపీగా పోటీ చేసేందుకు తనను సంప్రదించారని తెలిపారు. ఇప్పుడు తన ప్రయాణం ఎటువైపు కాలమే నిర్ణయిస్తుందని తెలిపారు. ఇదిలా ఉండగా, ఆయన త్వరలో బిఆర్ఎస్లో చేరే అవకాశం ఉందని తెలుస్తోంది. బిఆర్ఎస్ పెద్దల నుంచి ఆయనను సంప్రదించే అవకాశం ఉంది.

## రైలు ప్రమాద ఘటనపై పలు సందేహాలు తలెత్తున్నాయి

### ఎక్స్ వేదికగా సిఎం జగన్

**విజయవాడ,అక్టోబర్30,ప్రభాతవార్తప్రతినిధి:** విజయనగరం జిల్లాలో జరిగిన రైలు ప్రమాద ఘటన తీవ్రంగా బాధించిందని సిఎం జగన్ ఎక్స్ (ట్విటర్) వేదికగా తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు.ఈ ప్రమాదం జరిగిన తీరు గమనిస్తే కొన్ని సందేహాలు తలెత్తున్నాయన్నారు. ఈ ప్రమాదం ఘటన గమనిస్తే ఈ ప్రశ్నలు తలెత్తున్నాయన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో బ్రేకింగ్,హెచ్చరిక వ్యవస్థలు ఎందుకు పనిచేయలేదు?.సిగ్నలింగ్ వ్యవస్థ ఎందుకు విఫలమైంది?, రైల్వ కమ్యూని కేషన్ వ్యవస్థ కూడా ఎలా విఫలమైంది? దీనిపై ఉన్నతస్థాయి తనిఖీ(ఆడిట్) కమిటీ వేయాలన్నారు. దేశంలోని అన్ని మార్గాల్లోను ఆడిట్ జరగాల్సి ఉందన్నారు.ఇలాంటి ప్రమాదాలు మరోసారి జరగ కుండా చూడాలని భారత ప్రధాని నరేంద్రమోడీని, రైల్వే మంత్రి సిఎం జగన్ను కోరారు.

# 48వ రోజు కొనసాగిన టిడిపి నిరసనలు

**అమరావతి, అక్టోబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ, టిడిపి శ్రేణులు నిరసనలు 48వ రోజుకొనసా గాయి... రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో 9వ రోజు సర్వమత ప్రార్థ నలు నిర్వహించారు.. పత్తికొండ నియోజకవర్గం ఎద్దులదొడ్డి గ్రామంలో శ్రీ వీరభద్రేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి 101 టెంకాయలు కొట్టారు. అనంతపురం అర్బన్లో వల్లూ పద్మావతి ఆధ్వర్యంలో సంజీవపురం కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేకపూజలు నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టారు.. రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు, అనంతపురం నుంచి మంగళగిరి వరకు చేస్తున్న సైకిల్ యాత్ర చిలకలూరిపేటకు చేరుకోగా, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, పత్తిపాటి పుల్లారావు సైకిల్ తొక్కుతూ మద్దతు తెలిపారు.. మైలవరం నియోజకవర్గం కొండపల్లి మున్సిపాలిటీలో చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా చేపట్టిన రిలేదీక్షలు 46వ రోజుకు చేరాయి.

## బాబుపై మరో కేసు

≫ ఎఎజి పొన్నవోలు కోర్టుకు వివరించారు.అవసరతను బట్టి చంద్రబాబుకు ఐఓఎల్ చేయిస్తామని వివరించారు.కంటి చికిత్సకు ముడిపెట్టడం సరికాదన్నారు.ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత హైకోర్టు న్యాయమూర్తి మధ్యంతర బెయిల్పై తీర్పును రిజర్వు చేసినట్లు ప్రకటించారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:30/10/23

DAY - SINGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 823456
2nd Prize Rs.7000/- 44005
3rd Prize Rs.3500/-
16631 24047 24783 28877 48326
48984 75278 82145 94650 98534
4th Prize Rs.200/-
0261 0460 0643 1427 1569 3079 3220
3853 3870 9433
5th Prize Rs.100/-
0069 1118 1469 1672 5286 5289 5673
8175 9059 9639
6th Prize Rs.50/-
0000 1266 2488 3703 5115 7341 8839
0062 1310 2661 3798 5171 7416 8942
0120 1401 2713 3802 5384 7623 9111
0129 1515 2853 3836 5442 7644 9179
0228 1535 2879 3913 5518 7753 9286
0280 1541 2892 4159 5554 7960 9333
0326 1609 3056 4181 5571 8046 9425
0353 1707 3214 4213 5667 8116 9622
0422 1745 3249 4550 6201 8282 9785
0572 1843 3308 4720 6327 8301 9823
0725 1848 3371 4848 6378 8402
0781 1864 3415 4931 6448 8551
0792 1866 3448 4950 6729 8576
1119 1978 3649 5048 6853 8660
1191 2004 3669 5099 7193 8707

DAY - KUIL SERIES Dr No:211
1st Prize Rs.100000/- 411792
2nd Prize Rs.7000/- 13967
3rd Prize Rs.3500/-
05141 15690 23085 29255 32157
56061 59349 62065 75819 99790
4th Prize Rs.200/-
1778 1877 3036 4333 4899 4913 4973
5176 8067 9017
5th Prize Rs.100/-
0076 2020 2627 2973 3831 4124 4317
4344 5990 8884
6th Prize Rs.50/-
0063 1298 2667 4453 5977 7108 8779
0215 1352 2674 4598 5983 7305 9036
0347 1406 2751 4695 6037 7385 9287
0389 1448 2793 4883 6082 7699 9489
0426 1469 2964 4906 6104 7841 9577
0512 1582 3009 4999 6157 7849 9771
0592 1822 3113 5149 6186 7890 9794
0603 1864 3115 5302 6303 7975 9813
0653 1887 3418 5329 6413 8169 9903
0885 2037 3451 5333 6833 8176 9952
0950 2165 3476 5447 6898 8315
0961 2194 3590 5533 6945 8387
0991 2329 3880 5697 7049 8437
1092 2504 3918 5856 7053 8475
1146 2547 4451 5969 7099 8641

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:30/10/23

DAY - ROSA SERIES Dr No:211
1st Prize Rs.100000/- 962543
2nd Prize Rs.7000/- 18160
3rd Prize Rs.3500/-
11421 28050 28744 29603 31380
33639 61630 62027 74581 79124
4th Prize Rs.200/-
1393 1725 2311 2423 4070 4174 4692
4790 6938 9122
5th Prize Rs.100/-
0249 0950 1088 1356 4740 4743 4792
7558 7632 9861
6th Prize Rs.50/-
0429 1997 3261 4717 6107 7667 8924
0586 2124 3276 4837 6176 7946 9029
0668 2324 3339 5072 6286 7961 9098
0795 2419 3554 5105 6392 8008 9274
0831 2447 3654 5837 6404 8294 9339
0841 2494 3681 5855 6681 8303 9445
0888 2538 3752 5927 6921 8316 9642
0897 2740 4183 5975 6976 8383 9676
0907 2743 4241 5989 7081 8495 9891
1191 2747 4252 6034 7099 8537 9983
1277 2773 4269 6035 7142 8636
1351 2983 4388 6038 7239 8654
1360 3101 4562 6061 7427 8726
1432 3114 4582 6067 7496 8783
1469 3256 4642 6105 7605 8887

DAY - DEAR SERIES Dr No:211
1st Prize Rs.100000/- 671831
2nd Prize Rs.7000/- 09266
3rd Prize Rs.3500/-
00020 22738 37120 38825 65942
73058 73392 82848 89891 90346
4th Prize Rs.200/-
0693 0914 1293 2175 3662 5656 6315
6377 7391 8900
5th Prize Rs.100/-
0277 2164 3366 3613 4020 4294 4487
5035 6244 6699
6th Prize Rs.50/-
0011 1198 3109 4559 5798 7449 8893
0134 1203 3163 4572 5875 7493 9208
0158 1385 3326 4628 5998 7678 9247
0401 1466 3509 4639 6109 7742 9336
0447 1519 3513 4731 6235 7805 9495
0456 1672 3535 4736 6255 7817 9618
0468 1675 3584 4745 6317 7858 9637
0501 1978 3714 5240 6405 7859 9806
0538 2087 3732 5398 6472 7943 9815
0564 2220 3882 5442 6490 7947 9966
0576 2336 3963 5500 6825 8092
0704 2476 4008 5542 7018 8217
0866 2964 4087 5586 7040 8556
0875 3073 4134 5643 7248 8565
0925 3084 4415 5733 7425 8661

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:30/10/23

DAY - THANGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 218205
2nd Prize Rs.7000/- 37895
3rd Prize Rs.3500/-
08268 29113 37669 50417 54266
70774 77417 78004 85885 93325
4th Prize Rs.200/-
1452 2826 3620 4482 6175 6363 6513
7813 8946 9529
5th Prize Rs.100/-
0764 0966 3254 5257 5265 5996 6117
6984 9461 9568
6th Prize Rs.50/-
0033 0920 2795 4452 6095 7948 9173
0054 0937 2929 4496 6106 8289 9317
0079 1138 2969 4561 6469 8331 9351
0212 1155 3106 4644 6520 8496 9454
0218 1582 3107 4876 6739 8508 9501
0278 1651 3389 4903 6834 8633 9575
0392 1965 3502 5075 6856 8647 9782
0396 2098 3626 5093 7402 8662 9840
0457 2228 3725 5137 7412 8741 9850
0574 2230 3739 5194 7465 8772 9882
0580 2265 3765 5256 7583 8869
0648 2294 3909 5339 7626 8903
0744 2385 4078 5552 7675 8945
0903 2484 4358 5634 7691 8961
0909 2693 4444 5852 7946 9148

DAY - VAIRAM SERIES Dr No:70
1st Prize Rs.50000/- 454857
2nd Prize Rs.7000/- 78405
3rd Prize Rs.3500/-
02438 37162 47584 48113 56029
60604 71704 85739 90145 90761
4th Prize Rs.200/-
0204 0439 0554 0820 2931 3678 7696
8400 8722 9273
5th Prize Rs.100/-
1121 1159 2770 5349 6263 7352 8235
8886 9374 9433
6th Prize Rs.50/-
0102 1516 3584 5328 6816 8078 8920
0125 1593 3749 5337 6818 8127 9142
0156 1682 3794 5399 6883 8144 9298
0160 1812 3903 5558 6887 8253 9382
0206 1957 3941 5627 6911 8293 9502
0229 2132 3947 5877 7082 8309 9507
0361 2387 4157 5897 7197 8378 9552
0387 2554 4180 6073 7212 8481 9600
0409 2647 4261 6157 7539 8510 9843
0535 2769 4287 6173 7762 8515 9959
0870 2829 4717 6236 7788 8598
1053 3181 4888 6320 7796 8652
1140 3283 4909 6362 7965 8677
1175 3385 5018 6587 8009 8721
1406 3486 5324 6672 8068 8846

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:30/10/23

DAY - NALLANERAM SERIES Dr No:211
1st Prize Rs.50000/- 378149
2nd Prize Rs.7000/- 43510
3rd Prize Rs.3500/-
33653 34461 46143 46559 49173
63067 66907 69026 83497 95450
4th Prize Rs.200/-
0006 0211 0597 4210 4790 5051 6068
7218 7246 9559
5th Prize Rs.100/-
1518 2145 2558 3614 5004 6865 7119
7245 8837 9947
6th Prize Rs.50/-
0146 1854 2997 4194 5208 6538 8179
0427 1874 3261 4212 5219 6551 8217
0428 1924 3373 4271 5230 6834 8442
0483 1952 3490 4438 5301 6965 8537
0508 2101 3512 4451 5803 6992 8558
0760 2165 3514 4452 5874 7004 8783
0903 2249 3516 4492 5916 7092 8955
0959 2380 3538 4766 6000 7202 9229
1136 2415 3556 4794 6138 7267 9798
1210 2493 3618 4929 6142 7379 9827
1274 2655 3628 4943 6239 7449
1374 2694 3948 5009 6273 7664
1379 2715 4123 5050 6441 7734
1428 2890 4131 5138 6524 7771
1473 2912 4169 5176 6530 8141

DAY - MANI SERIES Dr No:70
1st Prize Rs.50000/- 657571
2nd Prize Rs.7000/- 32548
3rd Prize Rs.3500/-
00632 55462 67651 71777 81045
86208 87124 89497 98971 99353
4th Prize Rs.200/-
1639 2959 4477 4731 5000 7383 8122
8272 8375 9074
5th Prize Rs.100/-
0056 2131 2807 2879 4494 5355 6222
6665 9142 9831
6th Prize Rs.50/-
0077 2096 3885 5279 6555 8013 9464
0157 2115 3957 5286 6612 8109 9487
0429 2183 3985 5362 6621 8154 9549
0601 2429 4045 5376 6710 8217 9550
0658 2520 4097 5458 7041 8518 9679
0669 2553 4365 5587 7060 8554 9684
1070 2822 4416 6034 7219 8578 9745
1180 2825 4516 6104 7448 8651 9842
1394 2937 4517 6172 7455 8827 9984
1415 3186 4586 6202 7595 8907 9990
1421 3215 4676 6254 7656 8943
1462 3290 4813 6268 7720 9120
1552 3381 4913 6382 7844 9156
1716 3636 5018 6408 7849 9192
2025 3656 5098 6545 7884 9432

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:30/10/23

DAY - KUMARAN SERIES Dr No:211
1st Prize Rs.50000/- 166477
2nd Prize Rs.7000/- 49674
3rd Prize Rs.3500/-
01675 20814 37827 45085 50528
55221 66646 89953 90571 98864
4th Prize Rs.200/-
0294 4396 4869 5343 7248 7783 8178
8662 9359 9612
5th Prize Rs.100/-
0157 0985 2076 4406 5274 6374 6887
7608 8446 9241
6th Prize Rs.50/-
0119 1713 2873 4516 5591 7098 8931
0367 1719 2919 4822 5857 7109 8976
0459 1806 3332 4880 5864 7141 9305
0585 1915 3385 4904 5894 7258 9511
0632 2001 3437 4962 6031 7346 9519
0633 2155 3488 5059 6114 7348 9540
0645 2208 3601 5073 6168 7616 9628
0834 2359 3694 5216 6255 7864 9659
0900 2430 3743 5335 6346 7917 9833
1019 2438 3751 5369 6627 8135 9974
1220 2466 4023 5508 6891 8168
1262 2483 4308 5511 6895 8265
1313 2684 4335 5512 6930 8317
1377 2751 4374 5557 6959 8435
1706 2847 4494 5589 7075 8925

DAY - VISHNU SERIES Dr No:211
1st Prize Rs.50000/- 754653
2nd Prize Rs.7000/- 38131
3rd Prize Rs.3500/-
12346 12631 19695 23850 30877
36565 49590 74096 82276 92623
4th Prize Rs.200/-
1024 2237 5055 5536 6561 7007 7073
8300 9318 9506
5th Prize Rs.100/-
2700 4042 4103 4844 5085 6662 6753
7590 8957 9312
6th Prize Rs.50/-
0013 1183 3136 4670 6397 7322 8557
0071 1186 3456 5071 6458 7459 8566
0101 1338 3522 5228 6570 7551 8657
0225 1500 3604 5394 6571 7660 8797
0311 1523 3756 5545 6588 7703 8881
0327 1710 3854 5553 6654 7714 9027
0597 1805 3874 5731 6699 7735 9068
0817 1954 3898 5901 6880 7846 9600
0827 2032 3975 5908 7087 7908 9796
0875 2068 4008 5987 7163 7993 9814
0888 2441 4039 5989 7182 7994
0921 2541 4127 6014 7202 8100
0949 2870 4303 6246 7219 8112
1070 2874 4360 6253 7220 8421
1144 3122 4498 6333 7295 8448

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:30/10/23

DAY - SWARNALAXMI SERIES Dr No:211
1st Prize Rs.50000/- 546392
2nd Prize Rs.7000/- 68201
3rd Prize Rs.3500/-
13136 24656 24893 35186 35841
57125 57734 79462 81509 92304
4th Prize Rs.200/-
0965 1871 2431 4431 4652 5079 5856
6336 6896 8733
5th Prize Rs.100/-
1304 1388 3911 5850 7389 8442 8627
8672 9544 9634
6th Prize Rs.50/-
0024 1525 3233 4564 6083 7166 8874
0429 1740 3270 4598 6120 7319 9042
0451 1800 3369 4692 6129 7462 9046
0462 1817 3504 4848 6237 7545 9378
0469 1969 3515 5108 6358 7683 9380
0650 2109 3710 5354 6398 7877 9417
0785 2263 3733 5392 6435 7971 9550
0836 2606 3755 5430 6502 8345 9585
0843 2789 3769 5442 6635 8592 9856
0906 2873 3936 5443 6667 8607 9979
0926 2885 4050 5534 6684 8686
1247 2920 4103 5647 6733 8723
1359 2924 4211 5843 6906 8754
1376 2989 4292 5913 6941 8815
1412 3014 4543 6046 7158 8873

DAY - LION SERIES Dr No:70
1st Prize Rs.50000/- 434172
2nd Prize Rs.7000/- 34503
3rd Prize Rs.3500/-
12571 23574 34972 45282 45891
67127 78837 89628 89805 91629
4th Prize Rs.200/-
0823 0955 3371 3467 4610 4890 6006
6766 7820 8328
5th Prize Rs.100/-
1163 2934 4839 4940 5734 7169 8939
9287 9380 9657
6th Prize Rs.50/-
0094 1871 2906 4580 6813 7817 9027
0134 1977 2921 4615 6886 7865 9150
0154 2019 2935 4819 6904 7937 9277
0171 2045 3176 4836 6922 7940 9425
0322 2133 3352 5382 7174 8046 9557
0350 2146 3353 5513 7211 8209 9578
0535 2241 3509 5639 7264 8315 9621
0701 2295 3630 5779 7287 8338 9788
0732 2342 3706 5877 7291 8381 9842
0795 2584 4025 5973 7424 8622 9881
1457 2742 4089 6114 7438 8700
1535 2754 4155 6255 7495 8730
1626 2791 4228 6450 7542 8806
1729 2798 4416 6552 7620 8884
1823 2824 4477 6590 7736 8897

# సమీక్షించే తీరిక సర్కార్‌కు లేదా?

≫ లోకేష్ పేర్కొన్నారు. పెన్నా, తుంగభద్ర కాలువల కింద, కృష్ణా డెల్టాలోనూ సాగునీటి కోసం అన్నదాతలు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. వరి, మిర్చి, పత్తి, వేరుశనగ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. బోర్లు, బావుల నుంచి నీరందించి పంటలు కపాడుకుందామంటే కరెంటు కోతలతో సాధ్యం కావటం లేదన్నారు. రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని, యుద్ధప్రాతిపదికన కరువు మండలాలను గుర్తించి కేంద్రానికి నివేదిక పంపాలని కోరారు.. వ్యవసాయ రుణాలను రద్దుచేయాలన్నారు. పంట నష్టం పూర్తిగా అంచనా వేసి, రైతులకు నష్టపరిహారం తక్షణమే అందించాలని సెఎంకు లోకేష్ రాసిన లేఖలో పేర్కొన్నారు.

# సామాన్యులకు న్యాయంకోసమే బస్సుయాత్ర

≫న్యాయం చేయడం అన్నారు. చట్టం, రాజ్యాంగం ఉందన్నారు.వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సిఎం అయిన తర్వాత డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రాసిన ఆశయాలను రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను నెరవేర్చడం కోసం తుచా తప్పకుండా పాటిస్తూ అట్టడుగున ఉన్న వారందరికీ న్యాయం చేయాలనే సంకల్పించి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రాజకీయాల్లో అట్టడుగు వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.గతంలో గిరిజన ప్రాంతం గురించి పట్టించుకునే నాధుడే లేరని గిరిజన ప్రాంతంలో వైద్య కళాశాల నిర్మించడం అంటే ఆశావాసీ కాదని గతంలో ఎందుకు ఇటువంటి ప్రయత్నాలు చేయలేదని గత ప్రభుత్వాలను ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర ప్రశ్నించారు. సామాన్య స్పృహలేదు, వైద్యవసతి లేదు..మానవత్వంలేదు..గిరిజన ప్రాంతంలో గిరిజనుడు బాగుండాలనే గిరిజనుడుకు ఏ జబ్బు వచ్చినా ఇక్కడే ఉండాలి అనేది ఉండేది అయితే మానవత్వం మంచి మనసు ఉన్న సిఎం వైఎస్ జగన్ ఐదు వందల కోట్ల రూపాయలతో వైద్యకళాశాల ఏర్పాటు చేస్తున్నామన్నారు.గిరిజనులందరికీ మేలు చేసే విధంగా ఒక ప్రక్క ఆస్పత్రులు,చదువుకోవడానికి పాఠశాలలు ఏర్పాటు చేయడం అలాగే ప్రతీ ఐటిడిఎ పరిధిలో కూడా ఏరియా ఆస్పత్రులు,సూపర్ స్పెషాలటీ ఆస్పత్రులు సీతంపేట,పాడేరు,రంపచోడవరం,కెఎ పురం కావచ్చు ప్రతీ చోట గిరిజనుల ఆరోగ్యం బాగుండాలనే తపనతో సిఎం అభివృద్ధి చేస్తున్నారన్నారు. అలాగే స్కూల్స్ నాడు నేడు కార్యక్రమంలో పాత పాఠశాలలను అభివృద్ధి చేస్తునే కొత్త పాఠశాలలు ఏర్పాటుచేయడం ఎక్కడెక్కడ అవసరాలు ఉన్నారో అక్కడ ఏర్పాటు చేస్తున్నామన్నారు.పాఠశాలల నుంచి కాలేజీల వరకూ ఇవన్నీ గిరిజన ప్రాంతాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.తెలుగుదేశం పార్టీ బెస్ట్ అవలబుల్ స్కూల్స్ తీసేసారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని దాని అవసరం ఏముందని ఉప ముఖ్యమంత్రి ప్రశ్నించారు.ప్రజాధనాన్ని వారికి ఇవ్వడం తప్పా దానివలన ఒరిగేది ఏమీలేదన్నారు.ఇక్కడ పుట్టిన వాడికి చదువుకున్న వాడికి ఇంగ్లీషు మీడియం,డిజిటల్ విద్య, ట్యాబ్‌లు ఇవన్నీ కార్యక్రమాలు విద్య అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతుందన్నారు. గిరిజనులకు, పేదలకు,అగ్రవర్ణాల వారికి అందరికీ మేలు జరుగుందన్నారు.17,134 వేల కోట్ల రూపాయలు ప్రత్యక్షంగా పరోక్షంగా ఖర్చు చేయడం జరిగిందని మంత్రి రాజన్నదొర తెలిపారు.అలాగే వివిద అభివృద్ధి కార్యక్రమాలకు సుమారు 20 వేల కోట్ల రూపాయలు సిఎం జగన్మోహన్‌రెడ్డి ఖర్చు చేయడంజరిగిందన్నారు.గత టిడిపి ప్రభుత్వం హాయాంలో 12 వేల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసారన్నారు.

గిరిజన ప్రాంతంలో గిరిజనుల అవరసాలకోసం, ఆరోగ్యం, విద్య, వ్యవసాయం గురించి సిఎం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.అరకు కాఫీని అభివృద్ధి చేస్తున్నామన్నారు.గిరిజన ప్రాంతాలకి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారనడానికి ఇవే ఉదాహరణలన్నారు.గిరిజన ప్రాంతంలో ఏడుగురు ఎమ్మెల్యేలు, ఎంపి వైఎస్సార్సీ వారే ఉన్నారన్నారు. అమ్మఒడి,వైఎస్ఆర్ చేయూత పథకం,వైఎస్సార్ ఆసరా ఇలా అనేక పథకాలు అమలు చేస్తున్నామన్నారు,2014 టిడిపి ప్రభుత్వం ఐదు సంతకాలు చంద్రబాబు పెట్టి అమలు చేయకుండా ప్రజలను మోసం చేసారన్నారు.చంద్రబాబు బెల్ట్ షాపులను పెంచి పోషిస్తే వాటిని జగన్ రద్దు చేసారన్నారు. వైఎస్సార్సీ ఉత్తరాంధ్ర జిల్లా ప్రాంతీయ సమన్వయ కర్త వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైలు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారందరికీ నివాళులు అర్పిస్తున్నామని ఆయన తెలిపారు.సిఎం సిఎం ఆదేశాలు మేరుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే సహాయక చర్యలు చేపట్టడంజరిగిందని రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ స్వయంగా వెళ్లి సహాయక చర్యలు నిమగ్నమై అధికారులను అప్రమత్తం చేయడంజరగిందన్నారు.సిఎం జగన్ ఆలోచన మేరకు నాలున్నర సంవత్సరాల్లో అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రామలు అధికశాతం ఎస్టీ,బిసి,ఎస్సీలకు అధికశాతం అమలు చేస్తునా ్నమన్నారు. ఎస్టీ,ఎస్సీ, బిసిలకు,మైనార్టీలకు మేలు జరిగే విధంగా సంక్షేమ పథకాలు 70 శాతం అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అన్నారు.గిరిజన ప్రాంతమైన పాడేరులో బస్సుయాత్ర ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి గిరిజనులకు మేలుచేయలని ఆలోచించలేదన్నారు.గిరిజనుల విషజ్వరాలు వస్తే ప్రాణాలు పోతున్నాయని వారిని కాపాడాలని ఐదు వందల కోట్ల రూపాయలతో మెడికల్‌కాలేజీ ఏర్పాటు చేస్తున్నామన్నారు.గిరిజనుల జీవన ప్రమానాలు దెబ్బతీయరాదని అధికారంలోకి వచ్చిన వెంటనే బాక్సైట్ జిఒ 97ను రద్దుచేసిన ఘనత సిఎం వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు.గిరిజన రైతులకు ఆర్ఒ ఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చి రైతు భరోసాకింద 13 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి బృత్తర కార్యక్రామలు అమలు చేసిన ఘనత వైఎస్సార్సీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. బస్సు యాత్ర విజయవంతానికి అందరూ సహకరించాలని వైవి సుబ్బారెడ్డి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపి గొడ్డేటి మాధవి, ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ,ఎమ్మెల్సీ కుంభా రవిబాబు,జిల్లా చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర,జిసిసి చైర్‌పర్సన్ స్వాతిరాణి,మత్స్యారాఘు వెంకటలక్ష్మి,నియోజక వర్గ పరిశీలకులు ఫరూఖ్ ఎంపిపిలు,జెడ్పీటిసిలు,ఛైర్మన్లు,డైరెక్టర్లు పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.అనంతరం పాడేరు మెడికల్ కాలెజీ నిర్మాణాన్ని పరిశీలించారు. బస్సు యాత్రకు హాజరైన మంత్రి రాజన్నదొరకు,వైవి సుబ్బారెడ్డిలకు ధింసా నృత్యాలతో ఘన స్వాగతం పలకగా వారి చేత ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి దింసా నృత్యం చేయించారు.

## వారం - వర్జ్యం

తేది : 31-10-2023, మంగళవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
తదియ రా.9.30, కృత్తిక ఉ.7.56,
వ.రా.7.58-9.34, దు.ఉ.8.23-9.09
2) రా.10.36-11.26
శుభసమయం ఉ.7.30-8.10, స్వాతి కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. వాహన యోగం.

**వృషభం :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**మిథునం :** నూతన వస్తువులు కొనుగోలు. షేర్లు, క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**కర్కాటకం :** కాంట్రాక్టులు లాభిస్తాయి. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**సింహం :** రుణాలు తీరి ఊరట చెందుతారు. ఎంత శ్రమపడ్డా ఫలితం కష్టమే. వస్తు లాభం.

**కన్య :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది.

**తుల :** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**వృశ్చికం :** భాగస్వామ్య వ్యాపారాలు విస్తరిస్తారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు :** పాతమిత్రుల కలిసి ఆనందంగా గడుపుతారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**మకరం :** బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకొంటారు. ఆభరణాల కొనుగోలు చేస్తారు.

**కుంభం :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటుపోట్లు తొలుగుతాయి. వాహన యోగం.

**మీనం :** సంతానానికి నూతన ప్రయత్నాలు కలిసివస్తాయి. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 99శాతం మేనిఫెస్టో హామీల అమలు

## దేశ చరిత్రలో ఎవ్వరూ చేయలేనంతగా ఎపిలో సామాజిక న్యాయం

### నాలుగున్నరేళ్లలోచేసిన మంచిని ప్రజలకు వివరించాలి: విజయసాయి

**విశాఖపట్నం (జగదాంబ), అక్టోబరు 30, ప్రభాతవార్త:** చంద్రబాబునాయుడు 14 ఏళ్ల పాలనలో చేయలేని అభివృద్ధి సంక్షేమం జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కేవలం నాలుగున్నర ఏళ్లలో చేసి చూపించారని, రాష్ట్ర చరిత్రలోని ఏ ముఖ్యమంత్రికి సాధ్యంకాని విధంగా అభివృద్ధి సంక్షేమం రెండింటినీ ముందుకు తీసుకెళ్లిన ఘనత సిఎం జగన్‌దేనని దక్షిణ కోస్తా జిల్లాల వైఎస్సార్సీ రీజినల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అన్నారు. నెల్లూరుజిల్లా ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు పట్టణంలో సోమవారం సామాజిక సాధికార బస్సుయాత్రలో భాగంగా వివిధ వర్గాల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్రానికి జగన్ మళ్లీ ముఖ్యమంత్రి ఎందుకు కావాలని వివరించే సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఏ ముఖ్యంత్రి చేయని, సంక్షేమం, అభివృద్ధి కేవలం నాలుగున్నర ఏళ్లలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చేసి చూపించారని అన్నారు. 2024లో రాష్ట్రప్రజలందరూ జగన్మోహనరెడ్డిని సిఎం చేసుకుంటే మరింత అభివృద్ధి చసి చూపిస్తారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో జగన్మోహన్‌రెడ్డి సృష్టించిన రికార్డు 2024లో తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయనే బద్దలుగొడతారని అన్నారు. రాష్ట్రంలో 1.60 కోట్ల గృహాలు ఉండగా అందులో 87శాతం మందికి ఏదో ఒక రూపంలో జగన్మోహనరెడ్డి ప్రభుత్వంలో లబ్ధిచేకూరిందన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద దేశంలో 1.19 కోట్లు గృహాల మంజూరు కాగా 20 శాతంగృహాలు కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాధించుకున్నారన్నారు. ఉద్యోగ కల్పనలో కూడా రికార్డు సృష్టించారని, గ్రామ వార్డు సచివాలయాలు ఏర్పాటుచేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని, 2.65 లక్షల మంది వలంటీర్లను నియమించారని, అలాగే 4లక్షల పైచిలుకు గృహసారథులను నియమిం చారన్నారు. కనీస అవసరాలకు, విద్య, వైద్యానికి జగన్మోహనరెడ్డి ప్రాధాన్యతనిచ్చారన్నారు. రాష్ట్రంలో 26 జిల్లాల్ల జిల్లా ఆసుపత్రులు ఏర్పాటు చేస్తూ, వైద్యకళాశాలలు కూడా ఏర్పాటు చేసారన్నారు. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలు అభివృద్ధి చేసారన్నారు. ప్రతిపక్షాలు కేవలం రోడ్లు బాగోలేవని మాత్రమే విమర్శించగలుగుతున్నాయని, వారి విమర్శలకు తాళం వేస్తు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలకు ముందే పాడైపోయిన రోడ్లు మరమ్మత్తులుచేపడతామని అన్నారు. పేద , బడుగు, బలహీనవర్గాలకుజగన్మోహనరెడ్డి చేసిన అభివృద్ధి ప్రజలు వివరించేందుకుకే సామాజిక సాధికార బస్సుయాత్ర ఉద్దేశ్యమని, ఈ మేరకు ప్రతి ఒక్కరూ ఈ దిశగా ప్రజలను చైతన్యం చేయాలని కోరారు.

కార్యక్రమంలో ఉపముఖ్య మంత్రులు అంజాద్ భాషా, నారాయణస్వామి, ఎమ్మెల్యే మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు బీదామస్తాన్‌రావు, నగర మేయర్ స్రవంతి, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు ఆంధ్రరాష్ట్రంలో సిఎం జగన్మోహనరెడ్డి ఇచ్చిన ప్రాధాన్యత దేశంలో మరే ఇతర రాష్ట్రంలో సాధ్యంకాలేదన్నారు. మంత్రివర్గ కూర్పులో 68 శాతం బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కేటాయించారన్నారు.

నామినేటెడ్ పదవుల్లో 50 శాతం ఆయా వర్గాలకు కేటాయించారని, మరోవైపు ఆయా పదవుల్లో 50శాతం మహిళలకు కేటాయించారన్నారు. నామినేటెడ్‌పదవులు పదవీకాలం ముగియ డంతో తిరిగి ఆయా స్థానాల్లో బడుగుబలహీన వర్గాలతోనే భర్తీ చేసారని గుర్తుచేసారు. సిఎం జగన్ సారథ్యంలో రాష్ట్రంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకుఇస్తున్న ప్రాధాన్యత ప్రజలకు వివరించాలని సమావేశంలో విజయసాయి రెడ్డి కోరారు. ఉదయగిరి నియోజక వర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ స్థానం నుంచి చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు

## చంద్రబాబుకు కృతజ్ఞత సభ

# అందరి మనసులను తడిమింది: భువనేశ్వరి



**అమరావతి, అక్టోబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** హైదరాబాద్‌లో జరిగిన సిబిఎన్ గ్రాటిట్యూడ్ కన్సర్ట్ అందరి మనసులను తడిమిందని, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి ట్వీట్ చేశారు. ఒక నేత పాలనలో, పాలసీలతో లబ్దిపొందిన వర్గాలు ఇలా కృతజ్ఞత తెలిపేందుకు వేలాదిగా తరలిరావటం నేటి రాజకీయాల్లో అత్యంత అరుదైన విషయం అని పేర్కొన్నారు. ఒక నాయకుడిగా చంద్రబాబుకు ఇంతకంటే ఇంకేం కావాలి? అని పేర్కొంటూ దీన్ని మించిన తృప్తి ఇంకేముంటుంది అని అన్నారు.. ఎవరినైనా అరెస్టు చేస్తే వారి అక్రమాలు బయటకు వస్తాయి, కానీ చంద్రబాబును అరెస్టు చేస్తే ఆయన చేసిన అద్భుతాలు బయటకు వచ్చాయి అంటూ పేర్కొన్నారు. కొందరు చంద్రబాబును జైలులో పెట్టా మని ఆనందపడుతున్నారని, కానీ ఆయన కోట్ల మంది హృదయాల్లో ఉన్నారని తెలిపారు. వెల కట్టలేని మీ కృతజ్ఞతకు అభినందనలు అంటూ భువనేశ్వరి తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్‌గా మారింది.

# దేశ ఐక్యతకై పునరంకితమవుదాం

### రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా రైల్వే సిబ్బంది ప్రతిజ్ఞ

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 30 ప్రభాతవార్త:** జాతీయ సమైక్యత, సమగ్రతలను పటిష్ట పరిచేందుకు ప్రతి ఒక్కరు దేశ ఐక్యతకై పునరం కితం అవుదామని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ రైల్వే మేనేజర్ మనిష్ అగర్వాల్ ప్రతిజ్ఞ చేయించారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయం ఆవరణలో సోమవారం ఏర్పాటు దేశ తొలి ఉప ప్రధాని, కేంద్ర హోంమంత్రి శాఖ ఉక్కు మనిషిగా ఖ్యాతి గాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 148వ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటుచేసిన జాతీయ ఐక్యతాదినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివాస్) ప్రత్యేక కార్యక్రమంలో డిఆర్ఎం మనీష్ అగర్వాల్, దేశ ఐక్యతకై జాతీయ సమైక్యత, సమగ్రతలను అవరోధపరిచే కులతత్వం, మతతత్వం, ప్రాంతీయ వాదం, భాషోన్మాదంవంటి రుగ్మతలను విడనాడి, దేశ సార్వభౌమ తత్వానికి సోదరభావంతో కట్టుబడి ఉంటామని రైల్వే సిబ్బం దిచే ప్రతిజ్ఞ చేయించారు.

# ఎన్నికలకు సమాయత్తంకండి

### పిసిసి నూతన కార్యవర్గానికి రుద్రరాజు నిర్ధేశం



**తిరుపతి,అక్టోబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని, వైసిపిప్రభుత్వం అరాచకాలు, అక్రమాలపై క్షేత్రసాయిలో ప్రజలకు వివరించి చైతన్యవంతుల్ని చేయాలని పిసిసి అధ్యక్షుడు గిడుగురుద్రరాజు నిర్దేశించారు. పిసిసి నూతన కార్యవర్గంతో సోమవారం విజయవాడలో సమావేశమయ్యారు. తిరుపతి నుండి పిసిసి ప్రధాన కార్యదర్శి గౌడపేరు చిట్టిబాబు హాజరయ్యారు. ఆయనకు పిసిసి గుర్తింపు కార్డును అందజేసి, పార్టీ కండువాకప్పారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ ప్రభుత్వం మద్యంమైనింగ్, ఇసుక దోపిడీలు, భూకబ్జాలు. దౌర్జన్యాలపై ప్రజలకు వివరించాలన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో రైతులు ఎదుర్కొంటున్న కరువు కష్టాల గురించి ,పంచాయతీలు నిధులు లేమితో ఇబ్బందులుపై ఎక్కడికక్కడ పోరాటాలకు సిద్దం కావాలని రుద్రరాజు పిసిసి శ్రేణులకు నిర్దేశం చేశారు.

# ఎంపి గోరంట్ల మాధవ్‌పై ఫిర్యాదు



**అమరావతి, అక్టోబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్‌పై టిడిపి రీసెర్చ్ అండ్ కమ్యూనికేషన్ కమిటీ సభ్యుడు టి.గంగాధర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2024లో జగన్‌మోహన్‌రెడ్డి సిఎంగా వస్తారని, చంద్రబాబు నాయుడు చస్తారు అంటూ ఎంపి గోరంట్ల తన ప్రసంగంలో మాట్లాడటం ఒక వీడియోలో చూసి భయబ్రాంతులకు గురయ్యానని పేర్కొన్నారు. ఎంపి వ్యాఖ్యలు లక్షలాది మంది టిడిపి కార్యకర్తలు, నాయకులు, ప్రజల మనో భావాలను దెబ్బతీయటమే కాకుండా, భయంబ్రాంతులకు గురిచేసి, రెచ్చగొట్టే విధంగా ఉన్నాయన్నారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కల్గించాలనుకుంటున్న ఎంపి మాధవ్ చంద్రబాబుపై హత్యకు కుట్ర చేస్తున్నారేమోనని అనుమానంగా ఉందన్నారు. అందుకే ఎంపి గోరంట్ల మాధవ్‌పై ఐపిసి 307 మొదలైన సంబంధిత సెక్షన్లతో ఎఫ్ఐఆర్ నమోదుచేసి, సముచిత చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మంగళగిరి రూరల్ పోలీసుస్టేషన్‌లో గంగాధర్ ఫిర్యాదు చేశారు. కేవలం ఆయనే కాదు, అలానే చంద్రబాబుపై వైఎస్సార్సీ మంత్రులు, ఎమ్మెల్యేలు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో విచక్షణారహితంగా సంస్కార హీనంగా దుర్భాషలాడుతున్నారని అన్నారు.. వీటిపై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన కోరురు.

# దళితవాడల్లో మీ యాత్ర బస్సులను ఆపండి

## ఆయా వర్గాలు అడిగే ప్రశ్నలకు మంత్రులు సమాధానం చెప్పాలి

### టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య వ్యాఖ్య



**అమరావతి, అక్టోబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పేదల గొంతుకోస్తున్న నిజమైన పెత్తందారు జగన్‌రెడ్డి అని, ఆయన ప్రభుత్వం సామాజిక సాధికార బస్సుయాత్ర చేపట్టటం మరోసారి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలను నయవంచన చేయటమేనని టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య అన్నారు. తనను ఏవర్గం పట్టించుకోవటం లేదని తెలిసే జగన్‌రెడ్డి బస్సుయాత్ర ప్రారంభించారని రామయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన పార్టీ జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. సామాజిక సాధికార బస్సుయాత్రను మొక్కుబడిగా కొనసాగిస్తూ మంత్రులు చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. దమ్ము, ధైర్యం ఉంటే బస్సుల్ని దళితవాడల్లోకి తీసుకెళ్లి, దళితులు అడిగే ప్రశ్నలకు వారు సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలోగానీ, వైఎస్సార్సీలో గానీ, ప్రభుత్వంలోగానీ ఎక్కడా మచ్చుకైనా సమాజిక న్యాయం ఉందా? అంటూ రామయ్య నిలదీశారు. ప్రభుత్వం తలపెట్టిన బస్సుయాత్రను తూతూమంత్రంగా నిర్వహిస్తున్న మంత్రులు బస్సుల్ని ఎక్కడోపెట్టి, డ్వాక్రా మహిళలు, అంగన్‌వాడీ సిబ్బంది, వలంటీర్ల సాయంతో ప్రజల్ని బస్సులున్న చోటుకి తరలించి, యాత్రను మమ అన్పిస్తోందన్నారు. ఎస్సీలకు ఇది చేశాననే నమ్మకం, ధైర్యం జగన్‌రెడ్డికి ఉంటే ఆ వర్గం నివశించే ప్రాంతంలో సామాజికసాధికార బస్సుల్ని నిలపాలని, అలాగే బిసిలు, మైనారిటీలు నివసించే చోట బస్సుల్ని నిలిపి, అక్కడే మంత్రులు, వైఎస్సార్సీ నేతలు మాట్లాడాలని అన్నారు.

ఎస్సీ స్లబ్‌ప్లాన్ నిధులు రూ. 1,14,000 కోట్లు ఎందుకు దారిమళ్లించారో ఆయా వర్గాలవారు మంత్రులను ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీల అసైన్డ్ భూములు 14లక్షల ఎకరాలు ఎందుకు కాజేశారని ఆయా వర్గాలవారు ప్రశ్నిస్తున్నారని రామయ్య పేర్కొన్నారు.

# వ్యవస్థల్ని మేనేజ్ చేయబట్టే బయట తిరుగుతున్న సిఎం

## బెయిల్‌పై దశాబ్దకాలం పాటు ఎలా ఉన్నారో ప్రజలకు సమాధానం చెప్పాలి

### మీడియా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు



**అమరావతి, అక్టోబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవస్థల్ని మేనేజ్ చేయటంలో జగన్‌రెడ్డి, వైఎస్సార్సీ నేతలు మంచి దిట్టలని, దేశంలోనే అత్యంత అవినీతిపరుడిగా పేరుపొంది, ఆర్థికనేరగాడిలా ముద్రపడి 16 నెలలు జైలులో ఉన్న సిఎం పదేళ్లుగా బెయిల్‌పై బయట ఉండటమే అందుకు నిదర్శనమని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. న్యాయస్థానాలకు కూడ హాజరుకాకుండా తాను ఎలా తప్పించుకుంటున్నారో జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. సోమవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. లోకేష్‌పై, టిడిపిపై దుష్ప్రచారం చేస్తున్న వైఎస్సార్సీ నేతలు ఆపార్టీ పేటిఎం బ్యాచ్, మంత్రులు తమ నాయకుడి తీరుని ఎలా సమర్థించుకుంటున్నారని నిలదీశారు. పదేళ్లుగా బెయిల్‌పై బయట ఉండి న్యాయస్థానాలకు కూడ వెళ్లకుండా జగన్ రెడ్డి బయట ఎలా ఉంటున్నారో, ఎవరిని ఏ పద్ధతుల్లో ప్రలోభపెట్టి, ప్రజల్ని పీడిస్తూ రాజభోగాలు అనుభవిస్తున్నారో వైఎస్సార్సీ పేటియం బ్యాచ్, ఆ పార్టీ శ్రేణులు, మంత్రులు సమాధానం చెప్పాలన్నారు..వ్యవస్థలను మేనేజ్ చేయాల్సిన దుస్థితి టిడిపికి, లోకేష్‌కు పట్టలేదని అధికార పార్టీ గ్రహించాలన్నారు. రూ. 43వేల కోట్ల అక్రమాస్తులు కలిగి ఉన్నాడని నిరూపించబడి, 16 నెలలు జైలులోఉండివచ్చిన జగన్ సిఎం కాక ముందు, అయ్యాక ఏళ్ల తరబడి న్యాయ స్థానాల్లో విచారణకు హాజరుకాకుండా బెయిల్‌పై దశాబ్దం పాటు ఎలాఉన్నారో సమాధానం చెప్పాలన్నారు.

బాబాయ్ హత్యకేసులో నిందితులను కాపాడటానికి జగన్‌రెడ్డి వ్యవస్థల్ని మేనేజ్ చేసింది నిజంకాదా? కోడికత్తి కేసులో అమాయకుడైన దళితబిడ్డను బలిపెట్టి, ఆయన తప్పించుకోవటానికి వ్యవస్థల్ని మేనేజ్ చేస్తున్నది నిజంకాదా? అని ప్రశ్నించారు. గాలి జనార్ధన్‌రెడ్డి కోసం న్యాయమూర్తికే లంచం ఆశచూపటం నిజం కాదా? అని ప్రశ్నించారు. పదవీ వ్యామోహం, భయంతోనే మంత్రులు జగన్‌రెడ్డికి వాస్తవాలు చెప్పలేని దుస్థితిలో లోకేష్‌పై, టిడిపిపై నిందలు వేస్తున్నారని అన్నారు. చంద్రబాబు తప్పుచేశారనే ఆధారాలు ప్రభుత్వం వద్ద ఉంటే, న్యాయస్థానాల్లో కుంటిసాకులు చెబుతూ, తప్పుడు సమాచారమిస్తూ జగన్ అండ్‌కో ఎందుకు తప్పించుకుంటున్నారని ఆయన నిలదీశారు.

కాలయాపన చేస్తూ చంద్రబాబు జైలు నుంచి బయటకు రాకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని బోండా ఉమా ధ్వజమెత్తారు.నిజంగా చంద్రబాబు అవినీతి చేసి ఉంటే జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే ఆయన్ని జైలుకు పంపేవారని, గతంలోనే అధికారులను ప్రలోభపెట్టి, చంద్రబాబుని టిడిపి ప్రభుత్వాన్ని అవినీతిలో ముంచాలని యత్నించి చివరకు జగన్‌రెడ్డి భంగపడ్డారన్నారు.

# వెయ్యికోట్ల భూకుంభకోణంలో మంత్రి అమర్‌నాథ్!

## పూర్తి విచారణకై సిఎంఓ, డిజిపి, సిఐడి కార్యాలయాల్లో ఫిర్యాదు

### టిడిపి నేత పీలా గోవింద సత్యనారాయణ సవాల్



**అమరావతి, అక్టోబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** జగనన్నకాలనీ నిర్మాణం ముసుగులో పేదలకు సెంటు భూమి పట్టాలు ఇస్తున్నామని చెబుతూ, అనకాపల్లి జిల్లాలో స్థానిక వైఎస్సార్సీ ఎమ్మెల్యే, మంత్రి గుడివాడ అమర్నాథ్ రూ.వెయ్యికోట్ల కుంభకోణానికి పాల్పడ్డారని, ఈ కుంభకోణం వెనకున్న ప్రధాన సూత్రధారి సిఎం అయితే, దాన్ని నడిపించింది మంత్రి అమర్నాథ్ అని టిడిపి నేత మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. సోమవారం ఆయన టిడిపి జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలనే నెపంతో, రైతులను భయపెట్టి వారి భూములను బలవంతంగా లాక్కున్నారని ఆరోపించారు. నాడు భూములు కోల్పోయిన రైతులకు న్యాయంచేయటానికి తాను మూడు నెలలనుంచి స్థానిక అధికారుల చుట్టూ తిరుగుతున్నానని తెలిపారు. అమర్నాథ్ సాగించిన భూకుంభకోణంపై నేడు తాను సిఎంఒలో, డిజిపి కార్యాలయంలో ఫిర్యాదు చేశానని తెలిపారు.

పవన్‌కల్యాణ్, చంద్రబాబులను తిట్టటం మానేసి, తక్షణమే మంత్రి అమర్నాద్ ఆయనపై వచ్చిన భూకుంభకోణం ఆరోపణలపై దర్యాప్తు జరిపించమని సిఎంను కోరాలని అన్నారు. ఈ కుంభకోణం గుట్టు తెలుసుకోవటానికి సమాచారహక్కు చట్టం కింద ప్రభుత్వాన్ని వివరాలు అడిగితే, కలెక్టర్ తనవద్ద ఉన్న సమాచారం వెల్లడించకుండా మరో రకమైన సమాచారం ఇచ్చారన్నారు. మొత్తం సమాచారాన్నే ట్యాంపరింగ్ చేశారని అన్నారు.. 1300 ఎకరాలకు పైగా భూమిని ఇళ్లపట్టాల పేరుతో సేకరింపజేసిన గుడివాడ అమర్నాథ్ కోట్ల రూపాయాల ప్రజల సొమ్ముని కాజేశారని దుయ్యబట్టారు. ఈ భూకుంభకోణానికి సంబంధించిన వాస్తవాలు బయటకు రావాలంటే ప్రభుత్వం తక్షణమే సిట్ లేదా సిఐడి ద్వారా దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎక్కడికక్కడ వైఎస్సార్సీ నేతలు, మంత్రులు పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తున్నట్టు పైకిచెప్పి లోలోపల వందల కోట్ల రూపాయలు కాజేశారన్నారు.

# తిరుమల సమాచారం



## నవంబర్ 10 నుండి పద్మావతి అమ్మవారి

# కార్తీక బ్రహ్మోత్సవాలు

### 9న అంకురార్పణ, 14న గజవాహనం, 15న గరుడ వాహనం, 18న పంచమీతీర్థం

**తిరుమల, అక్టోబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబరు 10వతేదీ నుండి 18 వరకు తొమ్మిదిరోజులు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా 9వతేదీ గురువారం సాయంత్రం అంకురార్పణ, 10వతేదీ శుక్రవారం ధ్వజారోహణం, 14నమంగళవారం గజవాహనం, 15న బుధవారం ఉదయం స్వర్ణరథం,రాత్రికి గరుడవాహనం, చివరగా 18వతేదీ శనివారం అమ్మవారి పంచమీతీర్థం ఘట్టాలు నిర్వహిస్తారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల తరహాలోనే తిరుచానూరు అమ్మవారి బ్రహ్మోత్సవాలు జరిపించేందుకు టిటిడి ధర్మకర్తలమండలి, అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కార్తీక బ్రహ్మోత్సవాల వాహనసేవల బుక్‌లెట్‌ను సోమవారం ఉదయం తిరుచానూరు పద్మావతిఅమ్మ ఆలయం వద్ద టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, టిటిడి బోర్డు సభ్యుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్‌తో కలసి ఆవిష్కరించారు. అమ్మవారికి అంగరంగవైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ప్రణాళికలు, ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. నవంబర్ 7వతేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. 9వతేదీ గురువారం లక్షకుంకుమార్చన, అంకురార్పణ నిర్వహిస్తారు. అమ్మవారి వాహనసేవలు ఉదయం 8గంటల నుండి 10 గంటలవరకు,రాత్రి 7గంటల నుండి 9గంటల వరకు నిర్వహిస్తారు.

## పద్మావతి అమ్మవారికి రూ.49లక్షల విలువైన కాసుల హారం

### నేడు కాశీమఠం పీఠాధిపతి సామ్యమేంద్రతీర్థస్వామి బహుకరణ

**తిరుమల, అక్టోబరు 30 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని పట్టపురాణి తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారికి అలంకరించేందుకు కాసులహారాన్ని కాశీమఠం మఠాధిపతి సామ్యమేంద్రతీర్థస్వామి తయారుచేయించారు. 49 లక్షలు రూపాయలు విలువైన ఈ కాసుల హారాన్ని సోమవారం ఉదయం తిరుమలకు తీసుకువచ్చారు. శ్రీవారి దర్శనానంతరం ఈ కాసుల హారం బహుకరిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం ఉదయం తిరూచానూరుకు చేరుకుని అమ్మవారికి అందజేస్తున్నట్లు స్వామి తెలిపారు.

## 'దైవనామస్మరణతోనే ప్రజలకు సుఖసంతోషాలు'



**తిరుమల, అక్టోబరు 30ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగంలో నిత్యం భక్తులు దైవనామస్మరణతోనే సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని కాశీమఠం మఠాధిపతి సామ్యమేంద్రతీర్థస్వామి తెలిపారు. సోమవారం ఉదయం భారీ సంఖ్యలో శిష్యులతో కలసి తిరుమలకు వచ్చిన స్వామివారికి టిటిడి అధికారులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామివారు మూల విరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ శ్రీహరి,అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# సేంద్రీయ వ్యవసాయంతో కూరగాయలు, పశుగ్రాసం సరఫరా చేయండి

### - రైతులతో టిటిడి బైబ్యాక్ ఒప్పందం



**తిరుమల,అక్టోబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకృతి వ్యవసాయంతో, సేంద్రీయ విధానంలో పండించిన పంటల కూరగాయలను, పశుగ్రాసాన్ని టిటిడికి సరఫరా చేయాలని ఇఒ ఎవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డికోరారు. తిరుపతిలోని శ్వేత భవనంలో సోమవారం రైతు సాధికార సంస్థ అధికారులు, ప్రకృతి వ్యవసాయ రైతులతో టిటిడి, జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా టిటిడి ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ హైబ్రిడ్ నేఫియర్ పశుగ్రాసం, కూరగాయలను సరఫరా చేసేందుకు సేంద్రీయ రైతులతో టిటిడి బైబ్యాక్ ఒప్పందం చేసుకుంటామన్నారు. టిటిడి నిర్వహిస్తున్న ఉమ్మడి చిత్తూరుజిల్లాలోని తిరుపతి, పలమనేరు, నెరబైలు వద్ద కమలయ్యగారిపల్లి గోశాలలకు రోజుకు 30టన్నుల పశుగ్రాసం అవసరమవుతుందన్నారు.

ఈ పశుగ్రాసాన్ని సేంద్రీయ వ్యవసాయం ద్వారా పండించాలని, టన్నుకు 2వేల రూపాయలుపైగా ధర చెల్లిస్తామని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. సంవత్సరం పొడవునా పశుగ్రాసాన్ని, కూరగాయలను టిటిడికి సరఫరా చేసేలా రైతులతో ఒప్పందం చేసుకుంటామన్నారు. రైతుల పొలాల వద్దకే వెళ్లి సేకరిస్తామని, రవాణా ఖర్చులు కూడా టిటిడినే భరిస్తుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ పర్యావరణం సమతుల్యం దెబ్బతినకుండా ఉండేందుకు రాష్ట్రంలోని పలుగోశాలలను మోడల్ గోశాలలుగా తీర్చిదిద్దేందుకు టిటిడి కృషిచేస్తోందని వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటల కొనుగోలు చేసేందుకు కొనుగోలుదారులు తక్కువగా ఉన్నారని, ఈ నేపధ్యంలో టిటిడి ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఈ సమావేశంలో టిటిడి జెఇఒ సదాభార్గవి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ప్రసాద్‌రావు, ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు మేనేజర్లు షణ్ముగం, వాసు, ఎస్వీగోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాధరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది

### శ్రీవారి దర్శనంలో సికింద్రాబాద్ అభ్యర్థి సంతోష్‌కుమార్



**తిరుమల,అక్టోబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించి, ప్రభుత్వం ఏర్పాటు దిశగా సానుకూలత కనిపిస్తోందని సికింద్రాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి సంతోష్‌కుమార్ తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజల మద్దతు లభించేలా చూడాలని వేంకటేశ్వరస్వామివారి ఆశీస్సులు కోరానన్నారు. అందరూ సంతోషంగా ఉండేందుకు స్వామివారి కరుణాకటాక్షాలు అవసరమని వేడుకున్నట్లు తెలిపారు.

సోమవారం ఉదయం సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంతోష్‌కుమార్ తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

వార్త

చనిపోయినవారు జీవించి ఉన్నవారికి మార్గదర్శకులు.

-జాన్ హెన్రీ

# ఏదీ ప్రయాణీకుల భద్రత?

భారత రైల్వేలో మరో విషాదకర సంఘటన చోటు చేసుకున్నది. మొన్న జూన్‌లో ఒడిశాలోని బాలేశ్వర్‌జిల్లాలో సూపర్ ఫాస్ట్ రైళ్లు, గూడ్స్ బండి వెంటవెంటనే ఢీకొనిదాదాపు మూడువందల మంది ప్రాణాలు బలిగొన్న సంఘటన మరువకముందే ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లాలో అదేతరహా దురదృష్టకర సంఘటన చోటు చేసుకున్నది. బాలేశ్వర్‌లో సిగ్నల్‌లోపం కారణంగా జరిగినట్లే ఇప్పుడు కూడా అదే తరహాలో ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక సమాచారాన్ని బట్టి తెలుస్తుండడంతో తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈప్రమాదంలో ఇప్పటివరకు పదిహేను మంది మరణించగా, క్షతగాత్రులైన మరోవంద మందిని వివిధ ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. అందులో ఇరవై మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యవర్గాలు చెబుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా కొత్తవలస మండలం కుంటకాపల్లి ఆలమండ మధ్య ఆదివారం రాత్రి ఏడుగంటల సమయంలో ట్రాక్‌పైఉన్న రైలును వెనుకనుంచి మరో రైలుఢీకొన్న సంఘటనలో మూడు బోగీలు పూర్తిగా దెబ్బతిన్నాయి. విశాఖపట్నం నుంచి విజయనగరంవైపు బయలుదేరిన పలాసా రైలును వెనుక నుంచి కొద్ది నిముషాల తేడాలో వచ్చిన విశాఖపట్నం రాయగడ్ రైలు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. అక్కడే మరొక ట్రాక్‌పై ఉన్న గూడ్స్ రైలు బోగీలపైకి ప్రయాణికులు ఉన్న బోగీలు దూసుకుపోయాయి. పలాసా రైలులో వెనుక బోగీ ఆనుకొని ఉన్న గార్డు, రాయగడ్ ఇంజన్‌లో ఉన్న డ్రైవర్ ఇద్దరు మృతిచెందారు. విశాఖ నుంచి సాయంత్రం ఆరుగంటల ప్రాంతంలో బయలుదేరింది. కొన్ని నిముషాల తేడాలో అదే ట్రాక్‌పై రాయ్‌గడ్ ప్యాసింజర్ కూడా బయలుదేరింది. రెండు రైళ్లను ఒకే ట్రాక్‌లో ఎలా పంపించారనే ప్రశ్న ఉదయిస్తున్నది. ఇది మానవలోపమా? సాంకేతికంగా ఏమైన సమస్య ఏర్పడిందా అన్న విషయంలో దర్యాప్తు జరుగుతున్నది. ప్రతిష్టాకరమైన భారత రైల్వేల్లో ఇటీవల ప్రమాదాలు అంతకంతకు పెరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న 7325 స్టేషన్లలో 22వేలకుపైగా రైళ్లు దాదాపు రెండుకోట్ల నలభై లక్షల మంది ప్రయాణికులను వారి వారి గమ్యాలకు చేరుస్తున్నాయి. ప్రపంచంలోనే అమెరికా, రష్యా, చైనాల తర్వాత ఇండియాదే అతిపెద్ద రైల్వే వ్యవస్థగా చెప్పొచ్చు. అయితే ఆధునీకరణ విషయంలో మాత్రం భారత రైల్వేలు ఎంతో వెనుకబడి ఉన్నాయి. ప్రయాణీకుల భద్రతకు అంతగా ప్రాధాన్యత ఇవ్వడం లేదనే విమర్శలు ఏనాటి నుంచో ఉన్నట్లు వినిపిస్తున్నాయి. భద్రతవిభాగానికి చెందిన దాదాపు లక్షాడెబ్బైవేల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు వాటిని భర్తీ చేసేందుకు రైల్వేశాఖ మీనమేషాలు లెక్కపెడుతున్నది. ఇవికాకుండా మరో లక్షకుపైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రైలుమార్గాల ఆధునీకరణకు నిధులు అవసరం మేరకు కేటాయించడం లేదని కాగ్ నివేదిక కూడా వెల్లడిస్తున్నది. అంతేకాదు మరమ్మతులకు కేటాయించిన నిధులు కూడా పూర్తిగా వినియోగం కావడం లేదు. ఏది ఏమైనా ప్రయాణీకుల భద్రతపైతగినంత శ్రద్ధాశక్తులు చూపడం లేదనే విమర్శలను కొట్టివేయలేం. గతపదేళ్లలో రైల్వేల్లో జరిగిన ప్రమాదాల్లో రెండున్నర లక్షల మంది అసువులు బాసినట్టు జాతీయ నేర గణాంకాల సంస్థ లెక్కలు చెబుతున్నాయి. ప్రణాళికాబద్ధంగా రైల్వే లైన్ల నిర్వహణ, కొత్త లైన్ల నిర్మాణం, గేజ్ మార్పిడి తదితర కార్యక్రమాల్లో ఏమాత్రం శ్రద్ధచూపడం లేదని పార్లమెంటరీ స్థాయీ సంఘంకూడా గతంలో ఎలుగెత్తి చూపింది. సమయపాలనలో కొంతవరకు మెరుగైనా కానీ లక్ష్యానికి ఎంతోదూరంలో ఉన్నాయి. ఇక ఆధునీకరణ విషయంలో పరిశీలిస్తే ఎంతో వెనుకబడి ఉంది. చైనా, జపాన్ లాంటి దేశాలు ప్రయాణభద్రత సమయపాలనతోపాటు గంటకు మూడువందల కిలోమీటర్లకుపైగా వేగంతో దూసుకుపోయే బులెట్ రైళ్లను ప్రవేశపెట్టడమేకాక ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టి మూడువందల మీటర్ల దూరంలో నిలిపివేయగల సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు వెళ్లుతుంటే మన రైల్వేలు మాత్రం దరిదాపులకు కూడా వెళ్లలేకపోతున్నాయి. ఇక భారత్‌లో వందేభారత్ రైలు ప్రవేశపెట్టినా వాటి వేగానికి తగ్గట్టుగా ట్రాక్‌ల ఆధునీకరణ ఏమేరకు జరిగిందనేది రైల్వే అధికారులు స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. ఇప్పుడు జరిగిన ప్రమాదానికి కారకులెవరో, కారకులెవరో దర్యాప్తు పూర్తయితే తప్ప వెలుగు చూసే అవకాశంలేదు. కానీ మళ్లీ ఇదే తరహాలో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోలేని నిస్సహాయక పరిస్థితి. రైలు పట్టాలు తప్పి ఢీకొని, తదితర ప్రమాదాల్లో ఎందరివో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. మరెందరో క్షతగాత్రులు కాగా అందులో కొందరు శాశ్వత వికలాంగులవుతున్నారు. అయితే ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన, క్షతగాత్రులైనవారి సంబంధికులకు ఇచ్చే పరిహారాన్ని పదింతలు పెంచినట్లు రైల్వేబోర్డు ఇటీవల ప్రకటించింది. రైళ్లలో కాపలాదారులుగా ఉన్న లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద మరణించిన వ్యక్తుల కుటుంబాలకు మాత్రం ఇక నుంచి ఐదులక్షల రూపాయల పరిహారం ఇస్తారు. కాపలాదారులు లేని లెవల్‌క్రాసింగ్ గేట్ల వద్ద జరిగే ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబాలకు పరిహారం చెల్లించేది లేదని రైల్వేబోర్డు పట్టుబట్టడం అభ్యంతరకరమే. కాపలాదారులను నియమించకుండా పరిహారం కూడా ఇచ్చేదిలేదని చెప్పడం ఏమాత్రం సమంజసంకాదు. నష్టపరిహారం ఎంత చెల్లించినా ఆప్తులను కోల్పోయిన ఆ కుటుంబాల వేదనను తీర్చలేరు. పరిహారం కాదు కావలసింది క్షేమంగా గమ్యస్థానాన్ని చేర్చాలి. భద్రత ముఖ్యమనే విషయాన్ని విస్మరించకూడదు.

మానవ జీవితంలో ఏదీ స్థిరమైనది కాదు. కనుక సంపద వచ్చినప్పుడు పొంగిపోవడం, బాధలలో కృంగిపోవడం తగదు.



సోక్రటీస్

మారడం ఎంత కష్టమో అనుభవపూర్వకంగా తెలుసుకుంటే, ఇతరుల్ని మార్చడంలో నీవెంత సఫలత సాధించగలవో నీకు సులువుగా అర్థమవుతుంది.



ఆర్నాల్డ్ హెచ్.గ్లాసో

## ప్రజావాక్కు



### వన్యమృగాల సంరక్షణ చేపట్టాలి

మానవుడు వేగంగా అభివృద్ధి సాధించాలన్న తపనతో ప్రకృతిని నాశనం చేస్తున్నాడు. తనతోపాటు భూమిపై నివసించే ప్రాణాలకు హాని తలపెడుతున్నాడు. పర్యావరణం దెబ్బతింటుండడంతో చిక్కుల్లో పడుతున్నాడు. వన్యమృగ సంరక్షణకు మానవజాతి దీక్షబూనాలి. వాటిని ఇష్టం వచ్చినట్లుగా పట్టుకోకూడదు. చంపకూడదు. తమ స్వార్థానికి బలిచేయరాదు. తను విలాసవంతంగా జీవించడానికి అడవులను నరికి వేస్తున్నాడు. దీంతో ఆవాసాలను కోల్పోయి కృత్రిమ స్థావరాల్లో జీవించలేక వన్యప్రాణులుఅంతరించిపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అరుదుగా ఉండే పక్షుల, జంతువుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోంది. చాలా జాతులు కనుమరుగయ్యే స్థితిలో ఉన్నాయని వన్యప్రాణి సంరక్షణ నిపుణులు నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. కావున వన్యమృగ సంరక్షణకు మానవజాతి ప్రతినబూనాల్సిన సమయం ఆసన్నమైంది.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### మద్దతు ధర పెంచాలి

ఈ సంవత్సరం వర్షాకాలంలో వానలు సరిగా పడక అనావృష్టి ఏర్పడింది. వర్షాలు సకాలంలో కురవకపోవడంవల్ల ప్రతికూల వాతావరణంలో పత్తి దిగుబడులు చాలా వరకు తగ్గిపోయాయి. ప్రభుత్వం గతేడాది పత్తికి క్వింటాలుకు 7020 రూపాయలను నిర్ణయించింది. ప్రస్తుతం పెరిగిన పంట సాగు ఖర్చులకు ఈమద్దతుధరలు ఏమాత్రం రైతులకు సరిపోవడం లేదు. వ్యవసాయానికి అవసరమయ్యే విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల రేట్లు ఒక సంవత్సరకాలంలో కనీసం రెండు సార్లు అయినా పెరుగుతున్నాయి. ఇలా పెంచిన ధరలకు అనుగుణంగానైనా కంపెనీలు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను రైతులకు అందించడం లేదు. కావునా ప్రభుత్వాలు ఇప్పటికైనా కర్షకులు పండించే పంటలకి అయ్యే సాగు ఖర్చులను కూడా లెక్కలోకి తీసుకొని వారు నష్టపోకుండా అన్ని పంటల మద్దతు ధరలను పెంచాలి.

-కూరపాటి శ్రీనివాస్, కొండాపూర్, జనగామ జిల్లా

### పేదలకు అవకాశం ఇవ్వాలి

నీతినిజాయితీ సేవాగుణం గలపేదవారికే తెలంగాణ శాసనసభ ఎన్నికలలో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలి. వీలయితే ఇలాంటి గుణాలున్న వారినే ముఖ్యమంత్రిని చేయాలి. ఇలాంటి వారు అధికార పదవుల్లో ఉంటే ప్రజలకు మంచి జరుగుతుంది. అందరికి అవకాశాలు కల్పించే ఒక జాతీయపార్టీ గతంలో ఒక నిరుపేదను సిఎం సీట్లో కూర్చోబెట్టింది..

- ఎం.రామారావు, నెల్లూరుజిల్లా

### ఉల్లిపాయ ధరకు రెక్కలు!

ఉల్లిచేసే మేలు తల్లికూడా చేయదనిసామెత. ప్రతి వంటల్లోనూ ఉల్లి ఉండాల్సిందే. ఆరోగ్యపరంగా ఉల్లి చేసేమేలు తక్కువేం కాదు. ఉల్లి ధర అంతకంతకు పెరిగి కొండెక్కి కూర్చుంది. సామాన్యులకు కంటనీరు రప్పిస్తోంది. క్రమేపీ పెరుగుతున్న ఉల్లి ధరలతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. ఉల్లిసాగు తగ్గడం, పంట దెబ్బతినడం తదితర కారణాలతో ఉల్లి ధరకు రెక్కలొచ్చాయి. ప్రస్తుతం మార్కెట్లో కిలో ధర ఏకంగా రూ. 70వరకు పలుకుతోంది. రెండునెలల క్రితం టమోటా కిలో ధర రూ. 200 పలికిన విషయం తెలిసిందే. ఇటీవల కొంత మేర తగ్గినా ప్రస్తుతం వీటి ధర కూడా రూ. 40 పలుకుతుంది. పెళ్లిళ్ల సీజన్ కావడంతో పెరుగుతున్న ధరలు చూసి వినియోగదారులు మరింత ఆందోళన చెందుతున్నారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### టాటూ కల్చర్‌తో కేన్సర్

ఈ మధ్యకాలంలో టాటూ కల్చర్ విపరీతంగా పెరిగిపోవడమే కాదు. నేటి యువత దానిని వెలంవెర్రిలా ఆరాధించడం మరీ శృతిమించిపోయిందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఒకప్పుడు కేవలం సూదితోపొడిచే పచ్చబొట్టు చాలా ప్రత్యేకంగా ఉండేది. అయితే అది ఆరోగ్యాని కంటే సంప్రదాయానికి ప్రతీకగా కొనసాగింది. ఇప్పుడు అదే పచ్చబొట్టు ఫ్యాషన్‌గా రూపాంతరం చెంది అదినేటి యువతకు ఒక వ్యసనంగా మారిపోయింది. ముఖ్యంగా పూర్వం కలపబూడిదతో, నూనె, పసుపు కాల్చిన మసితో మూలికలను జోడించి పూర్వం పచ్చబొట్టు సిరాను తయారు చేసేవారు. కానీ నేడు వేసే టాటూలలో రకరకాల ఫ్రిగ్నెంట్స్‌తో తయారైన కెమికల్ ఇంకును వాడుతున్నారు. ఏది ఎంత మోతాదులో వాడుతున్నారు అనే దానికి సరైన తూకం సైతం లేదు. టాటూల కోసం ఉపయోగించే ఇంకుల్లో కేన్సర్ కారకం ఉందని అమెరికా నిపుణుల పరిశోధనల్లో తేలింది.

-బి.మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### శుభోదయం! ఆంధ్రులకు నవోదయం!!

ఆంధ్రరాష్ట్రం తెలంగాణ నుండి విడిపోయిన తరువాత అనేక కఠిన పరీక్షలకు గురికావాల్సి వచ్చింది. రాష్ట్రం అనేక విధాలుగా ఎంతో నష్టపోయింది. ఇన్ని సమస్యలు తలెత్తలేదు. ఆ సమస్యలను సవాలుగా ఎదుర్కొనడానికి ఎంతో ధైర్యం, నిగ్రహం అవసరమయ్యాయి. ఇంతటి కఠిన పరీక్షలకు గురైనప్పటికీ ఆంధ్రులు తమ తెలివితేటలు ప్రదర్శించి, కష్టాల నుండి గట్టెక్కగలిగారు. దెబ్బతినప్పటికీ తట్టుకోగలిగి మళ్లీపూర్వపు వైభవం పొందగలగడం సంతోషమైన విషయం.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# హామీలపై ప్రజలు ఎవరిని నమ్మాలి?

**దేశానికి స్వాతంత్య్రం వచ్చిన నాటి నుండి ప్రజాపాలకులను నమ్మి జాతి పురోభివృద్ధి కోసం నమ్మకం పునాదుల మీద పార్టీ నాయకులకు ఓట్లు వేస్తూనే ఉన్నారు. ఓట్లు పడి అధికారం చేతికి వచ్చాక హామీలు, మేనిఫెస్టోలు అమలు చేయని ఫలితంగానే దేశంలో,రాష్ట్రాల్లో ఆర్థిక, సామాజిక, రాజకీయ స్వేచ్ఛలో అసమానతల అగాధం పెరిగిపోతుంది. దేశ సంపద గుప్పెడు మంది చేతుల్లో ఉండిపోయింది. ప్రతిసారి ఎన్నికల ముందు ఇదే తంతు కొనసాగుతుంది. ఆ తర్వాత 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్నట్లుగా ప్రజానీకం పరిస్థితులున్నాయి.**



మేకిరి దామోదర్

మనదేశంలో తెలంగాణ రాష్ట్రంతోపాటు ఐదు రాష్ట్రాల ఎన్నికల నగారా మోగింది. ఎన్నికల షెడ్యూల్ విడుదలై వివిధ రాష్ట్రాల ఎన్నికల తేదీల ప్రకటనతో పాటు కోడ్ అమల్లోకి వచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో నవంబరు 30న ఎన్నికలు, డిసెంబరు 3న ఫలితాలు వెల్లడించనున్నది. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపికలు, మేనిఫెస్టోలు వెల్లడిస్తున్నారు. పార్టీ(నాయకు)లు ఒకరిని మించి ఇంకొకరు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి మేనిఫెస్టోలో ఆశలు రేపే హామీల జోరు కొనసాగుతుంది. మా పథకాలను మీరు కాపి కొట్టారని! కాదు మీరే కాపీ కొట్టారని మాటలజోరుతో వేడిని పెంచుతున్నారు. నేటి తాజా రాజకీయ పరిస్థితులు చూస్తుంటే ఈపార్టీ ఆపార్టీ అని తేడా లేకుండా పార్టీ (నాయకు)లు కప్పదాట్లను, జంప్ జిలానీలను ప్రోత్సహిస్తున్నారు. పార్టీ సిద్ధాంతాలు, వాగ్దానాలను, ఇచ్చిన మాటలను తుంగలో తొక్కేసి రాత్రికిరాత్రే పార్టీ (కండువా)లు మార్చేస్తున్నారు. పార్టీ ఫిరాయింపులను నిరోధించడానికి ఎన్నిచట్టాలు చేసినాలాభం లేకుండాపోతుంది. రాజకీయాల్లో నైతిక విలువలు కనుచూపుమేరలో కానరావడం లేదు. ప్రజాస్వామ్య విలువలు అడుగంటిపోతున్నాయి. సీటుకు నోటు, ఓటుకు నోటు, తాయిలాలు, ఉచితాల హామీలతో ఓటర్లను తమ ఖాతాలో వేసుకోవడానికి పడరానిపాట్లు పడుతున్నారు. మీరు చేసింది శూన్యం! కాదు మీరేం చేశారని విమర్శలు, ప్రతి విమర్శలతో వారిని బంగాళాఖాతంలో కలపండి అంటే? కాదు వారిని పాతాళంలోకి నెట్టేయండనే మాటలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. ప్రజల భావోద్వేగాలను రెచ్చగొడుతూ ఓట్లు రాబట్టుకునే ప్రయత్నాల్లో అన్నిపార్టీలు 'ఆ తాను ముక్కలే' అన్నట్లు పోటీ పడుతున్నాయి. ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ పార్టీ (నాయకు)లు సభలు, సమావేశాలతో దూకుడుగా ప్రచార వేగాన్ని పెంచుకుంటూ దూసుకుపోతున్నారు. ఎవరిని నమ్మాలో తెలియక ప్రజలను కన్ఫ్యూజన్లోకి నెట్టేసే మైండ్ గేమ్ (మానసిక క్రీడ) మొదలైంది. అన్నిపార్టీల నాయకులు 'ఓటు బలమైన ఆయుధం' మీ స్థితిగతులను రాష్ట్ర, దేశ పరిస్థితులను మార్చే ఓటును ఆగం కాకుండా ఆలోచించి, మీకు మేలు చేసేవారికి ఓటు వేయండి అనే ఓటు నీతులు మొదలుపెట్టారు. ఎవరిని నమ్మాలో! ఎవరిని నమ్మకూడదో అర్థంకాని అయోమయ స్థితిని సృష్టిస్తున్నారు నాయకులు, పార్టీలు. 'ప్రజల నమ్మకం అమ్ముడైపోవడంతో' మీ కోసమే పార్టీలు ఫిరాయిస్తున్నామని అభివృద్ధి బోధనలతో ప్రజలను నమ్మబలికే ప్రయత్నం చేస్తున్నారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన నాటి నుండి ప్రజాపాలకులను నమ్మి జాతి పురోభివృద్ధి కోసం నమ్మకం పునాదుల మీద పార్టీ నాయకులకు ఓట్లు వేస్తూనే ఉన్నారు. ఓట్లు పడి అధికారం చేతికి వచ్చాక హామీలు, మేనిఫెస్టోలు అమలు చేయని ఫలితంగానే దేశంలో, రాష్ట్రాల్లో ఆర్థిక, సామాజిక, రాజకీయ స్వేచ్ఛలో అసమానతల అగాధం పెరిగిపోతుంది. దేశ సంపద గుప్పెడు మంది చేతుల్లో ఉండిపోయింది. ప్రతిసారి ఎన్నికల ముందు ఇదే తంతు కొనసాగుతుంది. ఆ తర్వాత 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్నట్లుగా ప్రజానీకం పరిస్థితులున్నాయి. మన రాష్ట్రంలో ఎన్నికలవేళ ప్రజల నాడీని అంచనా వేయడం పేరుతో పోల్ సర్వే సంస్థలు హడావుడి చేస్తున్నాయి. ఇలా ఎన్నికల ముందు నుండే వందలాది సర్వే సంస్థలు ఫీల్డ్ స్టడీ మొదలెట్టాయి. ఈఎన్నికల్లో విజయ అవకాశాలు ఎలా? ఏ మేరకు ఉన్నాయని అన్ని పార్టీలు సొంత సర్వే సంస్థలచే సర్వే చేయించుకుంటున్నాయి. వాటి ఆధారంగానే వ్యూహాలు రచించాయి. వివిధ టెలివిజన్ ఛానల్స్, వార్తాపత్రికలు సొంతంగా లేదా సర్వే సంస్థల ద్వారా చేయిస్తున్నాయి. వీటిని ఒపీనియన్ పోల్స్ అంటారు. వీటి ఆధారంగా చర్చాగోష్టులను నిర్వహిస్తున్నారు. వీటిలో వైరివర్గాలు గొడవలు పడుతున్నతీరును చూస్తున్నాం. ఈ సంస్థలే పోలింగ్ ముగిసిన తర్వాత ఎగ్జిట్ పోల్స్ నిర్వహిస్తాయి. ఏపార్టీకి



ఎంత శాతం ఓట్లో, ఎన్ని సీట్లో జోస్యం చెప్తాయి. వాస్తవానికి ఈ సర్వేల విశ్వసనీయతలో అనుమానాలున్నాయి. ఖచ్చితమైన అంచనాలు నిరూపించబడలేదు. ఒపీనియన్, ఎగ్జిట్‌పోల్స్ సర్వే అంచనాలకు వాస్తవ ఫలితాలకు మధ్య తేడాలే కనిపించాయి. కొన్నిసార్లు అయితే చాలా భిన్నంగా కూడా వచ్చాయి. ఇలాంటి వేళ కనీసం తప్పుడు అంచనాలను ప్రజలపై రుద్దినందుకుగాను క్షమాపణకూడా కోరలేదు. కొన్నిదేశాల్లో శాస్త్రీయ పద్ధతుల్లో సర్వేలు నిర్వహిస్తున్నారు. అలానే చేస్తున్నట్లు సర్వేసు సంస్థలు చెప్పినప్పటికీ మనదేశంలో అనేక వైవిధ్యాలు, వైరుధ్యాలు, భిన్నత్వంలో ఏకత్వం, జీవనశైలిలో, ఆహార అలవాట్లలో, భాష, అవసరాలు, అనేక సమస్యల వంటివి ప్రతి 60నుంచి 70 కిలోమీటర్ల దూరానికి మారుతుంటాయి. ఇలాంటి స్థితిలో కొన్ని నియోజకవర్గాల్లోనో, కొద్దిమంది అభిప్రాయాలను సేకరించి ఓ నిర్ధారణకు రావడంచాలా కష్టం. అందువల్లే ఖచ్చితత్వం లోపిస్తుంది. ఈ విషయం సర్వే సంస్థలకు తెలిసినా ఒప్పుకోరు. దీని వెనుక అనేక అపోహలు, ఆర్థిక లావాదేవీలు ఉంటున్నాయని తెలుస్తుంది. ఈ సంస్థలను ఎన్నికల సర్వేలపేరిట ప్రజలను నమ్మించేందుకే పార్టీలు, నాయకులు ఉపయోగించుకుంటున్నాయన్న అనుమానాలు సందేహాలు ఉన్నాయి. పార్టీలు ప్రజల్లో ఈ సర్వేల కన్ఫ్యూజన్ సృష్టిస్తున్నారు. వీటి మెథడాలజీ, శాస్త్రీయతపై సందేహాలున్నాయి. షెడ్యూల్ విడుదల అయ్యేంత వరకే ఈ సర్వేలు హల్చల్ చేస్తాయి. ఆ తర్వాత నిషేధించబడతాయి. ఆ తర్వాత ఎన్నికల అనంతరం ఫలితాలకు ముందు ఎగ్జిట్‌పోల్స్ ప్రకటిస్తారు. వాటిలోనూ అంచనాలు తారుమారే అవుతున్నాయి. ఇదిలా ఉంటే ఆధునిక టెక్నాలజీ కాలంలో సోషల్‌మీడియా వేదికగా ప్రచారం జోరందుకుంటున్నది. దేశంలోనే ఎక్కువ మొబైల్ ఫోన్లు వినియోగించే రాష్ట్రాల్లో తెలంగాణ 9వస్థానంలో ఉంది. అందుకే రాజకీయ ప్రచారంలో సామాజిక మాధ్యమాల పాత్ర కీలకంగా మారింది. అన్ని పార్టీలు సోషల్ మీడియా విభాగాలను ఏర్పాటు చేసుకోగా, ఇప్పుడు వార్ రూమ్లను రంగంలోకి దింపాయి. ఓటర్ నాడీని పట్టుకొని వారి మనసును సాంకేతిక తంత్రంతో మార్చడమే వాటి పని. తమ అభ్యర్థుల గెలుపుతో పాటే, ప్రత్యర్థి స్థైర్యాన్ని దెబ్బతీయడమేవాటి లక్ష్యం. ఆ మేరకు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. రాష్ట్రంలో ఎన్నికల ప్రచారాన్ని ఓటర్ల చెంతకు తీసుకెళ్లడం వార్ రూమ్ల ఏర్పాటు లక్ష్యం. అన్నిపార్టీ భావజాలాలను, ప్రత్యర్థి బలహీనతలను ప్రజల మనసుల్లోకి చొప్పించే వ్యూహాలను సిద్ధం చేస్తాయి. స్వల్ప నిడివితో ఉండే వీడియోలు, పంచులతో ఉండే చిత్రాలను సిద్ధం చేసి నిత్యం సామాజికమాధ్యమాల్లో వదులుతుంటాయి. ఈ వార్ రూమ్ బృందంలో 10 నుంచి 15 మంది సభ్యులు ఉంటారు. ఈఒప్పందం ప్యాకేజీ కోట్లలోనే ఉంటుందనితెలుస్తోంది. ప్రజల్లో నానుతున్న అంశమే వారు రూమ్‌ల ప్రధాన ఆయుధం. ఎక్కడైనా ఒక నాయకుడికి సంబంధించిన లోపం వెలుగు చూస్తే సినిమాల్లో దానికి సంబంధించిన సన్నివేశాలు వ్యంగ్యమైన వ్యాఖ్యలు జతచేసి దృశ్యం ఇవ్వడం, అలాంటి వాటిని స్మార్ట్‌ఫోన్లు వినియోగించి ఓటర్లకు అనుసంధానం చేయడం వీరి ప్రధాన విధుల్లో ఒకటి. సామాజిక మాధ్యమ బృందాలు ఏర్పాటుచేసి వార్‌రూంలో రూపొందించే అంశాలు వాట్సాప్, ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌లలో పోస్టు చేస్తుంటారు. ఇలా వార్ రూమ్లో పార్టీల బలాలు, లోపాలను అస్త్రాలుగా ఉపయోగించి ప్రచారానికి తెరచాటు యుద్ధం కొనసాగిస్తున్నారు. ఇలాఎన్నికల గోదాలో ప్రజలను ప్రసన్నం చేసుకోవడానికి రాజకీయపార్టీలు, భావోద్వేగప్రసంగాలు, విమర్శలు, రెచ్చగొట్టే మాటలతో ప్రజలను ప్రభావితం చేయడం జరుగుతుంది. మరోవైపు ఒపీనియన్, ఎగ్జిట్ పోల్స్ సామాజిక మాధ్యమాల ప్రచారంతో హాల్చల్ చేస్తూ ప్రజలను కన్ఫ్యూజన్లో పడేస్తున్నారు. వీరు ఓట్లను పొందడం కోసం పడరాని పాట్లతో తిమ్మిని బమ్మిని చేస్తున్నారు. ఇలాంటివేళ ప్రజలు ఎవరిని నమ్మాలి! ఎవరిని నమ్మకూడదు? ఓటరు నమ్మకం అమ్మకవుతుందని, అభాసుపాలవుతుందనే ఆవేదన చెందుతున్నారు. మేనిఫెస్టోలు, హామీలు, నేతల ప్రమాణాలు నెరవేర్చకపోవడంతో ఆచరణలేని హామీలుగా మిగిలాయని రూఢీ అయిందంటున్నారు. ఇప్పటికైనా పార్టీ(నాయకు)లు ప్రజల ఆకాంక్షలమేరకు పాలిస్తామని, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం నేతల స్వార్థంకోసం కాదు. ప్రజల సమ్మిళిత అభివృద్ధి కోసమేనని గ్రహించి నడుచుకోవాలి. చేసిన ప్రమాణాలకు కట్టుబడి ఉండాలి. రాజకీయాల్లో నైతిక విలువలు నిలబెట్టుకోవాలి. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయరాదు. ప్రజల పవిత్రమైన ఓటును అంగడి సరుకు చేయబోమనే హామీ ఇవ్వాలి. ప్రశ్నించే స్వేచ్ఛను పరిరక్షిస్తామని, ఆచరణాత్మక హామీలతోఓటర్లను ప్రసన్నం చేసుకోండి. శంకించవలసింది ఓటర్లను కాదు. ముమ్మాటికి రాజకీయ పార్టీలనే. ఆత్మవిమర్శ చేసుకొని చిత్తశుద్ధితో జాతి సంపదను పౌరులకు సమంగా పంచుతామని, పౌరస్వేచ్ఛను కాపాడుతామని ఓట్లను వినమ్రంగా అర్థించండి. ప్రజాచైతన్యానికి పరీక్షాకాలమే. అయినాతగ్గేదేలేదంటూ, ఓటర్ల సమస్యలు పరిష్కారం చేసే వారికి స్వేచ్ఛగా ఓటేయండి. ఇదిఓటరు చైతన్యమని నిరూపించండి. ●

# పర్యావరణ పరిరక్షణలో మహిళల పాత్ర

డాక్టర్ పి.ఎస్.చారి

పర్యావరణ నిర్వహణలో మహిళలు కీలక పాత్ర పోషిస్తారు. 2022లో ప్రపంచంలోని స్త్రీ జనాభా 49.7 శాతం. ప్రపంచ బ్యాంక్ అభివృద్ధి సూచికల సేకరణ ప్రకారం భారతదేశంలో 2022లో స్త్రీలు 48.41 శాతంగా నివేదించారు. ప్రకృతి రక్షణ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, వ్యవసాయ భూములను నిర్వహించడం, పర్యావరణ భవిష్యత్తును సంరక్షించడం వంటి వాటికి ఎక్కువప్రాధాన్యత ఇస్తారు. పర్యావరణంలో మహిళలకు వాటా ఉందని పునరావృతమయ్యే అధ్యయనాలు చూపిస్తున్నాయి. ఈ వాటా వారు సహజ వనరులపై శ్రద్ధ వహించే స్థాయిలో ప్రతిబింబిస్తుంది. అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో మహిళలు తరచుగా ఈ వనరులకు ప్రధాన సంరక్షకులుగా ఉంటారు. వారు తమ దైనందిన జీవితంలో ఈ వనరులను రక్షించుకుంటారు. వ్యవసాయ భూములను సాగు చేస్తారు. కుటుంబ సమాజ స్థాయిల్లో కూడా సహజ వనరులను నిర్వహించడంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కమ్యూనిటీలో మహిళలు నీరు, ఇంధనం, ఆహారం కోసం వనరులు, అలాగే అడవులు వ్యవసాయ భూభాగాలను నిర్వహిస్తారు. మొక్కలు నాటడం, కలుపు తీయడం, పంట కోయడం వంటివి స్త్రీలు చేస్తూ జీవవైవిధ్యాన్ని కాపాడుతున్నారు. అటవీ నిర్మూలనకు వ్యతిరేకంగా, నీటి సంరక్షణలో భారతదేశంలోని మహిళలు ఎక్కువగా కనిపిస్తారు. బీజింగ్ చర్యల వేదిక స్థిరమైన పర్యావరణపరంగా మంచి వినియోగం, ఉత్పత్తి విధానాల అభివృద్ధిలో మహిళలు పోషించే ముఖ్యమైన పాత్రను గుర్తించింది. సహజ వనరుల నిర్వహణకు సంబంధించిన విధానాలు, అంతర్జాతీయ సదస్సుల్లో మహిళలు అన్ని స్థాయిల్లో పర్యావరణ నిర్ణయాధికారంలో పాల్గొనవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. సహజ వనరులు ప్రజల మనుగడ హక్కులపై సంఘర్షణల నుండి ఉద్భవిస్తున్న పర్యావరణ ఉద్యమాలు భారత ఉపఖండం వంటి ప్రాంతాలలో విస్తరిస్తున్నాయి. ఇక్కడ చాలా సహజ వనరులు ఇప్పటికే చాలా మంది ప్రజల ప్రాథమిక మనుగడ అవసరాలను తీర్చడానికి ఉపయోగించబడుతున్నాయి. పెరుగుతున్న పర్యావరణ అస్థిరత వాతావరణ మార్పుతో ముడిపడిఉంది. గత కొన్ని సంవత్సరాలలో పరిశోధకులు స్త్రీలు, పురుషులపై ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని డాక్యుమెంట్ చేయడం ప్రారంభించారు. ఉదాహరణకు ప్రకృతి విపత్తు సమయంలో స్త్రీల ఆర్థిక అభద్రత పురుషుల కంటే ఎక్కువగా పెరుగుతుంది. ఉపశమనం పునర్నిర్మాణ పనులతో వ్యవహరించేటప్పుడు మహిళలు తరచుగా లింగ, నిర్దిష్ట అడ్డంకులను ఎదుర్కొంటారు. స్త్రీల పనిభారం పురుషుల కంటే ఎక్కువగా పెరుగుతుంది. స్త్రీలు పురుషుల కంటే ఆర్థికనష్టాల నుండి చాలా నెమ్మదిగా కోలుకుంటారు. ఎందుకంటే వారి సామాజిక ఆర్థిక స్థితి తరచుగా విపత్తుల సమయంలో మరింత హాని కలిగిస్తుంది. అన్నిరంగాల్లో మహిళలు పాత్ర పోషించాలంటే కొన్ని చర్యలు చేపట్టాలి. వనరుల పరిరక్షణలో మహిళల పాత్రలను అర్థం చేసుకోవడం, మద్దతు ఇవ్వడం, విపత్తులలో మహిళల పనిని కనిపించేలా చేయడం, మహిళలపై హింసను తగ్గించడం, రాజకీయ భాగస్వామ్యం పెంచడం వంటి చర్యలు చేపట్టాలి. ●

# అమాయకులే సర్వత్రా సమిధలా?

బి.లలితానంద ప్రసాద్

సత్యమే ఏ యుద్ధంలోనైనా తొలి బలిపశువు. ప్రతిదాడిలో కారణం స్పష్టం. గతం, చరిత్ర లేకుండా వర్తమానం ఉండదు. దాడికి కూడా కారణాలుంటాయి. అవి కొందరికి అవసరం లేదు. రెండింటిలో ఏదో ఒకపక్షం వహించి సత్యాన్ని సమాధి చేయడం సర్వసాధారణమైంది. ఇది ఈ యుద్ధం, దాడులకు సంబంధించి మాత్రమేకాదు. అది అన్ని ద్వంద్వాలు అతివాద, మితవాద, స్వేచ్ఛ సంప్రదాయ, సామ్యవాద, పెట్టుబడి లాంటివి ఏవైనా ఏదో ఒకపక్షం వహించడం మేధావులతో సహా విశ్వవ్యాప్తంగా పరిపాటి అయింది. వీటి కారణంగా సత్యం అనేది ఏదో రూపంలో ఏకపక్షంగా బహిర్గతమవుతుంది. ఉద్రిక్త సమయాల్లో అసలు వాస్తవాలు వెల్లడికావు. ఎవరి కారణాలతో వారు వక్రీకరిస్తూ ఉంటారు. విపరీత అర్థాలు, అపార్థాలు వెలికి తీస్తారు. అవతలి వారిపై విషం వెళ్లగక్కుతూ ఉంటారు. తమతమ పాక్షికతను నిస్సంకోచంగా ప్రదర్శిస్తుంటారు. మనం నిత్యం చూసే, వినే, చదివే ఈ పరంపరలో అనేకాల్లో అవసరాల్ని వదిలి అనవసరాలకు ప్రాధాన్యత పెరుగుతుంది. ఈ నేపథ్యంలో వీటి కారణంగా ఆయా ప్రాంతాలతోపాటు ప్రపంచవ్యాప్తంగా అనేక రూపాలు ఇక్కట్లపాలు అవుతున్నారు. అమాయకులు అనేకులు. వారి నిరంతర ఇక్కట్లు నేతలు ఎవరికి పట్టవు. పట్టించుకోరు. ఇది మరింత వాస్తవం ప్రస్తుతం యుద్ధం జరుగుతున్న ప్రాంతాలలో. ఇటు హమాస్ దాడి, అటు ఇజ్రాయిల్ పై దాడుల్లో అటు పాలకులు, ఇటు టెర్రరిస్టుల దురాగతాల కారణంగా ఆయా ప్రాంతాల్లో అమాయక ప్రజలు అందునా బాలలు, వృద్ధులు, అనారోగ్యపీడితులు, దివ్యాంగులు, స్త్రీలు, అట్టడుగు ప్రజలు లాంటి ఎందరెందరో ఎన్నెన్నో కష్టాల పాలవుతున్నారు. ప్రతిక్షణం అనంత ఆపదలను ఎదుర్కొంటున్నారు. ఎందరెందరో అమాయకులు విలువైన ప్రాణాలు నిష్కారణంగా కోల్పోతున్నారు. ఎవరో కొందరి ముష్కరత్వానికి ఈ సామాన్యులు ఎప్పటికి కోలుకోలేనంతగా దురవస్థల పాలవుతున్నారు. వారి గర్భశోకాన్ని, కుటుంబ విలాపాలను ఎవరు ఆపగలరు? ఆ కొరతను ఎవరు తీర్చగలరు? ఇప్పటి గాజాపై ఇజ్రాయిల్ దాడిలో మృతులలో బాలలే మూడోవంతుకుపైగా ఉండడం వారి భవిష్యత్తు బుగ్గిపాలు కావటమే. ఇప్పటికే మృతుల సంఖ్య మూడువేలకుపైగా ఉంది. రోజురోజుకు పెరుగుతుంది. ఇది గతంలో అన్ని దాడుల మరణాలు అన్నింటిని కలిపిన దానికన్నా మించినది. ఇది అక్కడ అప్పటి ఆందోళనకర పరిస్థితికి అద్దంపడుతుంది. గాజాలో నిత్యం వంద మందిపైగా చనిపోతున్నారు. ప్రతి పది నిమిషాలకు ఒకరు మృతి. అక్కడ 23 లక్షల ప్రజల్లో దాదాపు సగం మంది 18 సంవత్సరాలోపువారే. ఇప్పుడు దాకా గాజాలో 3400 మందిపైగా చనిపోయారు. వీరిలో వెయ్యి మందిపైగా పిల్లలు ఉన్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరు బాలలే. గత యుద్ధాలలో మృతిచెందిన మైనర్లు 2008-09లో 341, 2012లో 35, 2014లో 532, 2021లో 66, కాగా 2023లో ఇప్పటికీ వెయ్యికిపైగా. ఈ అంకెలు గతంలోని, వర్తమానంలోనూ గల తీవ్ర మారణహోమానికి అద్దంపడుతున్నాయి. గాజాలోఅచ్చంగా నరమేధమే సాగుతుందని డిఫెన్స్ ఫర్ చిల్డ్రన్ ఇంటర్నేషనల్ (డిసిఐపి) పాలస్తీనా అధికార ప్రతినిధి వ్యాఖ్యానించారు. గాజాతో పోల్చితే ఇజ్రాయెల్లో ప్రాణనష్టం తక్కువ. అక్కడ హమాస్ దాడుల్లో 1400 మంది మృతిచెందగా వీరిలో 14 మంది బాలలు ఉన్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ పరస్పర అమానుష దాడులు అక్కడ ప్రతిచోట ప్రజానీకంలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా గాజాలో ఆస్పత్రులు అన్ని క్షతగాత్రులతో నిండిపోతున్నాయి. వారికి వైద్య సేవలు నిలిచిపోవడంతో అక్కడ అంతా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. క్షణక్షణం ఆందోళనలతో గడుపుతున్నట్లు వార్తలు రావడం ఎంతైనా విచారకరం. గాజాను ఇజ్రాయిల్ దిగ్బంధించింది. ఆహారం నీటి సరఫరాల పునరుద్ధరించినట్లు చెబుతున్నా అవి చాలా మందికి అందడం లేదు. తగినంత ఆహారం, నీరు లేక గాజాలో పిల్లలు డిహైడ్రేషన్‌కు గురవుతున్నారు. అనారోగ్యంపాలవుతున్నారు. పారిశుధ్య వసతులు లేకపోవడంతో డయేరియా వంటి వ్యాధులు ప్రబలుతున్నాయి అని పేర్కొంటున్నారు. యుద్ధకాలంలో అమాయక బాలల్లో మానసిక వ్యాధులు తలెత్తుతున్నాయి అని స్థానిక అధికారులు చెప్తున్నారు. అకారణంగా భయపడటం, రోధించడం లాంటివి చేస్తున్నారని తెలియచేశారు. రణక్షేత్రంలో దాడులు, ప్రతిదాడులు చూస్తూ పెరిగిన పిల్లల్లో హింసాత్మక ధోరణి పెరుగుతుందని, భవిష్యత్తులో వారు అసాంఘిక శక్తులుగా మారే ప్రమాదం ఉందని మానసిక శాస్త్ర నిపుణులు అంటున్నారు. యుద్ధాల సమయంలో బాలలకు హక్కులుంటాయి. వారి ప్రాణాలు కాపాడవలసిన బాధ్యత ఇరు పక్షాలకు ఉంటుంది. చిన్నారుల ప్రాణాలను రక్షించాలంటూ 1949లో జెనీవాలో తీర్మానం చేశారు. ఈ తీర్మానాన్ని 1951లో ఇజ్రాయిల్ ఆమోదించింది. కానీ దీన్ని పాటిస్తున్న జాడలు ఎక్కడా కనిపించడంలేదు. అయినా అంతర్జాతీయసంస్థలు, మేధావులు ఎవరుపెదవి విప్పరు. నోరుతెరవరు. మాట పెగలనివ్వరు. ఏ అదృశ్యశక్తులు వీరిని నడిపిస్తుంటాయో వారికే తెలియాలి. విశ్వవ్యాప్తంగా ఎక్కడ ఏయుద్ధం జరిగినా ఎవరు ఎవరిపై దాడులు జరిపినా ఆ ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఏదోరీతిలో అన్నిచోట్ల చూపుతుంది. ఇందుకు పరస్పర అవసరాల, ఆధార అనుసంధానం ముఖ్య కారణం. ఉక్రెయిన్, రష్యాల మధ్య 19 నెలలుగా కొనసాగుతూనే ఉంది యుద్ధం. అక్కడ నుండి ఇతర దేశాలకు అందవలసిన ఆహార పదార్థాలు, ఎరువులు, విత్తనాలు, మందులు, ఖనిజాలు లాంటివి అనేకం నిలిచిపోయాయి. లేక సరఫరా అడ్డంకులతో ఇప్పటికీ ఆటంకాలను ఎదుర్కొంటున్నాయి. అదే పరిస్థితి ఇప్పుడు ఈ మధ్యప్రాచ్యంలోని ఉద్రిక్తత వలన మరిన్ని దేశాలకు వ్యాప్తి చెందుతుంది. వీటికి ముగింపు ఎప్పుడో తెలియకున్నది. ఆ సరుకులు, వస్తువులు, ఆహార పదార్థాలు మందులు లాంటివి అనేకం కొరవడడంతో ఆయా దేశాల్లోని సామాన్యపౌరులు ఎంతటి విపత్కర దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు అనేది అంచనాలకు అందదు. అక్కడి సామాన్యుల అగచాట్లు ఎవరికి పట్టవు. వీటి కారకులకు అసలే అక్కరలేదు. ఇదిఇలా వుంటే అమెరికా కాంగ్రెస్ ఈ రెండు యుద్ధాలకు వారు మద్దతిస్తున్న ఇజ్రాయిల్, ఉక్రెయిన్లకు మరో 106 బిలియన్ డాలర్ల సహాయం అందించేందుకు ప్రతిపాదిస్తుంది. దీనికి వారి కారణాలు వారికున్నాయి. ముఖ్యంగా తిరిగి ఆయుధాల సరఫరా రూపంలోస్వదేశంలో వాటి తయారీదారులకి మొత్తంచేరుతుంది. ఈ ఆయా తయారీదారులకు ప్రపంచ శాంతి గిట్టదు. కాంతికోరుకోరు. ఏదో రూపంలో ఎక్కడో చోట ఎల్లప్పుడూ చిచ్చురగులుతూనే ఉండాలి. మారణహోమం జరుగుతుండాలి. వారి పబ్బంగడుస్తూ ఉండాలి. మానవాళి ఏమైపోయినా పర్వాలేదు. వారి లాభాలు వారికి కావాలి. అందుకు ఎల్లవేళలా ప్రోత్సాహం ఇచ్చే ప్రభుత్వాలు, పాలకులు, మేధావులు ఉంటూనే ఉంటారు. భౌగోళిక రాజకీయం, భౌగోళిక ఆర్థికం, మిత్ర దేశాలు, స్నేహ పక్షాలు, కూటముల పేరుతో ఎక్కడికక్కడ ప్రజల్ని చీల్చి సామాన్యుల బతుకు బాటలు బీటలువారిస్తే వారంతాఏమైపోవాలి? ఎన్నాళ్లీలా సర్వత్ర అమాయ కులే సమిధలు అవ్వాలా? పైన ఆకాశం కింద భూమి మధ్య అంతాస్వదేశమే. అందులో నివసించే వారంతా స్వదేశీయులే. ఈ నరమేధానికి ముగింపు పలికేనా! సత్యమేవ జయతే గగన కుసుమం కారాదని కోరుకుందాం. ●

# 'జగనన్నకు చెబుదాం ' నిర్వహించిన ఎస్పీ




నరసరావుపేట, అకో్టబర్ 30 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఫిర్యాదుదారులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రెంటచింతలకు చెందిన మహిళ ఆస్థి కోసం తన కుమారుడు వేధిస్తున్నాడని ఫిర్యాదు చేశారు. గ్రంథసిరి గ్రామానికి చెందిన వృద్ధులు తన కుమార్తె ఇంటిని ఆక్రమించుకొని తనను గెంటివేసేందుకు ప్రయత్నిస్తుందని తెలిపారు. నర్సంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న వృద్ధురాలు మాట్లాడుతూ తన భర్త చనిపోగా వృద్ధాశ్రమంలో ఉంటున్నానని, కుమారులు తన ఆస్తిని కాజేసి బయటకు గెంటివేశారని ఫిర్యాదు చేశారు. సత్తెనపల్లి పట్టణానికి చెందిన మహిళా టీచర్ మాట్లాడుతూ రూ.35 లక్షలను చిలకలూరిపేట పట్టణానికి చెందిన వ్యక్తికి అప్పుగా ఇవ్వగా తిరిగి చెల్లించడం లేదన్నారు. దీనిపై ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి స్పందిస్తూ స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో డిఎస్పీలు కె.వి.మహేష్, పి.ఆదినారాయణ, యు.రవిచంద్ర, సి.ఐ.లు, ఎస్.ఐ.లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని కలెక్టర్‌కు టిడిపి వినతి

నరసరావుపేట, అకో్టబర్ 30 ప్రభాతవార్త : ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు సోమవారం విజ్ఞప్తి చేశారు.



ఈ మేరకు స్పందన కార్యక్రమంలో ఆయన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలని తెలియజేశారు. స్థానిక అధికారపార్టీ నాయకులు నియోజకవర్గంలో ఎక్కడికక్కడ భూములను ఆక్రమించుకుంటున్నారని తెలిపారు. దీంతో ప్రజా ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. పట్టణంలోని 5వ వార్డులో నాలుగున్నర ఎకరాలకు పైగా కబ్జా చేశారని తెలిపారు. వల్లపు చెరువు, ఉప్పలపాడు తదితర ప్రాంతాలలోనూ ఇదే విధమైన ఆక్రమణలు జరిగాయన్నారు. అయితే అధికారులు ఈ ఆక్రమణలపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. తమతో పాటు బాధితులు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదన్నారు. ప్రజలతో పాటు ఆస్తులకు భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబు వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

# పార్టీ నాయకుల కుటుంబాలకు ఎమ్మెల్యే గోపిరెడ్డి పరామర్శ



నరసరావుపేట, అకో్టబర్ 30 ప్రభాతవార్త : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబసభ్యులను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. రొంపిచర్ల మండలంలోని కర్లకుంట గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. గ్రామంలో కొండయ్య మృతిచెందగా ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఎమ్మెల్యే తెలియజేశారు. పార్టీ వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. అదే విధంగా గ్రామంలోని పార్టీ నాయకులు పలు అంశాలను ఎమ్మెల్యే గోపిరెడ్డికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులతో పాటు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, గ్రామ పెద్దలు ఉన్నారు.



# 'టిడిపి అబద్ధపు ప్రచారాలు'

నరసరావుపేట, అకో్టబర్ 30 ప్రభాతవార్త : మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామంలో తెలుగుదేశంలోకి వంద కుటుంబాలు చేరినట్లు ప్రచారం చేయడం హాస్యాస్పదంగా ఉందని ఆ గ్రామ సర్పంచ్ మేకల మురళీమోహన్‌రావు, ఉప సర్పంచ్ నరసింహారావులు అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో సోమవారం వారు మాట్లాడారు. గ్రామంలో టిడిపి నిర్వహించిన కళ్ళకు గంతలు అనే కార్యక్రమంలో ఆ పార్టీలో వంద కుటుంబాలు చేరినట్లు నాయకులు ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. తెలుగుదేశం నాయకుల వైఖరి చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. గతంలో టిడిపి సానుభూతిపరులుగా ఉన్న నాలుగు కుటుంబాల వారు కొత్తగా తెలుగుదేశంలో చేరినట్లు మాట్లాడటం మరింత విడ్డూరంగా ఉందన్నారు. అబద్దాలతో ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ఇప్పటికైనా మానుకోవాలన్నారు. అబద్ధపు ప్రకటనలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ మేకల మురళీమోహన్‌రావు, ఉప సర్పంచ్ నరసింహారావులు తెలియజేశారు.

# ఈశ్వర్ కళాశాల అధ్యాపకునికి డాక్టరేట్

నరసరావుపేట, అకో్టబర్ 30 ప్రభాతవార్త : ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన అధ్యాపకులు డాక్టర్ కొల్లూరు అశోక్‌కు డాక్టరేట్ లభించింది. డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆయన ప్రత్యేక పరిశోధన చేసి డాక్టరేట్ డిగ్రీని పొందారు. ఈ సందర్భంగా కళాశాలలో డాక్టర్ అశోక్‌ను ఘనంగా సత్కరించారు. ఛైర్మన్ షేక్.మీరావలి మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో ఆయన అనేక పరిశోధనా పత్రాలను సమర్పించారని తెలిపారు. కార్యదర్శి షేక్.కరీమ్ , డైరెక్టర్ షరీఫ్, సన్మాన గ్రహీత డాక్టర్ కె.అశోక్, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా స్థాయి సైన్స్ నాటిక పోటీలు

నరసరావుపేట, అకో్టబర్ 30 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా స్థాయి సైన్స్ నాటిక పోటీలు పల్నాడు కళాక్షేత్రం నందు జిల్లా స్థాయి సైన్స్ నాటిక పోటీలు నిర్వహిస్తున్నట్లు సైన్స్ కోఆర్డినేటర్ ఏప మధుకుమార్ సోమవారం తెలియజేశారు. నవంబర్ 4వతేదీ శనివారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్ ఆదేశాల మేరకు నాటిక పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో రెండు టీములను దక్షిణ భారతదేశ స్థాయి సైన్స్ నాటికలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. 10వతేదీన జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ పల్నాడు జిల్లా స్థాయి పోటీలు మున్సిపల్ బాలుర పాఠశాల నందు జరుగుతాయని ఈ సందర్భంగా సైన్స్ కోఆర్డినేటర్ ఏప మధుకుమార్ తెలియజేశారు. 6-10వ తరగతి విద్యార్థులు పోటీలలో పాల్గొనవచ్చని తెలియజేశారు.

# మినీ ట్రక్ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం



నరసరావుపేట, అకో్టబర్ 30 ప్రభాతవార్త : మినీ ట్రక్ ఓనర్స్ అండ్ వర్కర్స్ టౌన్ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. రాష్ట్ర నాయకులు షేక్.మౌలాలి, జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాసరెడ్డి ప్రోత్సాహంతో ఈ కమిటీని వేసినట్లు నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు షేక్.ఆసిఫ్‌బాషా ఆదేశాల మేరకు పట్టణ కమిటీ అధ్యక్షులుగా సయ్యద్ మసూద్, ఉపాధ్యక్షులు సయ్యద్ అమీర్‌వలి, మొగిలి కోటేశ్వరరావు, సూర్యం లక్ష్మీనారాయణ, గంగిబోయిన పోతురాజు, షేక్.వలి, పి.శ్రీనివాసరావులు ఎంపికయ్యారు. పట్టణ కార్యదర్శిగా వెంకటరత్నకుమార్, జాయింట్ సెక్రటరీగా షేక్.కరిముల్లా, కోశాధికారిగా చింతా నాగరాజు, జాయింట్ ట్రెజరర్‌గా పోపూరి పిచ్చయ్య నియమితులయ్యారు. అదే విధంగా కమిటీ సభ్యులుగా మక్కెన గోపి, గార్లపాటి పూర్ణ, ఆర్.నాగరాజులు కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

# దగ్గుబాటి పురందేశ్వరిపై విజయసాయిరెడ్డి వ్యాఖ్యలకు ఖండన

చిలకలూరిపేట,అక్టోబర్30,ప్రభాతవార్త: బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరిపై వైసిసి రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి బాపట్ల విలేకరుల సమావేశంలో చేసిన అనుచిత వ్యాఖ్యలను చిలకలూరిపేట నియోజకవర్గ బిజెపి కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి సోమవారం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం అమ్మకాల విషయంలో పురంధేశ్వరి అడిగిన ప్రశ్నలకు సమాధానలు చెప్పలేక ఆమెపై విజయసాయిరెడ్డి తప్పుడు ఆరోపణలు చేశారని అన్నారు. ఈ రాష్ట్రంలో మద్యం కంపెనీ యజమానుల పేర్లు చెప్పమని మా నాయకురాలు పురంధేశ్వరి అడిగి వారం రోజులు అవుతున్నా సమాధానం చెప్పలేదన్నారు. మద్యం విషయంలో ఇప్పటికే మా నాయకురాలు కేంద్రాన్ని సిబిఐ విచారణ కోరిందని, అదే జరిగితే మద్యం కుంభకోణంలో జరిగిన అవినీతి బయటపడుతుందని అన్నారు.

# చంద్రబాబుపై వేసిన అవినీతి ముద్రను ఎవరూ నమ్మరు : ఎంఎస్ రాజు



యడ్లపాడు, అక్టోబర్ 30, ప్రభాతవార్త : రాజకీయంగా అనుభవం కలిగిన చంద్రబాబుపై వేసిన అవినీతి ముద్రను ఎవరూ నమ్మటం లేదని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం ఎస్ రాజు అన్నారు. మండల పరిధిలోని బోయపాలెం గ్రామం వద్ద ర్యాలీలో భాగంగా అయన పాత్రికేయుల సమావేశంలో ప్రసంగించారు. ఎంఎస్ రాజు అధ్వర్యంలో అనంతపురం నుంచి అమరావతి వరకు చేపట్టిన సైకిల్ యాత్ర నిర్వహించుతున్నామని తెలిపారు. మండల పరిధిలోని తిమ్మాపురం, యడ్లపాడు, వంకాయలపాడు, బోయపాలెం గ్రామల వద్ద చేరుకున్న సైకిల్ యాత్రకు తెదేపా నాయకులు స్వాగతం పలికారు. నాయకులు కామినేని సాయిబాబు, గోనుగుంట్ల రవికిరణ్, కాకుమాను చంటి, పిల్లి కోటి, ఇనగంటి జగదీష్ అయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# అమరావతి వార్త



# స్పందన ఫిర్యాదులను ప్రత్యేకశ్రద్ధతో పరిష్కరించాలి

గుంటూరు నగరపాలక సంస్థ,అక్టోబర్ 29,ప్రభాతవార్త : ప్రజల నుండి స్పందనలో అందే ఫిర్యాదులను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కారం చేయాలని నగర కమిషనర్ (ఇన్‌చార్జ్) పివికె భాస్కర్ తెలిపారు.సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో స్పందన జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్



భాస్కర్ ప్రజల నుండి అర్జీలు తీసుకొని అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి జగనన్నకు చెబుదాం,స్పందనకు అందే ఫిర్యాదులను బాధ్యతతో పరిష్కరించాలన్నారు.విభాగాల వారీగా జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారంపై ప్రత్యేక సిబ్బందిని కేటాయించుకోవాలని తెలిపారు.ఫిర్యాదుల పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియజేయా లన్నారు.సోమవారం నిర్వహించిన స్పందనలో 24ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 9,ఇంజనీరింగ్ విభాగం 7,రెవెన్యూ విభాగం 6, ప్రజారోగ్య విభాగం 2 ఫిర్యాదులు అందాయని,ఫిర్యాదులను నిర్ధేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అదనపు కమీషనర్ సిహెచ్ శ్రీనివాస్,డిప్యూటి కమీషనర్ బి.శ్రీనివాసరావు,సిటి ప్లానర్ ప్రదీప్‌కుమార్,ఏసిపిలు, ఈఈలు,ఎస్ఎస్‌లు,సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

# విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్



గుంటూరు,అక్టోబర్ 30,ప్రభాతవార్త : విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ అకో్టబర్ 5 నుండి నవంబర్ 23వ తేది వరకు "అవినీతికి నో చెప్పండి దేశానికి కట్టుబడి ఉండండి" అనే థీమ్‌తో నిర్వహించబడుతుంది.సర్దార్ వల్లభాయ్ పటేల్ అక్టోబర్ 31 జయంతిని పురస్కరించుకొని విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ పాటిస్తారు.సోమవారం ఉదయం 11లకు రైల్వే డివిజన్ కార్యాలయంలో డిఆర్ఎం రామకృష్ణ,అధికారులతో కలసి సమగ్రత ప్రతిజ్ఞ చేయించారు.

# కామర్స్ విభాగంలో జాతీయ సదస్సు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబర్ 30,ప్రభాతవార్త : వర్సిటీలోని కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో డిసెంబర్ 16,17తేదీల్లో జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్,విభాగాధిపతి డాక్టర్ బట్టు నాగరాజు తెలిపారు.ఈ మేరకు సదస్సు పోస్టర్‌ను శనివారం విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ విడుదల చేశారు.ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వాణిజ్యం మరియు



నిర్వహణలో ఉద్భవిస్తున్న సమస్యలు అంతర్జాతీయ పోటీ తత్వానికి గల సవాళ్ళు మరియు వ్యూహాలు"అనే అంశంపై అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు నాగరాజు పేర్కొన్నారు. సదస్సుకు విద్యావేత్తల నుంచి పారిశ్రామికవేత్తల నుండి పరిశోధకులు నుంచి పరిశోధన పత్రాలూ ఆహ్వానిస్తున్నామని సూచించారు.ఆసక్తి ఉన్న అభ్యర్థులు పరిశోధన పత్రాలను పంపాలని ఆయన పేర్కొన్నారు.ఆయా పత్రాలు నవంబర 25లోగా పంపించాలని సూచించారు.అలాగే రిజిస్ట్రేషన డిసెంబర్ 5వ తేది వరకు గడువు నిర్ణయించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంలో రెక్టార్ పి.వరప్రసాద్‌మూర్తి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ,ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.సిద్దయ్య,కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం అధ్యాపకులు డాక్టర్ ఎన్.రత్నకిషోర్,డాక్టర్ వి.విష్ణు,డాక్టర్ కె.సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

# నేడు ఆస్ట్రేలియా - ఇండియా సాంగత్యంపై ప్రత్యేక సమావేశం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబర్ 30,ప్రభాతవార్త : వర్సిటీలోని సెంటర్ ఫర్ ఆస్ట్రేలియన్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక సమావేశం జరుగుతుందని రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ తెలిపారు.ఈ సమావేశంలో ముఖ్యఅతిధిగా అస్ట్రేలియా కౌన్సిల్ జనరల్ శార కిర్లు ఆస్ట్రేలియా-ఇండియా సాంగత్యం పై ప్రసగించనున్నారు.ఉదయం 11గంటలకు డైక్‌మన్ ఆడిటోరియంలోని బాల మోహన్‌దాస్ సెమినార్ హాల్లో ఈ సమావేశం జరగనుందని రిజిస్ట్రార్ తెలిపారు.విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ చీఫ్ ప్యాట్రన్‌గా హాజరు కానున్నారని చెప్పారు.ప్రత్యేక అతిధులుగా రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాద్‌మూర్తి,యూనివర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ సిహెచ్ స్వరూపరాణి,ప్రొఫెసర్ కె.గంగాధరరావు,ప్రొఫెసర్ పి.సిద్దయ్య,ప్రొఫెసర్ ఈ.శ్రీనివాసరెడ్డి,ప్రొఫెసర్ పి.జాన్సన్,ప్రొఫెసర్ ఏ.ప్రమీలారాణి,ఇంటర్నేషనల్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.చెన్నారెడ్డి తదితరులు పాల్గొంటారని రిజిస్ట్రార్ కరుణ తెలిపారు.

# 'మెషిన్ లెర్నింగ్ అల్గోరిథమ్స్' ఆవిష్కరణ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబర్ 30,ప్రభాతవార్త : యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ కళాశాలకు సంబంధించిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో బోధనా సిబ్బందిగా పనిచేస్తున్న డాక్టర్ వసంత రుద్రమళ్ళ,డాక్టర్ నీలిమ గుంటుపల్లి రాసిన మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్స్ అండ్ అప్లికేషన్స్ పాఠ్య పుస్తకమును సోమవారం విసి ఆచార్య పట్టేటి రాజశేఖర్



ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెషిన్ లెర్నింగ్ అనేది ఆర్టిపిషియల్ ఇంటెలిజన్స్‌లోని ఒక ముఖ్య భాగమని,దీన్ని సెల్ఫ్ డ్రైవింగ్ కార్స్,మెడికల్ డయాగ్న స్టిక్స్, డ్రోన్స్,జిపిఎస్ వంటి వాటిలో ఉపయోగిస్తారని పేర్కొన్నారు.ఈ బుక్ ద్వారా మెషిన్ లెర్నింగ్ ఆల్గోరిథమ్స్ ను విశదీకరించామని రచయితలు తెలిపారు.దీనితోపాటు వారు రూపొందించిన నానో డ్రోన్స్ ఫర్ మాన్సూన్ ఫిషర్‌మెన్ రెస్క్యూ డిసైన్‌కు గ్రాంట్ అయిన యూకే పేటెంట్ సర్టిఫికెట్లను అందుకున్నారు.కార్యక్రమానికి సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్,కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఆచార్య కె.గంగాధర్‌రావు,దూరవిద్య కేంద్రం డైరెక్టర్,నూటా ప్రెసిడెంట్ డాక్టర్ బి.నాగరాజు,డాక్టర్ బి.బసవేశ్వరరావు,డాక్టర్ కె.లావణ్య,డాక్టర్ యు.సూర్య కామేశ్వరి,ఎ.పుష్పలత,తదితరులు పుస్తక రచయితలను అభినందించారు.

# రైలు ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి : భారాస నేత తోట



గుంటూరు,అక్టోబర్ 30,ప్రభాతవార్త : విజయనగరం జిల్లాలోని కంటకాపల్లి ఆలమండ సమీపంలో రైలు ప్రమాదం జరగటం దురదృష్టకరమని భారత రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ పేర్కొన్నారు.ప్రమాద ఘటనలో మృతి చెందిన ప్రయాణీకుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఇటీవల దేశంలో రైలు ప్రమాద ఘటనలు పెరిగిపోవడం ఆందోళన కలిగించే అంశమన్నారు.రైలు ప్రమాదాలు నివారించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు.ఒరిస్సాలో జరిగిన ఘోర రైలు ప్రమాద ఘటన మరువకముందే మరోమారు రైలు ప్రమాదం జరగడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

# గురప్పనాయుడుపాలెం సర్పంచ్‌గా పవన్‌కుమార్ బాధ్యతల స్వీకారం



నూజెండ్ల,అక్టోబర్30,ప్రభాతవార్త: మండలంలోని గురప్పనాయుడుపాలెం గ్రామ సర్పంచ్‌గా మేదరమెట్ల పవన్‌కుమార్ పదవీ బాధ్యతలు సోమవారం స్వీకరించారు. పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో లగడపాటి వెంకట్రావు, గంగినేని రామయ్య, మీసాల మురళీయాదవ్, గంగినేని ఆంజనేయులు, గంగవరపు చందారావు, బచ్చు అంజిరెడ్డి, సోమేపల్లి బ్రహ్మయ్య, నంబుల గురునాథం, గంగినేని చంద్రశేఖర్, కర్నాటి శ్రీనివాసరావు, గంగవరపు శ్రీను, పాలపోగు బాల గురవయ్య, బుల్లయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

కంచికచర్ల, అక్టోబరు 30, ప్రభాతవార్త:కంచికచర్ల పట్టణంలోని వ్యవసాయమార్కెట్ యార్డులో సిపిఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డా.మొండితోక



జగన్మోహన్‌రావు సోమవారం ప్రారంభించారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పాలన సాగుతోందని సిఎం జగన్మోహన్‌రెడ్డి రైతులకు అన్నివిధాలుగా అండగా వుంటున్నారన్నారు. రైతులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో పంటకు గిట్టుబాటు ధర అందించే విషయంలో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశారన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులు విక్రయించి మద్దతు ధర పొందాలని, మధ్య దళారులను ఆశ్రయించి మోసపోరాదన్నారు. సిపిఐ కూడా ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. వైఎస్సార్ రైతు భరోసా వైఎస్సార్ ఉచిత పంటల భీమా వైఎసాసర్ సున్నా వడ్డీ రాయితీ, పంట నష్టపరిహారం, వైఎసాసర్ యంత్ర సేవ, ఉచిత వ్యవసాయ విద్యుత్ సబ్సిడి ఇలాంటివి అమలు చేస్తూ జగనన్న రైతుకు అండగా నిలిచారన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్, స్థానికప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల ప్రాంగణంలో స్వచ్ఛసేవ



నందిగామ, అక్టోబరు 30, ప్రభాతవార్త:మునగచర్ల గ్రామం వద్ద ఉన్న డోలాస్ ప్రైవైట్ ఐటిఐ కాలేజీ ప్రాంగణంలో స్వచ్ఛ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, కాలేజ్ స్టాఫ్, లెక్చరర్స్‌తో కలసి కాలేజ్ కరస్పాండెంట్ దేవసహాయం మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ పిలుపు మేరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామని, మొక్కలు నాటడం జీవపరిణామానికి ఎంతో ప్రయోజనకరమని తెలిపారు.

# నవంబర్ 2న సత్యమ్మ ఆలయ హుండీ లెక్కింపు

నందిగామ, అక్టోబరు 30, ప్రభాతవార్త: నందిగామ మండల అంబారుపేట గ్రామంలో వేంచేసిన శ్రీ సత్యమ్మ వారి ఆలయంలో నవంబర్ 2న గురువారం హుండీల లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో పామర్తి సీతారామయ్య ఆలయ కమిటీ చైర్మన్ ఆలోకం శ్రీనివాసరావు తెలిపారు. దేవదాయ శాఖ నిబంధనలకు అనుగుణంగా ఆలయ ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు జరిగే హుండీ లెక్కింపులో ఆసక్తి గల భక్తులు సాంప్రదాయ దుస్తులతో పాల్గొనాలన్నారు.

# మైలవరం బ్రాంచ్ కాల్వకు సాగర్ జలాలు విడుదల చేయాలి



ఎ కొండూరు, అక్టోబరు 30, ప్రభాతవార్త :ఎన్ఎస్‌పి మైలవరం బ్రాంచ్ కాల్వకు వెంటనే సాగర్ నీరు విడుదల చేసి ఆయకట్టు రైతులు సాగు చేసిన పంటలను రక్షించి ఆదుకోవాలని మండల వైసిపి కన్వీనర్ జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మైలవరం బ్రాంచ్ కెనాల్ పరిధిలో జమలాపురం మేజర్, గానుగపాడు మేజర్ కాల్వలు ఈ మండలంలో విస్తరించి ఉన్నాయని, ప్రస్తుతం ఈ కాల్వల కింద సన్నచిన్నకారు రైతులు పత్తి మిర్చి వరి మొక్కజొన్న తదితర పంటలు సాగు చేశారని ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలకు నీరు లేక ఆరుగాలం పంటలు ఎండిపోయే పరిస్థితి దాపురించిందని ఈ పరిస్థితుల్లో వెంటనే మైలవరం బ్రాంచ్ కాల్వకు నీరు విడుదల చేసి ఎండిపోతున్న పంటలను రక్షించి రైతులు లక్షలాది రూపాయలు అప్పులు తెచ్చి పంటలపై పెట్టుబడులు పెట్టారని ఈ పరిస్థితుల్లో చేతికొచ్చిన పంటలు మట్టిపాలైతే ఇక సన్నచిన్నకారు రైతులకు ఆత్మహత్యలే శరణ్యమని గనియా ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా ఈ కాల్వలకు సాగర్ నీరు వెంటనే విడుదలకు చర్యలు తీసుకొని ఎండిపోతున్న వరి, పత్తి, మిర్చి మొక్కజొన్న తదితర ఆరుతడి పంటలను రక్షించి ఆదుకోవాలని గనియా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ముగిసిన అతావుల్లా బాబా ఉరుసు

ఎ కొండూరు, అక్టోబరు 30, ప్రభాతవార్త: ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్



బాబె ఎ బాగ్దాద్‌లో నఖీబుల్ ఔలియా హజరత్ అతావుల్లా బాబా 3 రోజుల ఉర్సు మహోత్సవ కార్యక్రమాలు సోమవారం చిరాగ (దీపారాధన) కార్యక్రమంతో ఘనంగా ముగిశాయి. ఆదివారం జరిగిన సందల్ గంధ మహోత్సవం కార్యక్రమంలో తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణనిధి, ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్) జడ్పీటిసి మెంబర్ బి.గనియా, వైసిపి సీనియర్ నాయకులు మోర్ల సాంబశివరావు, పిఎసిఎస్ ఛైర్‌పర్సన్‌లు గుర్రాల వెంకటరావు, ఎ వెంకటరెడ్డి, పాలం ఆంజనేయులు, టి.సురేష్, దాసరి సతీష్, ఎం సీతయ్య, వైస్ ఎంపిపి గుంటక శివారెడ్డి, టిడిపికి చెందిన బెజవాడ శంకర్, ఎస్‌కె కరీముల్లా, బి.ఆదిశేషు, బి.సాంబయ్య, ఎస్ సుబ్బారావు, ఎం.జాన్ (రామారావు), జంగా కిషోర్, స్టాలిన్, మరీదు చలపతిరావు, సిపిఐకు చెందిన మేకల డేవిడ్, సిపిఎం పార్టీకి చెందిన మేకల డేవిడ్, పి.ఆనందరావు తదితర నాయకులు టిడిపి మహిళా శక్తి టీమ్ నాయకురాళ్లు బలుమూరి నాగపద్మ, రమేష్ తదితరులు పాల్గొని ఆధ్యాత్మిక వారసుడు, పీఠాధిపతి పీర్‌జాదా ఖాజామొహియుద్దీన్, విజయనగరం పీఠాధిపతి డాక్టర్ ఎండి ఖలీల్ బాబును కలుసుకుని ఆత్మీయ ఆలింగనం చేసుకుని బాబా వారి ఆశీస్సులు పొందారు. సోమవారం చిరాగ దీపారాధన కార్యక్రమంలో మహిళలు ఎక్కువమంది పాల్గొని బాబా వారిదర్గా అండ్ దర్బార్‌లో తమ కోరికలు మొక్కుబడులు సమర్పించారు. ప్రముఖ వాస్తు శాస్త్ర నిపుణులు దైవజ్ఞ జాఫర్ షరీఫ్, బొగ్దాది, తాజ్ ఖాదర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అతావుల్లా బాబా సమాధిని సందర్శించిన నిజాంబ

ఎ కొండూరు, అక్టోబరు 30, ప్రభాతవార్త : ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్గా



అండ్ దర్బార్‌లో గత మూడు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్న నఖీబుల్ ఔలియా అలుపెరుగని అన్నదాత అతావుల్లా షరీఫ్ ఖాదరీ బాబా ఉర్సు మహోత్సవాల్లో భాగంగా ఆదివారం సందల్ (గంధ మహోత్సవం) కార్యక్రమంలో గుంటూరు జిల్లా వేమూరు మండలం జంపని ఎబిఎస్‌టి దర్బార్ అండ్ ట్రస్ట్ ఫౌండర్ అతా ముహమ్మద్ నిజాముద్దీన్ షా నిజామి ఖాద్రీ అశేష భక్త జనవాహినితో సుమారు 150 కి.మీ దూరం నుండి చీమలపాడు బాబా దర్గాకు భారీ ఎత్తున బాబా వారి సందల్, చాదర్, చిత్రపటాన్ని ఊరేగింపుతో డిజె ఫకీర్ మేళాలతో రంగురంగుల విద్యుత్ అంకరణ వాహనాలతో ఆదివారం రాత్రి దర్గాకు వచ్చి బాబా వారి సమాధిపై పూలు, చాదర్, గందం, ఈతర్ సమర్పించి బాబా వారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆధ్యాత్మిక వారసుడు పీఠాధిపతి ఖాజామొహియుద్దీన్‌ను కలుసుకుని ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాదం పంపిణీ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో షేక్ నాగుల్‌మీరా, షేక్ కాలేషా, పి.సత్యనారాయణ, జీలాని తదితరులుపాల్గొన్నారు.

# ప్రజా రక్షణ భేరి బస్సుయాత్ర వివరాలు



యడ్లపాడు, అక్టోబర్ 30, ప్రభాతవార్త : దేశంలోని, రాష్ట్రంలోని పరిస్తితులు కలవరపాటుకు గురిచేస్తున్నాయని, కేంద్రం విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రానికి తీవ్ర నష్టం తెచ్చిందని, పారిశ్రామికంగా వెనకబడిపోయామని, ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించవలసిన అవసరం వచ్చిందన్నారు. మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామంలో సోమవారం సాయంత్రం ప్రచారం నిర్వహించారు. నవంబర్ 8వ తేది ఉదయం 9గంటలకు చిలకలూరిపేట కళామందిర్ సెంటరులో బహిరంగసభ నిర్వహించటం జరుగుతుందని, తదుపరి నవంబర్ 15వ తేది విజయవాడలో ముగింపు సభలను జయప్రదం చేయాలని కోరారు. పల్నాడు జిల్లా సిపిఎం మరియు సిపిఐ(ఎం) ప్రజా రక్షణ భేరి సంయుక్తంగా నిర్వహించటం జరుగుతుందన్నారు. కావున ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు వై రాధాకృష్ణ, మండల సిపిఎం కార్యదర్శి కోటేశ్వరరావు, కారుచోల రోశయ్య, జరుగుల శంకరరావు, పి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలో పేర్లను ప్రతిఒక్కరూ సరిచూసుకోవాలి

గుంటూరు కల్చరల్,అక్టోబర్ 30,ప్రభాతవార్త : ఓటర్ల ముసాయిదా జాబితాలు విడుదల అయ్యాయని వాటిల్లో కూడా చాలా తప్పులతడకలు కొనసాగుతున్నాయని అనర్హుల ఓట్లు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని అర్హులు చాలామందికి ఓట్లు లేని పరిస్థితి ఉందని ప్రతి ఒక్కరూ తమ ఓటు పరిశీలించుకోవాలని అవగాహన సంస్థ సభ్యులు విజ్ఞప్తిచేశారు.

## స్పందన ఫిర్యాదిదారులకు సత్వర న్యాయం చేయాలి

బాపట్ల,ఆక్టోబర్30,ప్రభాతవార్త : స్పందన పిర్యాదు దారులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అడిషనల్ ఎస్పీ పి.మహేష్ అనా న్నరు. స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం



స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జిదారుల సమస్యలను క్షణంగా పరిశీలించి వారికి తగిన న్యాయం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల వ్రాత పూర్వక అర్జీలను ఆయన సీ ్వకరించారు .స్పందన కార్యక్రమంలో కుటుంబ కలహాలు,భూ వివాధాలు ఇతర సమస్యలపై 62 మంది పిర్యాదు దారులు వారి సమస్యలను విన్నవించుచున్నారు. పిటీషనర్ల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని సంబందిత పోలీస్అధికారులతో స్వయంగా మాట్లాడి స ్పందన ద్వారా వచ్చిన ఫిర్యాదులపై వెంటనే చట్ట పరిదిలో విచారణ జరిపి నిర్ధిష్ట గడువులోపు చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స ్పందన సెల్ ఇన్స్‌పెక్టర్ వి.మాలకొండయ్య,ఇతర సిబ్బ ంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యను అధిగమించే దిశగా సిగ్నల్స్ ఏర్పాటు



తెనాలి, అక్టోబరు 30, ప్రభాత వార్త : పట్టణంలో రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను అధిగమించే దిశగా వివిధ కూడళ్ళల్లో సిగ్నల్స్‌ను ఏర్పాటు చేసే కార్యచరణ చేపట్టామని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. సోమవారం డిఎస్పీ బి.జనార్ధనరావు, పట్టణ సిఐలతో కలసి ఎమ్మెల్యే శివకుమార్ సిగ్నల్స్ ఏర్పాటు చేసే కూడళ్ళను పరిశీలించారు. ప్రధానంగా మార్కెట్ బ్రిడ్జి, కొత్త వంతెన, చెంచుపేట ఉమేష్‌చంద్ర బొమ్మ సెంటర్ బోసురోడ్డులో వీనస్ టాకీస్ సెంటర్, నెహ్రూరోడ్డులో అశోకపెన్‌వర్క్స్ కార్నర్, రైల్వేస్టేషన్ ఏరియా సాయిబాబా టెంపుల్, పాత గవర్నమెంట్ హాస్పటల్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేయవలసిన ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులకు ఎమ్మెల్యే శివకుమార్ పలు సూచనలు చేశారు. ఈ పరిశీనలో మున్సిపల్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, సునీల్, తదితర పోలీసు అధికారులు ఉన్నారు.

## అంగలకుదురులో కొనసాగుతున్న రిలే దీక్షలు

తెనాలి, అక్టోబరు 30, ప్రభాత వార్త : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుపై అక్రమ కేసు బనాయించి రిమాండ్ పేరుతో రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించి ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వ తీరును నిరశిస్తూ అంగలకుదురు గ్రామంలో





గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబుకోసం మేము సైతం అంటూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారంకు 43వ రోజుకు చేరుకున్నాయి. వినూత్న రీతిలో గ్రామ తెలుగుదేశం పార్టీ మహిళలు, రైతులు పెద్ద ఎత్తున దీక్షల్లో పాల్గొని ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను నిరశిస్తూ ప్రదర్శన చేపట్టారు. ప్రస్తుతం డెల్టా ప్రాంతంలో సాగునీటి కొరతతో రైతులు ఇబ్బంది పడుతున్న తీరును వివరిస్తూ విద్యుత్ మోటార్ల ద్వారా సాగునీరు పొలాలకు పంపే విధంగా సకాలంలో విద్యుత్ సరఫరా చేయాలంటూ నినాదాలు చేశారు. రైతుల పట్ల పాలకులకు చిత్తశుద్ధి లేదని, రైతు ఇబ్బందులను గుర్తించి తగు విధంగా సాగునీరు అందించే విషయంలో పాలకులు శ్రద్ద చూపాలని, ప్రతిపక్ష నేతల పట్ల కక్ష సాధింపు చర్యలు పరిపాలన అనిపించుకోదని పాలకుల తీరును దుయ్యబట్టారు. ఈ రిలే దీక్షలో వెలగపూడి సత్యనారాయణ, కొత్తపల్లి బాపయ్య, కనగాల శ్రీనివాసరావు, ఊసరపు సుబ్బారావు, సూరిబాబు, శ్రీనివాసరావు, సత్యం తదితర రైతులు మహిళలు పాల్గొన్నారు.

**పార్టీ కార్యాలయంలో 48వ రోజుకు చేరిన రిలే దీక్షలు** := తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును రిమాండ్‌ను నిరశిస్తూ బాబు కోసం మేము సైతం రిలే నిరాహార దీక్షలు పట్టణంలోని బోసురోడ్డులో ప్రారంభించిన నేపధ్యంలో అనివార్య కారణాల వల్ల దీక్షా శిబిరాన్ని పార్టీ కార్యాలయంలోకి మార్చిన నేపధ్యంలో పార్టీ శ్రేణులు రిలే దీక్షలను యదాతదంగా కొనసాగిస్తున్నారు. సోమవారం నాటికి దీక్షలు 48వ రోజుకు చేరుకున్నాయి. దీక్షా శిబిరంలో పార్టీ నాయకులు వీరవల్లి మురళి, ఎన్టీఆర్ జగన్, దేవినేని రమాదేవి, పావులూరి రాంబాబు, శ్రీనివాసరావు పార్టీలోని వివిధ స్ధాయి నాయకులు, కార్యకర్తలు తమ నిరసనను వ్యక్తం చేస్తూ దీక్షను కొనసాగించారు.

## నవంబర్ 5న తక్కెళ్ళపాడులో జిల్లా స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీలు

తెనాలి, అక్టోబరు 30, ప్రభాత వార్త : జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నవంబర్ 5వ తేదిన గుంటూరు జిల్లా తక్కెళ్ళపాడు గ్రామ శివాలయం ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతా మల్లిఖార్జునరావు సోమవారం తెనాలిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వెయిట్ లిఫ్టింగ్ పోటీల నిర్వహణతో పాటు నవంబర్ 17,18,19తేదీల్లో శ్రీకాకుళం జిల్లా నరసన్న పేటలో జరిగే రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు కూడా సెలక్షన్ కూడా జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి ఉన్న యువతీ, యువకులు జనన ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డుతో హాజరు కావాలని కోరారు. మరింత సమాచారం కోసం 9533067682ను సంప్రదించాలని కోరారు.


## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల ఆరోగ్యానికి భరోసా



తెనాలి, అక్టోబరు 30, ప్రభాత వార్త : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజల ఆరోగ్యానికి బరోసాగా మెరుగైన వైద్య సేవలను కొనసాగిస్తుందని మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు అన్నారు. స్థానిక పాండురంగపేట పాఠశాల ఆవరణలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరం ద్వారా డాక్టర్ ఉషారాణి, డాక్టర్ షేక్ బిబీజాన్, డాక్టర్ వి.మహిత వైద్య సేవలు అందించగా జనరల్ ఓపి 69మంది, డెర్మటాలజీ ఓపి 28మంది, రేడియోలజీ 26మంది, ఆప్తాలజీ ఓపి 68మంది వైద్య సేవలు పొందారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ షేక్ ఇస్మాయిల్, ఎసిహెచ్ఎం క్రిస్టిక్ ఫ్రాన్సిస్ మేనేజింగ్ ఆఫీసర్ డాక్టర్ చక్రవర్తి మన్మోహన్, ఎంహెచ్‌ఓ హెరెన్‌నిర్మల, డిపిఎంఒ జంగం శ్యామ్, ఆరోగ్య విస్తరణాధికారి బాలచంద్రమౌళి, పి.రవికుమార్, సిహెచ్ రాఘవేంద్రరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## వరిలో తెగుళ్ళు..దోమపోటు నివారణ చర్యలు తీసుకోవాలి

కొల్లిపర,అక్టోబరు 30 ప్రభాతవార్త: రైతులు వరిలో వచ్చే తెగుళ్ళు..దోమపోటు నివారణ పట్ల వ్యవసాయాధికారుల సూచనలు తప్పనిసరిగా తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి వెంకట్రావు పేర్కొన్నారు.సోమవారం మండల పరిధిలోని తూములూరు,దావులూరు తదితర గ్రామాల్లో వరి



పొలాలను ఆయన పరిశీలించారు. తెగుళ్ళు..దోమపోటుపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ ప్రతి రోజూ రైతులు వరిపొలాలను తప్పనిసరిగా పరిశీలించుకుంటూ ఉండాలన్నారు.దోమపోటు ఎక్కువగా ఉన్నట్లయితే డైనోటెఫ్యూరాన్, పైమెట్రోజిన్ కాంబినేషన్ ఉన్న మందును ఎకరానికి 133.2 గ్రాములు చొప్పున పిచికారీ చేసి నివారించుకోవాలన్నారు.కంకినల్లి ఉన్నట్లయితే ప్రొపికొనజోల్ 300 మిల్లీలీటర్లను పిచికారీ చేయాలన్నారు.వరిలో ముఖ్యంగా వచ్చే దోమపోటు నివారణకు చర్యలు తీసుకోవాలని ఎ.వెంకట్రావు రైతులకు సూచించారు.కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన జెండా దిమ్మెను ధ్వంసం వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

నాదెండ్ల, అక్టోబర్30,ప్రభాతవార్త: గణపవరం గ్రామంలో అంబేద్కర్ కాలనీలో శనివారం జనసేన నాయకులు, కార్యకర్తలు కలిసి ఆవిష్కరించిన జనసేన జెండా దిమ్మెను వైసిపికి చెందిన కొంతమంది పడగొట్టటంపై తక్షణ సమాచారం అందని జనసేన నాయకుడు పెంటేల బాలాజీ తెలిపారు. ఈ మేరకు తనకున్న సమాచారాన్ని, పడగొట్టిన వారి వివరాలను నాదెండ్ల ఎస్ఐ కు బాలాజీ పిర్యాదుచేశారు. వైసిపికి నియోజకవర్గంలో వస్తున్న వ్యతిరేకత తట్టుకోలేక వార్డులలో, గ్రామాలలో బెదిరింపులకు, దాడులకు దిగుతున్నారని బాలాజీ తెలిపారు. మీ పోరుమం అభివృద్ధిలో చూపించాలే కానీ, ఇలా జనసేన పార్టీ జెండాలపై, కార్యకర్తలపై కాదన్నారు.

## యూఎస్ఎఫ్‌తో ఎస్ఆర్ఎం ఎంఓయు

మంగళగిరి,అక్టోబర్ 30,ప్రభాతవార్త : అంతర్జాతీయంగా పేరున్న యూనివర్సిటీ ఆఫ్ సౌత్ ఫ్లోరిడా (యూఎస్ఎఫ్) తో ఏపి ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం విద్యాపరమైన అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.అధ్యాపకులకు లోతైన శిక్షణ,పరస్పర పరిశోధనలు,సాంకేతికత మార్పిడులు ఇతరత్రా



ప్రయోజనకర వర్క్‌షాప్‌ల నిర ్వహణ కోసం రెండు యూనివర ్సటీల నడుమ ఎంఓయు జరిగింది.యూనివర్సిటీ ఆవరణలో సోమవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో యూఎస్ఎఫ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కి.కీ.కరుసన్,ఏపి ఎస్ఆర్ఎం వైస్ ఛాన ్సలర్ డాక్టర్ మనోజ్ కుమార్ అరోరాలు ఎంఓయు పత్రాలపై సంతకాలు చేశారు.కార్యక్రమానికి ఫ్లోరిడా యూనివర్సిటీ కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు డాక్టర్ ప్రశాంత్ మహాపాత్ర నేతృత్వం వహించారు.ఉమ్మడి పరిశోధనలను దశల వారీగా విస్త ృత పరచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్ఆర్ఎం వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా అభిప్రాయపడ్డారు.బోధనా పరమైన భాగస్వామ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.దీనివల్ల అంతర్జాతీయ విద్యాప్రమాణాలను పెంచుకునే వీలుందన్నారు.గ్లోబల్ అకడమిక్ ఎక్సలెన్స్‌కు ఈ ఎంఓయు దోహదపడుతుందని యూఎస్ఎఫ్ ప్రతినిధులు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎస్ఆర్ఎం రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్,ఇంటర్నేషనల్ రిలేషన ్స డైరెక్టర్ డాక్టర్ శ్వేత,డీన్‌లు డాక్టర్ రంజిత్‌థాపా,డాక్టర్ మన్నాథన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని బలిచేస్తున్న భాజపా:సిపిఎం

మాచర్ల, అక్టోబర్ 30 ప్రభాతవార్తః బీజేపీ ప్రభుత్వం అవకాశవాద రాజకీయాలను అవలంబిస్తూ ప్రజాస్వామ్యాన్ని బలిచేస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ అన్నారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో సోమవారం జరిగిన పార్టీ డివిజన్ కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధిక ధరలు, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడదామని పిలుపునిచ్చారు. నిత్యావసర ధరలు భరించలేకుండా ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బటన్ నొక్కి డబ్బులు వేస్తే సరిపోతుందని బావిస్తుందని, ప్రజల ఇబ్బందులను పట్టించుకోవడం లేదని అన్నారు. నవంబరు 15వ తేదీన విజయవాడలో జరిగే ప్రజా రక్షణ భేరి బహిరంగ సభ ద్వారా ప్రభుత్వాలను నిలదీయనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో సీపీఎం కార్యవర్గ సభ్యుడు ఆంజనేయులు నాయక్, మహేష్, సురేష్, వెంకటరత్నం, శోభన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగురు డిఫెన్స్ అకాడమీ విద్యార్థులకు గోల్డ్ మెడల్



మాచర్ల, అక్టోబర్ 30 ప్రభాతవార్తః పట్టణంలోని శ్రీగురు డిఫెన్స్ అకాడమి విద్యార్థులు కరాటే పోటీల్లో గెల్డ్ మెడల్స్‌తోపాటు పలు పతకాలను సాధించినట్లు అకాడమి కోచ్ నాగకుమార్ తెలిపారు. మంగళగిరిలోని ఈద్ షార్ కమ్యూనిటీ హాలులో నిర్వహించిన నేషనల్ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో తమ విద్యార్థులు సత్తాచాటారని చెప్పారు. అండర్-14 బాలుర విభాగంలో 25కేజీలలో అభిరామ్ బ్రౌంజ్, 30 కేజీలలో ఆనందబాబు, 45 కేజీలలో సిద్ధు గోల్డ్ మెడల్స్ సాధించారన్నారు. బాలికల విభాగంలో 42 కేజీల నుంచి అస్ఫియా సిల్వర్, రేణుశ్రీ బ్రౌంజ్, 50కేజీలలో సుష్మ బ్రౌంజ్ మెడల్స్ సాధించారన్నారు.

## రఘువీరారెడ్డిని కలిసిన డాక్టర్ రామచంద్రారెడ్డి



మాచర్ల, అక్టోబర్ 30 ప్రభాతవార్తః విజయవాడలో సోమవారం జరిగిన పీసీసీ కార్యవర్గ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. సమావేశం అనంతరం సీడబ్ల్యూసీ సభ్యుడు రఘువీరారెడ్డిని ఆయన కలుసుకున్నారు. మాచర్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని ఆయన వివరించారు.

## తండాలను సందర్శించిన ఐటీడీఏ పీవో డాక్టర్ రవీంద్రారెడ్డి



మాచర్ల, అక్టోబర్ 30 ప్రభాతవార్తః వెల్దుర్తి మండలంలోని పలు తండాలను సోమవారం శ్రీశైలం ప్రాజెక్ట్ ఐటీడీఏ పీవో డాక్టర్ రవీంద్రారెడ్డి సందర్శించారు. ముందుగా హనుమాపురంగూడెంలోని అంగన్‌వాడీ పాఠశాలను సందర్శించి చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం తీరుపై అంగన్‌వాడీ టీచర్‌పై అసంతృప్తిని వ్యక్తం చేశారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు సక్రమంగా పౌష్టికాహారం అందించాలని సూచించారు. అనంతరం శివలింగాపురంను సందర్శించారు. ఆయా చోట్ల ప్రజలతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తండాల్లో మూతపడిన పాఠశాలను తిరిగి తెరిపించేందుకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఆయన వెంట ఎన్‌ఆర్‌ఈజీఎస్ స్పెషలాఫీసర్ వెంకటరాజు ఉన్నారు.

## నిరుపేదకు వాకర్ అందజేత



మాచర్ల, అక్టోబర్ 30 ప్రభాతవార్తః వాసవీ క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యాన కంభంపాటి గాలేశ్వరరావు సహకారంతో సోమవారం మండల కేంద్రమైన దుర్గికి చెందిన వనిజకుమారికి వాకర్‌ను అందించారు. వనిజకుమారి పోలియోతో బాధపడుతుండడంతో స్టీల్ వాకర్‌ను మాచర్ల పట్టణంలో అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఓరుగంటి చెన్నకేశవరావు, పందిరి నరసింహారావు, పాస్ట్ ప్రెసిడెంట్ తిరువీధి వెంకటనాగేశ్వరరావు, మేడం నాగేశ్వరరావు, చుండూరు సత్యనారాయణ, బచ్చు రాజ్‌కుమార్, నేరెళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ పోటీలకు పసుమర్రు హైస్కూల్ విద్యార్థినుల ఎంపిక

చిలకలూరిపేట,అక్టోబర్30,ప్రభాతవార్త: పసుమర్రు మద్దికామయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థినీలు రాష్ట్రస్థాయిలో జరిగే స్కూల్ ఫెడరేషన్ గేమ్స్, బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై హనుమంతురావు సోమవారం తెలిపారు. అండర్17 విభాగంలో పాఠశాలకు చెందిన ఈమని అమృత, అండర్ 14 విభాగంలో షేక్ పర్వీన్‌లు ఎంపికైనట్లు వివరించారు. వీరిద్దరు నవంబర్4,5,6 తేదీలలో నెల్లూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని వివరించారు. కాగా వీరిద్దరిని పాఠశాలలో సోమవారం సాయంత్రం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాఠశాల అభివృద్ధి కమిటి సభ్యులు యర్రం వెంకటసుబ్బయ్య, తన్నీరు నాగవర్ధని, గద్దె హరిబాబు, గోపాళం మధుసూధనరావు, 15,16 వార్డు కౌన్సిలర్లు జాలాది సుబ్బారావు, షేక్ మస్తాన్‌వలి, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పఠాన్ ఖాదర్ మస్తాన్‌లు అభినందించారు.

## కరాటేపోటీల్లో మోడరన్ స్టెల్లార్ విద్యార్థులకు పతకాలు

చిలకలూరిపేటటౌన్,అక్టోబర్30,ప్రభాతవార్త: మంగళగిరి ఈద్గా కమ్యూనిటీహాల్‌లో ఆదివారం జరిగిన 8వ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో పట్టణానికి చెందిన మోడరన్ స్టెల్లార్ పాఠశాల విద్యార్థులు జె సుధీర్, బి నరసింహలు కఠా విభాగంలో బంగారుపతకాలు సాధించారు. అదేవిధంగా అదే కఠా విభాగంలో బి అఖిల్‌తేజ్ రజిత పతకాన్ని సాధించారు. కాగా ఈ ముగ్గురు విద్యార్థులను పాఠశాల కమిటి చైర్మన్ చేబ్రోలు మహేష్, ప్రిన్సిపల్ దేవులపల్లి ఫణికుమార్, కరాటే ఉపాధ్యయుడు రాజుల అభినందించారు.

## ప్రాణహాని ఉంది రక్షణ కల్పించండి'

నాదెండ్ల,అక్టోబర్30,ప్రభాతవార్త: పిర్యాదును పట్టించుకోవడంలేదు, నాకు ప్రాణహాని ఉంది, రక్షణ కల్పించమని పల్నాడుజిల్లా ఎస్పిని సోమవారం మండలంలోని కనపర్రు గ్రామానికి చెందిన సిమెంట్ స్థంభాల కంపెనీ యజమాని నాతాని వెంకట్రావు పిర్యాదు చేశారు. ఆ పిర్యాదులో నరసరావుపేట మండలం బసికాపురం వైసిపి ఉపసర్పంచ్ వి రాజేష్, అతని అనుచరులు కొంత కాలంనుంచి డబ్బులకోసం వేదింపులకు గురిచేస్తున్నారని వెంకట్రావు పేర్కొన్నారు. రాజేష్, వాలంటీర్ అక్షయ్, రైల్వే ఉద్యోగి చిన్నయ్య నుండి తనకు ప్రాణహానీ ఉందని పిర్యాదులో పేర్కొన్నారు.

## ప్రభుత్వం నిర్ధేశించిన మార్గదర్శకాల మేరకే గ్రామదర్శిని నిర్వహించాలి: సంయుక్త కలెక్టర్

బాపట్ల,ఆక్టోబర్30,ప్రభాతవార్త : గ్రామదర్శిని కార్యక్రమం విజయవంతం చేయడానికి సచివాలయ సిబ్బ ందికి శిక్షణ ఇవ్వాలని జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీధర్ అన్నారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి శ్రీధర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లాల్లో గ్రామదర్శిని జయంప్రదం చేయడానికి జిల్లా అధికారులు ,ఎమ్.పి.డివోలు ప్రతే ్యక శ్రద్ద చూపాలన్నారు. స్పందన జగనన్నకు చెబుదాం



పోర్టర్‌లో నమోదైన అర్జీలను తక్షణమే పరిష్కరించాలన్నారు. అర్జీలు పునరావృత కాకుండా అధికారులు నాణ్యతతో సమస్యలకు పరిషా ్కర మార్గం చూపాలన్నారు. 1వ తేది సామాజిక భద్రత ఫించన్ పంపిణి కొరకు బ్యాంకుల నుంచి నగదు డ్రా చేసి సిద ్ధంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దోమల నివారణకు పారిశుద్ధ్యం కార్యక్రమాలు చేపట్టాలన్నాఉ.ఇందుకోసంరూపొందించిన ప్రత్యేక యాప్‌లో పెండ్డింగ్‌లో ఉన్న 723 ప్రాంతాలను పరిశీలించి పరిశుభ్రపర్చాలన్నారు. అ ప్రాంతాల ఏఎన్ఎంలు ధృవీకరించిఏలా చూడాలన్నారు. వేమూరు నియోజకవర్గంలో జగనన్న కాలనీలో అంతర్గత రహదారులు,తదితరమైన 86 పనులు మంజూరు కాగా వాటిని తక్షణమె ప్రారంబించాలన్నారు. ఈ క్రాప్ నమోదు పై సామాజిక తనీఖీలు పూర్తి అయ్యిందన్నారు. తహశీల్దార్‌లు పరిశీలించి ధృవీకరించాలని ఆయన తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత ్సవాన్ని నవంబర్ ఒకటో తేదిన ఘనంగా నిర్వహించాలన్నారు. జిల్లా అధికారులంతా వేడుకల్లో భాగస్వాములు కావాలన్నారు. స్పందన కార్యక్రమంలో మొత్తం 135 వినతీ పత్రాల ద్వారా తమ సమస్యలను జెసి శ్రీధర్‌కు విన్న వించుకున్నారు. ఈకార్యక్రమంలో బాపట్ల ఆర్‌డివో జి.రవీంద్రబాబు,జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రాల్లో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలి

బాపట్ల,ఆక్టోబర్ 30,ప్రభాతవార్త : ప్రతి జిల్లా కేంద్రంలో స్టడీ సర్కిల్ ను ఏర్పాటు చేయాలని సమాజవాదీ పార్టీ జిల్లా అధ్యక్షులు గొర్ల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనకార్యక్రమంలో స్టడీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని జెసి శ్రీధర్‌కు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా గొర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత దేశానికి స్వత ంత్రం



వచ్చినప్పుడు అక్షరాస్యత కేవలం 18 శాతమేనన్నారు. కాని ప్రస్తుతం అక్షరాస్యత 77.70శాతానికిచేరిందన్నారు. అంటే సుమారు 4,5 రెట్లు పెరిగిందన్నారు. ప్రస్తుత జనాభాలో 14 సంవత్సరాల లోపు వారు 37.9 శాతం,15-64 వారు 59 శాతం,65 పైబడిన వారు3.1 శాతం ఉన్నారన్నారు. ప్రభుత్వాలు విద్యావంతులుగా మారిన యువతను ఉద్యోగస్తులుగా చేయవలసిన ప్రక్రియలో భాగంగా ప్రతి జిల్లా కేంద్రంలోఏ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలన్నారు. హరిజన,గిరిజన,వెనుకబడిన,మైనార్టీ ఆర్ధికంగా వెనుకబడిన ,నిరుద్యోగ యువత కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులు బ్యాంకులు ,ప్రైవేటు కార్పోరేట్ సంస్థల ఉద్యోగాల పోటీ పరీక్షలలో తమ నైపుణ్యాలు పెంచుకోవడానికి ప్రముఖ కోచింగ్ సెంటర్లు ఉండే పట్టణాలకు వెళ్ళి ఫీజులు వసని రూపంలో లక్షల రూపాయలు భరించే స్థితిలో లేరన్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వాలు ప్రతి జిల్లా కేంద్రంలో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి నుపుణులైన శిక్షకులు మేలురకమైన మౌలిక సదుపాయాలు కలి ్పంచాలన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన బీసి మైనార్టీ వర్గాల నాయకులు బోయన సూరిబాబు, కొమ్మనబోయిన ఫణీంద్ర,గండికోట వెంకటరావు,నాగూర్,పీలా సాంబశివరావు,తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో 12,422 మెడికల్ క్యాంపులు : మంత్రి రజనీ

చిలకలూరిపేట, అక్టోబర్30, ప్రభాతవార్త: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 12,422 వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ



ప్రధాన కార్యాలయంలో సోమవారం జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంపై మంత్రి విడదల రజిని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ నాటికి మొత్తం 11,208 వైద్య శిబిరాలు పూర్తిచేసినట్లు వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణబాబు, ఫ్యామిలివెల్ఫేర్ కమీషనర్ జె నివాస్, ఆరోగ్యశ్రీ సిఈఓ హరీంద్రప్రసాద్, ఏపిఎంఎస్ఐడిసి ఎండి మురళీధర్‌రెడ్డి, డిఎంఈ నరసింహం, డిహెచ్ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంపద సృష్టించడం, పేదలకు పంచడం చంద్రబాబుకే సాధ్యం : మాజీమంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట, అక్టోబర్30, ప్రభాతవార్త: సంపద సృష్టించడం, పేదలకు పంచడం చంద్రబాబు వంటి విజనరీలకే తప్ప జగన్‌లాంటి ఫ్యాక్షనిస్టులు, నియంతలకు అది సాధ్యం కాదని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సంపద సృష్టించకపోతే పంచడం ఎలా



సాధ్యమవుతుందని వైసిపి స్వంత వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ అంటున్న మాటలు ప్రభుత్వ తీరుకు సిగ్గుచేటు కాదా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. పట్టణ పార్టీ కార్యాలయంలో సోమవారం ప్రత్తిపాటి ఆధ్వర్యంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి బి రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్ధేశం చేశారు. ఈ సందర్బంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఐదేళ్ల పాలించమని అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అరాచకాలకు అడ్డాగా, అప్పుల కుప్పగా మార్చిన జగన్ ప్రభుత్వాన్ని తక్షణమే ఇంటికి సాగనంపవలసిన సమయం ఆసన్నమైందని, పార్టీ శ్రేణులంగా అందుకు సన్నద్ధం కావాలని సూచించారు.

**ఎస్‌సి, ఎస్‌టీలపై వైసిసి వివక్ష : మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు**

ఎస్‌సి,ఎస్‌టీల అభివృద్ధిపట్ల అన్ని విషయాలలోనూ వైసిసి ప్రభుత్వం వివక్షత చూపిస్తున్నదని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు ధ్వజమెత్తారు. ఒకవైపు ఎస్‌సి,ఎస్‌టీలపై నిరంతరం దాడులతో దేశంలో నెంబర్1స్ధానంలో రాష్ట్రం నిలిచిందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ పేరుతో టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజు చేపట్టిని సైకిల్ యాత్ర సోమవారం చిలకలూరిపేటకు చేరింది. బొప్పూడి గుడివద్ద టిడిపి ఎస్‌సి సెల్ నాయకులు, కార్యకర్తలు యాత్రకు స్వాగతం పలికారు. పట్టణంలో మాజీమంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, గొల్లపల్లి సూర్యారావు, ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి బి రామాంజనేయులు యాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. స్ధానిక ఎన్‌ఆర్‌టి సెంటర్‌లోని ఎన్‌టిఆర్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహలకు నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం టిడపి కార్యాలయంలో నిర్వహించన ఎస్‌సిల ఆత్మీయ సమావేశంలో ప్రత్తిపాటి, గొల్లపల్లి, రామాంజనేయులు, ఎంఎస్ రాజులు పాల్గొని ప్రసంగించారు. ప్రత్తిపాటి ఇన్‌చార్జి బి రామాంజనేయులు మాట్లాడుతూ ఎస్‌సి,ఎస్‌టీలు, బలహీనవర్గాలు, మైనారిటి, పేద అగ్రవర్ణాల అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం టిడిపి అధినేత చంద్రబాబుతోనే సాధ్యమని పేర్కొన్నారు. టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజు మాట్లాడారు.

## టిడ్కో గృహాల సమస్యల పరిష్కారానికి కృషి : రఫాని

చిలకలూరిపేట,అక్టోబర్30,ప్రభాతవార్త: పట్టణానికి చెందిన పేదలు నివసిస్తున్న 52 ఎకరాల టిడ్కో గృహాలలోని సమస్యలను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని దేశాల మేరకు పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని తెలిపారు. సోమవారం చైర్మన్, కమీషనర్ గోవిందరావు, పట్టణ సిఐ సిహెచ్ సీతారామయ్య, ఎలక్ట్రికల్ ఎడిఈ ఆర్ అశోక్‌బాబులు గృహల సముదాయం వద్దకు వెళ్లి వారితో మాట్లాడారు. ఈ సందర్బంగా గృహల మద్య సిసి కెమేరాలు ఎర్పాటుచేస్తామని, రాత్రి సమయంలో ఇద్దరు కానిస్టేబుల్స్‌ను గృహల వద్ద ఉంచుతామని, వీధి దీపాలు ఎర్పాటు చేయటానికి తగు చర్యలు తీసుకుంటామని చైర్మన్ తెలిపారు.

## వైసిపి సామాజిక బస్‌యాత్రను ప్రజలు బహిష్కరిస్తున్నారు : గాదె వెంకటేశ్వరరావు

నాదెండ్ల,అక్టోబర్30,ప్రభాతవార్త: వైసిపి ప్రభుత్వం చేపట్టిన సామాజిక బస్‌యాత్రను రాష్ట్ర ప్రజలు బహిష్కరిస్తున్నారని జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం గణపవరం గ్రామంలో జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్ ఆధ్వర్యంలో 5వ వార్డులో ఎర్పాటుచేసిన జెండాలు ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. జిల్లా నాయకులు కె మాణిక్యాలరావు, ఇస్మాయిల్‌బేగ్, ఎన్ శ్రీనివాసరావు, అనురాధ, కోమలి, సుబాని, జ్యోతి, నియోజకవర్గ నాయకులు షేక్ మనీర్‌హసన్, ఖాదర్‌భాష, లీలా కిషోర్, రాజా, తోటకూర రమేష్, టి శ్రీఇను, టి సాయి, కోటేశ్వరమ్మ, సుమలత, ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

# శరీరం పరిమళభరితంగా ఇలా..




చక్కని స్ప్రే లేదా పెర్‌ఫ్యూమ్ ఉపయోగిస్తే దాని ప్రభావంతో శరీరం పరిమళాలు వెదజల్లడమే కాదు.. మనసు కూడా కాస్త ఉత్సాహంగా మారుతుంది. అయితే ఇలా చేయడం వల్ల వచ్చే పరిమళం కొద్ది సమయం మాత్రమే ఉంటుంది. మరి, రోజంతా పరి మళభరితంగా ఉండాలంటే మనం ఉపయోగించే బ్యూటీ ఉత్పత్తులు, వేసుకునే దుస్తులు.. తదితర విషయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం...

ఉదయం స్నానం చేసిన తర్వాత సాయంత్రం వరకు రకరకాల పనులు మీద బయటకి వెళ్లి వస్తుంటాం. అటువంటప్పుడు ముఖం జిడ్డుగా అనిపిస్తే సబ్బు, ఫేస్‌వాష్ చేసుకోవడం కంటే బేబీ వైప్స్‌తో తుడుచుకోవడం మేలు. ఫలితంగా మురికి తొలగిపోయి ముఖం తాజాగా కనిపించడమే కాదు. పరిమళభరితంగా కూడా ఉంటుంది.


❖. రోజంతా పరిమళభరితంగా ఉండాలనుకున్నప్పుడు అలంకరణలో భాగంగా ఉపయోగించే నెయిల్ పాలిష్ వంటివి కూడా సెంటెడ్ ఉత్పత్తులని ఎంపిక చేసుకోవడం మంచిది. అలాగే హెయిర్‌స్ప్రే, బాడీ స్ప్రే.. వంటివన్నీ ఉపయోగించి చెమట వాసన రాకుండా జాగ్రత్తపడాలి.

❖ చాలామందిలో పాదాలకు చెమట పట్టి వాసన వస్తుంటుంది. మీరూ ఇదే సమస్యతో సతమతమవుతున్నారా? అయితే స్నానం చేసిన తర్వాత కాళ్లను బాగా ఆరనిచ్చి సెంటెడ్ మాయిశ్చరైజర్ అప్లైచేయండి. అలాగే సాక్సులు ధరించేవారు వాటిలో పరిమళాలు వెదజల్లే పౌడర్ వేసినట్లయితే పాదాల నుంచి చెమట వాసన రాకుండా చెక్ పెట్టవచ్చు.



❖ శరీరం పరిమళభరితంగా ఉండాలంటే వేసుకునే దుస్తులు కూడా సువాసనలు వెదజల్లడం చాలా ముఖ్యం. అందుకే దుస్తులు ఉతికేటప్పుడు ఫ్యాబ్రిక్ కండిషనర్లు వంటి ఉత్పత్తుల్ని వాడుతూనే వార్డ్‌రోబ్‌లో భద్రపరిచేటప్పుడు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

❖ చేతులు, మణికట్టు, మెడ భాగాల్లో తప్పకుండా పెర్‌ఫ్యూమ్ స్ప్రే చేసుకోవాలి. అలాగే స్ప్రే చేసుకున్న వెంటనే దాన్ని చేత్తో తాకకూడదు. అప్పుడే ఆ పరిమళం ఎక్కువ సమయం నిలిచి ఉంటుంది. ❑



**చెలి చిట్కా**

ఇంట్లో అల్లం, వెల్లుల్లి పేస్ట్ చేసేటప్పుడు.. అందులో చిటికెడు పసుపు, కొద్దిగా వంటనూనె, ధనియాలు కూడా చేరిస్తే ఎక్కువ కాలం సువాసనతో నిల్వ ఉంటుంది.



# మా దారులు వేరైనా.. లక్ష్యం ఒకటే



కుముదిని హేమంతిక

**వారిద్దరూ అక్క చెల్లెళ్లు... ప్రతిష్ఠాత్మక సంస్థల్లో చదివారు. మంచి ఉద్యోగాలూ అందుకున్నారు. అంతటితో సంతృప్తి పడిపోలేదు. తాము చేసేది అందరికీ ఉపయోగపడాలనుకున్నారు. అందుకే, ఒకరు కృత్రిమ మేధతో గుండెపోటుని నివారించే మార్గాలపై పరిశోధన చేస్తుంటే, అమరొకరు ఫుడ్‌టెక్నాలజీతో పోషకాహార లోపాన్ని అధిగమించే అవకాశాల్ని వెతుకుతున్నారు. వారే ఆకాశ కుముదిని, హేమంతిక. తాజాగా ప్రధానమంత్రి రిసెర్చ్ ఫెలోషిప్ (పిఎమ్మార్‌ఎఫ్')నీ అందుకున్న హేమంతిక వీరి గూర్చి తెలుసుకుందాం..**

' చేసే పని పదిమందికీ ఉపయోగపడితేనే.. సార్థకత ఉంటుందని' తరచూ చెబుతారు అమ్మానాన్న. ఆ మాటలే స్ఫూర్తిగా నేనూ, అక్క మా కెరియర్‌ని నిర్మించుకోవాలనుకున్నాం. మాది వరంగల్, నాన్న నీలకంఠేశ్వరరావు ఎన్ఐటిలో ప్రొఫెసర్‌గా పనిచేసి స్వచ్ఛంద విరమణ తీసుకున్నారు. అమ్మ పద్మావతి గృహిణి. అక్క కుముదినీ నేనూ చిన్నప్పటి నుంచీ చదువుల్లో చురుగ్గా ఉండేవాళ్లం. ఇంటర్మీడియట్ వరకూ వరంగల్, గుంటూరుల్లో నా చదువు సాగింది. తర్వాత ఎన్ఐటి రవుర్కెలాలో సీటు సంపాదించుకున్నా. బిటెక్ చివరి ఏడాదిలో ఉన్నప్పుడు క్యాంపస్ ఇంటర్వ్యూలు జరిగాయి. అందులో బెంగళూరు స్టార్టప్ 'ఎఫైన్ ఎనలిటికల్స్'లో డేటాసైంటిస్ట్‌గా ఉద్యోగం వచ్చింది. ఇక్కడ రెండేళ్లు పనిచేసినా.. ఏదో అసంతృప్తి. ఆ సమయంలోనే మనదేశంలో గుండెపోటు మరణాలు పెరుగుతున్నాయన్న వార్తలు నాలో ఆలోచన రేకెత్తించాయి. మరో పక్క కృత్రిమ మేధను సామాజిక ప్రయోజనాలకోసం ఎలా వినియోగించుకోవచ్చో తెలుసుకోవాలన్న ఉత్సాహం నన్ను పరిశోధనా రంగంవైపు నడిపించాయి. అలా పరిశోధిస్తున్న.. నేను గేట్ రాయలేదు. కానీ, ఎన్ఐటి, ఐఐటిల్లో చదివే విద్యార్థులు తమ సిజిపిఎ 80 శాతం కంటే ఎక్కువ ఉన్నప్పుడు నేరుగా రిసెర్చ్ రంగంలోకి అడుగుపెట్టే అవకాశం ఉండటంతో దాన్ని వినియోగించుకుని ఐఐటి ఢిల్లీలో చేరా. నేను కోకుకున్నట్లే కృత్రిమ మేధను ఎంచుకుని అధ్యయనం చేస్తున్నా. ఇందులో భాగంగా స్మార్ట్‌వాచ్ వినియోగదారుల డేటాను సేకరించి.. గుండెపోటు కారణాలను విశ్లేషించడం, ఆ ముప్పుని తగ్గించే అంశాలను గుర్తించడం వంటి అంశాలపై నా రిసెర్చ్ సాగుతోంది. దీనిపనే ఉపకార వేతనం కోసం పిఎంఆర్‌ఎఫ్‌కి సంక్షిప్తంగా వివరాలు రాసి పంపించా. రెండు రోజుల క్రితమే ఈ ఫెలోషిప్‌కి ఎంపికయ్యానని మెయిల్ వచ్చింది. ఈ పథకంలో భాగంగాఒక్కో విద్యార్థికి మొదటి రెండేళ్లలో నెలకు రూ.70 వేలు, మూడో ఏడాదిలో నెలకు రూ.75 వేలు, చివరి రెండు సంవత్సరాల్లో నెలకు రూ.80 వేలు చొప్పున భృతి అందజేస్తారు. దీనికి అదనంగా ఏడాదికి రూ. 2 లక్షల చొప్పున కలిపి మొత్తం రూ.10 లక్షల గ్రాంటు పొందే అర్హత లభిస్తుంది. మూడేళ్ల క్రితం ఐఐటి గువాహటీలో పిహెచ్‌డి చేస్తోన్న మా అక్క కుముదిని కూడా ఈ ఉపకార వేతనాన్ని అందుకుంది. ఈశాన్య రాష్ట్రాల్లో అరుదుగా, సహజంగా దొరకే కూరగాయల నుంచి సూప్ మిక్చర్ తయారీపై ఫుడ్ టెక్నాలజీ విభాగంలో తను పరిశోధన చేస్తోంది. ప్రస్తుతం ఆ సంస్థ స్టూడెంట్ ఎక్చేంజ్ ప్రోగ్రామ్‌లో భాగంగా జపాన్‌లో ఉంది ।మా దారులు వేరైనా.. లక్ష్యం మాత్రం ఒకటే అందుకోసంఎంతైనా శ్రమించగలం. ❑

# ఇంక్ మరకలు వదిలేలా..



**పిల్లల యూనిఫాంపై ఇంకు మరకలు కనబడితే ప్రాణం పోయినంత పని అవుతుంది. వాటిని ఎలా వదిలించాలో తెలియక సతమతమవుతాం. కానీ ఇంటి చిట్కాలతోనే సిరా మరకలను మాయం చేయొచ్చు.**

● బేకింగ్ సోడాతో ఏ రకమైన మరకలైనా వదిలించవచ్చు. రెండు స్పూన్ల బేకింగ్ సోడా తీసుకొని కాస్త నీళ్లు కలిపి పేస్ట్‌లా చేసుకోవలి. దూది ఉండను ఈ మిశ్రమంలో కొంతసేపు నానబెట్టి, మరకలపై దాంతో రుద్దాలి. తర్వాత మామూలు డిటర్జెంట్‌తో దుస్తులను ఉతకాలి.

● పావుకప్పు వైట్ వెనిగర్‌కు కొన్ని నీళ్లని కలిపి ఇంక్ పడిన వస్త్రంపై వేసి అరగంట పాటు నాననివ్వాలి. మధ్య మధ్యలో ఆ మిశ్రమంతో తడుపుతూ ఉండాలి. తర్వాత చల్లని నీటితో శుభ్రం చేయాలి. ఇంక్ మరకలను వదిలించడంలో వైట్ వెనిగర్ సమర్థవంంగా పనిచేస్తుంది.

● ఉప్పు కూడా సిరా మరకలను తొలగించగలదు. మరకపై కొంచెం ఉప్పు వేసి దానిపై తడి వస్త్రాన్ని 20 నిమిషాలు ఉంచి ఆపై ఉతకాలి. మొదటి ప్రయత్నంలో మరక వదలకపోతే మరోసారి ప్రయత్నించొచ్చు.

●. జీన్స్‌పై సిరా మరకలను తొలగించడానికి నెయిల్ పాలిష్ రిమూవర్‌ని ఉపయోగించొచ్చు. ఇందులోని ఆల్కహాల్ ఇంక్ మరకలను వదిలిస్తుంది. చివర్లో సబ్బుతో ఉతికితే చాలు. ❑

# స్వీట్ కార్న్ కేక్



**కావల్సినవి :** స్వీట్‌కార్న్ గింజలు- రెండున్నర కప్పులు, చిక్కటిపాలు- కప్పు కొబ్బరిపాలు-కప్పు, మొక్కజొన్న రవ్వ- రెండు కప్పులు, పంచదార-కప్పున్నర, నూనె-ముప్పావుకప్పు, గుడ్లు-నాలుగు, కొబ్బరికోరు- కప్పు, ఉప్పు- తగినంత, బేకింగ్‌సోడా- అరచెంచా

**తయారీ :** ముందుగా అవెన్‌ని 350 డిగ్రీల ఫారెన్‌హీట్ దగ్గరవేడిచేసి ఉంచుకోవాలి. బేక్ చేయాల నుకుంటున్న పాన్‌కి బటర్ రాసి సిద్ధం చేసి పెట్టు కోవాలి. మిక్సీ జార్‌లో మొక్క జొన్న గింజలు, పాలు వేసి మెత్తగా పేస్ట్‌లా అయ్యేలా మిక్సీ పట్టాలి. ఇందులోనే కొబ్బరిపాలు, మొక్కజొన్న రవ్వ, పంచదార, నూనె, గుడ్లు, ఉప్పు వేసి అన్నీ దానితో ఒకటి కలిసేటట్టుగా బాగా కలుపుకోవాలి. చివరిగా బేకింగ్ సోడా వేసి కలిపి ఈ మిశ్ర మాన్ని బేకింగ్‌పాన్‌లో వేసి 50 నిమిషాలపాటు బేక్ చేసుకోవాలి. చివరిగా టూత్‌పిక్‌ఓ గుచ్చి చూస్తే పిండి టూత్‌పిక్‌కి అంటుకోకుండా ఉండాలి. అవెన్ నుంచి తీసి.. అంచుల నుంచి కేక్‌ని తవేరుచేసి చల్లార్చుకోవాలి. ❑

# వీటికి వీడ్కోలు పలకండి !



రోగనిరోధక శక్తి పెంచే ప్రయత్నాల్లో ఉంటే వాటితోపాటు వేటిని దూరంగా ఉంచాలో కూడా తెలుసుకోండి మరి!

▸ చక్కెర.. ఎక్కువగా ఉండే బేకరీ పదార్థాలు, మిఠాయిలు, డ్రింక్‌లకు దూరంగా ఉండాలి.

▸ వీటితో కొవ్వు పెరగడమే కాదు.. గుండె జబ్బులకీ దారి తీస్తాయి.

▸ మైదా, దాంతో చేసిన బ్రెడ్, బాగా పాలిష్ చేసిన బియ్యం. ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీస్తాయి. ఆ ప్రభావం రోగనిరోధక శక్తిపై పడుతుంది. బదులుగా పీచు, పిండి పదార్థాలను అందించే ఆహారంపై ఎక్కువ దృష్టి పెట్టాలి.

▸ ఎక్కువ శుద్ధి చేసిన నూనెలూ ఇన్‌ఫ్లమేషన్‌ను కలిగిస్తాయి. శరీరంలో మంచి బ్యాక్టీరియాపైనా ప్రభావం చూపుతాయి. గానుగ నూనెలను వాడితే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి రక్తపోటునూ నియంత్రణలో ఉంచుతాయి.

▸ కాఫీలో యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధిక మోతాదులో ఉంటాయి. పరిమితంగా తీసుకుంటే మంచిదే. అతిగా మారితే అజీర్తి, కడుపు ఉబ్బరంతోపాటు రోగనిరోధక శక్తిపైనా ప్రభావం చూపుతుంది. తక్కువ కెఫెన్ ఉన్నవాటిని ఎంచుకుంటే మేలు.

▸ ప్రాసెస్ట్ మాంసమూ గుండెజబ్బు, రక్తపోటుతోపాటు కొన్ని సార్లు క్యాన్సర్‌కీ కారణమవుతుంది. అందువల్ల తాజాదానికే ప్రాధాన్యమివ్వండి. ❑

# ఫ్రెండ్‌తో బ్రేకప్ అయిందా ?

'స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం.. అన్నాడో సినీ కవి. శాశ్వతమనుకున్న స్నేహబంధం కూడా అప్పుడప్పుడూ చిక్కుల్లో పడచ్చు. చినికి చినికి గాలి వానలా మారి ఇద్దరూ విడిపోయేదాకా రావచ్చు. మరి, అప్పటిదాకా మన అనుకున్న వాళ్లే మన నుంచి దూరమైతే ఆ బాధను తట్టుకోగలమా? వాళ్ల జ్ఞాపకాల నుంచి బయటపడగలమా? అంటే అది మా వల్ల కాదనే సమాధానమే వస్తుంది చాలామంది దగ్గర్నుంచి! అలాగని దాన్నే తలచుకుంటూ ఎన్నాళ్లని అక్కడే ఆగిపోతాం.. అందుకే ఆ ఆలోచనల్లోంచి సాధ్యమైనంత త్వరగా బయటపడి కొత్త జీవితాన్ని ప్రారంభించమంటున్నారు నిపుణులు మనల్ని కాదని వెళ్లిపోయిన వారి కోసం బాధపడాల్సిన అవసరం లేదంటున్నారు. అసలు ఇంతకీ స్నేహబంధం విడిపోవడానికి కారణాలేంటి? ఆ పరిస్థితుల నుంచి బయటపడాలంటే ఏం చేయాలి?

▸. కష్టాల్లోనూ, సుఖాల్లోనూ తోడుండేది స్నేహమే అంటుంటారు. అలాంటి అనుబంధం విడిపోవడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని కారణాలున్నాయంటున్నారు నిపుణులు.

▸ అసూయ.. ఎలాంటి బంధంలోనైనా చిచ్చు పెడుతుంది. ఒకసారి ఎదుటివారిపై ఆ ఫీలింగ్ మొదలైందంటే. వాళ్లు చేసే ప్రతి పనిలోనూ నెగెటివ్ అంశాలే కనిపిస్తాయి. తప్పు తెలుసుకొని మనసు మార్చుకుంటే సరే సరి. లేదంటే తెగే దాకా బంధాన్ని వదిలిపెట్టకుడదు.



▸. ఎలాంటి అనుబంధంలోనైనా మనస్పర్థలు, గొడవలు సహజం. ఎంత ప్రాణ స్నేహితుల మధ్యైనా అప్పుడప్పుడూ గొడవలు జరుగుతుంటాయి. అయితే కొంతమంది వీటిని తేలిగ్గా తీసుకొని తమ ఫ్రెండ్స్‌తో తిరిగి కలిసిపోతే.. మరికొందరు వీటినే పట్టుకొని వేలాడుతుంటారు. ఇలాంటి ఉడుంపట్టు ఇద్దరి మధ్య అనుబంధాన్ని దూరం చేస్తుందే తప్ప దగ్గర చేయదు.

▸. స్నేహమంటే ఇద్దరు వ్యక్తులకే పరిమితం కావాలని లేదు. ఇలా ఎక్కువమంది స్నేహితులున్నప్పుడు ఒకరితోనే సమయం గడపడం కుదరచ్చు. కుదరకపోవచ్చు. ఇలాంటప్పుడు ఎదుటివారిని అపార్థం చేసుకొని విడిపోయేవారూ లేకపోలేదు.

▸ స్నేహమంటే జీవితంలో ఒక భాగం మాత్రమే ప్రేమ, పెళ్లి పేరుతో స్నేహితురాలు మీకు దూరమైనంత మాత్రాన ఆమెను అపార్థం చేసుకోవడం, నాతో అంతకుముందు లాగా గడపట్లేదని, మాట్లాడట్లేదని అనుకోవడం సరికాదు. ఇది కూడా అర్థం చేసుకోకుండా కొంతమంది తమ ఫ్రెండ్స్‌ని శాశ్వతంగా దూరం చేసుకుంటుంటారు.

▸. చాడీలు ఏ అనుబంధాన్నైనా విడదీస్తాయి. ఇద్దరి మధ్య వచ్చే మూడో వ్యక్తితోనే ఇవి అనుబంధంలో చిచ్చుపెడతాయి. ఒక్కోసారి ఈ మూడో వ్యక్తి కుటుంబ సభ్యులు/తల్లిదండ్రులు కూడా కావచ్చు. ఈ క్రమంలో మీ గురించి వారికి, వారి గురించి మీకు చెడుగా చెప్పడం, అవి నిజమే అనుకొని నమ్మి చేజేతులా తమ స్నేహాన్ని దూరం చేసుకునే వారూ కొందరుంటారు.

▸ నమ్మకం లేని చోట ప్రేమకాదు.. స్నేహమూ ఉండదు. కారణమేదైనా ఒకరిపై మరొకరు నమ్మకం కోల్పోయిన మరు క్షణం నుంచే ఇద్దరి మధ్య దూరం పెరగడం మొదలవుతుందంటున్నారు నిపుణులు. ఇది శాశ్వతంగా స్నేహాన్ని దూరం చేయచ్చంటున్నారు.

**మనసు మార్చుకోండి !**

ఇలా స్నేహబంధం వీగిపోవడానికి కారణాలు ఎన్ని ఉన్నా.. ఆ బాధ నుంచి బయటపడడం అంత సులభం కాదని చెబుతున్నారు మానసిక నిపుణులు వాళ్ల గురించే ఆలోచిస్తూ కూర్చుంటే జీవితంలో ముందుకెళ్లలేం..కాబట్టి వీలైనంత త్వరగా ఈ నెగెటివ్ ఆలోచనల్ని పక్కన పెట్టి మనసును మీకు నచ్చిన అంశాలపైకి మళ్లిస్తే.. మిమ్మల్ని కాదని వెళ్లిపోయిన వారిని త్వరగా మర్చిపోగలుగుతారు. తద్వారా మానసికంగా ప్రశాంతంగా ఉండగలుగుతారు. ఒకవేళ ఎన్ని చేసినా వాళ్లను మర్చిపోలేక మానసికంగా కుంగిపోతున్నట్లయితే మాత్రం నిపుణుల్ని సంప్రదించి, కౌన్సెలింగ్ తీసుకోవడం వల్ల ఫలితం ఉంటుంది. ❑

# పిల్లలు సరదాగా సాధించేయనివ్వండి ..



ఆహారపుటల వాట్లు, చదవుల ఒత్తిళ్లు, ఆటలాడే సమయం లేకపోవడం వంటి కారణాలతో చిన్నారుల్లో ఊబకాయం పెరుగుతోంది. అలాగని పెద్దలు వారితో పరుగు పెట్టిద్దామనో, కసరత్తులు చేయిద్దామనో ప్రయత్నిస్తే మాత్రం ససేమిరా అంటారు. అలాగని వదిలేస్తే అనేక అనారోగ్యాలు వాళ్లను చుట్టుముట్టే ప్రమాదం అంటున్నాయి అధ్యయనాలు. మరి వారిలో శారీరక శ్రమ ఎలా చేయించాలి అంటారా?

**ఆత్మవిశ్వాసాన్ని పెంచండి..** అధిక బరువు ఉన్నామని బాధపడే చిన్నారులను వెక్కిరించడం, తక్కువ చేసి మాట్లాడటం, ఇతర చిన్నారులతో పోల్చి చూపడం వంటివి వారిలో ఆత్మన్యూనతకు కారణమవుతాయి. బరువు తగ్గడం అందం కోసమో, ఇతరుల మెప్పుకోసమో కాదు. ఆరోగ్యంగా ఉండటానికి తప్పనిసరి అనే విషయం వారికి అర్థమయ్యేలా చెప్పండి అప్పుడు అర్థం చేసుకుంటారు.

**బరువులే ఎత్తాలనుకోవద్దు ..** శారీరక వ్యాయామం చేయడమంటే పెద్ద పెద్ద బరువులు మోయడం, ట్రెడ్ మిల్స్ మీద నడవడం వంటివే అవసరం లేదు. వారు మెచ్చే ఆటలో, నృత్యమో మరొకటో ఎంచుకోవచ్చు. రోజూ స్కూలు నుంచి వచ్చాక అరగంట పాటు సైకిల్ తొక్కమనండి. నీళ్లు చిన్నారులకు తరగని ఉత్సాహన్నిస్తాయి. ఉదయమో సాయంత్రమో ఓ గంట ఈత, తాడాట, వాలీబాల్, బాస్కెట్‌బాల్, దాగుడు మూతలు ఒకటేమిటి ఒళ్లు అలసేలా ఏది ఎంచుకున్నా సరే!

**పిల్లల దినచర్య పక్కాగా ఉండాలి.** దేనికదే ప్రణాళికాబద్ధంగా సాగిపోవాలి. లావెక్కిపోతున్నారంటూ కడుపు మాడ్చే ప్రయత్నం అసలే వద్దు. పోషకాలన్నీ అందేలా తప్పక చూసుకోండి. ఒత్తిడి కూడా ఊబకాయానికి కారణం అవుతుంది. దాని గురించీ తెలుసుకొని దాన్ని తగ్గించే మార్గాలను వెతికితే సరి. ❑

# అది అష్టమ అవతారం..



దశావతారాల్లో బలరామ అవతారం కృష్ణావతారానికి బదులుగా, అష్టమ అవతారంగా జగత్ ప్రసిద్ధం. జయదేవుడు 'జయజగదీశ హరే' అంటూ గానం చేసింది దీని గురించే. కృష్ణపరమాత్ముడు చెరసాలలో దేవకీ గర్భంలో ప్రవేశించడం ఒక విచిత్రం. బలరాముడి జన్మ వృత్తాంతం ఇంకో అద్భుతం మధురానగరం యాదవరాజులకు ముఖ్యపట్టణం. కంసుడు తన ముద్దుల చెల్లెలు దేవకికి వసుదేవుడితో వివాహం చేశాడు. కొత్త దంపతులను రథంలో తీసుకు వెళ్తుండగా దేవకి అష్టమ గర్భం నీ పాలిట మృత్యువని వెల్లడించింది. ఆకాశవాణి. అది విన్న కంసుడు దేవకిని చంపబోతే ఆ శివును నీకే అప్పజెస్తా నని వసుదేవుడు మాటిచ్చాడు. గండం గడిచినా, కారాగారం తప్పలేదు. హరి అనుగ్రహంతో వారికి బలరామ, కృష్ణులు జన్మించారు.న అన్నదమ్ములు ధరానికి వెన్నుదన్నుగా నిలిచారు. చెరసాలలో దేవకికి పుట్టిన ఆరుగురు శిశువులను కంసుడు వధించాడు. ఆదిశేషుడు ఏడో శిశువుగా దేవకి గర్భంలో ప్రవేశించగా, యోగమాయ ఆ గర్భాన్ని రోహితణిలో ప్రవేశపెట్టింది. ఆ తేజం బలరాముడిగా అవతరించాడు. ఆ తర్వాత దేవకి గర్భంలో విష్ణుమూర్తి, యశోద గర్భంలో ఆదిపరాశక్తి ప్రవేశించారు. కృష్ణుడు పుట్టగానే వసువేవుడు యశోదకు అప్పగించి, ఆదిశక్తిని దేవకికి ఇచ్చాడు. శిశువు గురించి విన్న కంసుడు, ఆడపిల్లనే కనికరం లేకుండా ఛేదించబోయాడు. మృత్యువు నీ కోసం గోకులంలో ఎదురుచూస్తోంది అంటూ హెచ్చరించింది ఆదిశక్తి. బలరామ కృష్ణులు ఒకేచోట పెరిగి పెద్దవారయ్యారు. ఆదిశక్తి చేసిన మహోపకారానికి, భక్తిపూర్వకంగా వసుదేవుడు భద్రదకాళి, విజయదుర ఝుఫు, వైష్ణవి, కుముంద, చండీక, కృష్ణ, మాధవి, కన్యక, మాయ, నారాయణి, ఈశాన శారద, అంబిక, ఇళ-ఇలా పద్నాలు విధాల సత్కరించాడు. అన్నీ అమ్మవారి కళారూపాలే. అలా జగన్మాత అప్పుడు, ఇప్పుడు కూడా నిత్యపూజలు అందుకుంటోంది.



ఆధ్యాత్మికం




## 'జెంటిల్‌మన్-2' ఫస్ట్ షెడ్యూల్ కంప్లీట్

మెగా ప్రొడ్యూసర్ కెటి కుంజుమోన్ , జెంటిల్‌మన్ ఫిల్మ్ ఇంటరే ్నషనల బ్యానర్‌పై జెంటిల్‌మన్ 2 చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. చేతన్ హీరోగా నటిస్తున్నారు. ఈచిత్రానికి ఎ.గోకుల్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. నయనతార చక్రవర్తి, ప్రియాలాల్ కథానాయికలు..



చెన్నై పరిసరాల్లో చిత్రీకరించారు. ఈసినిమా మొదటి షెడ్యూల్ షూటింగ్ పూర్తయిం ది.. 15 రోజులపటు జరిగిన ఈ షెడ్యూ ల్‌లో చేతన్, నయనతార చక్రవర్తి, ప్రియా లాల్, బాడవ గోపి ,సుధారాణి, సితార, శ్రీలత, కన్మణి, లొల్లు సభ స్వామినాధన్, బేబీ పద్మ రాగం, తది తరులు పాల్గొన్నారు. ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరించారు. సినిమాలో యాక్షన్ సీక్వెన్స్ మేజర్ హైలెట్‌గా ఉంటాయ న్నారు. తదుపరి షెడ్యూల్ నవంబర్ 3వ వారంలో ప్రారంభమవు తుందని తెలిపారు. చెన్నై, హైదరాబాద్, పాండిచ్చేరిలోగ్రాండ్‌గా షూటింగ్ జరుగుతుందని పేర్కొన్నారు. మిగతా షెడ్యూల్స్‌ను మలేసియా, దుబాయ్, శ్రీలంకలో జరుపుతామన్నారు.. ఆస్కార్ విజేత కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

## కంటెంట్‌ను నమ్మి తీసిన 'పిండం' : హీరో శ్రీరామ్

ప్రముఖ హీరో శ్రీకాంత్ శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన చిత్రం పిండం.. ఈసినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుబాటి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. షూటింగ్ పూర్తిచేసుకున్న ఈచిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలను జరుపుకుంటోంది.. ఇటీవల మేకర్ పిండం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయగా మంచి స్పందన వచ్చింది.. ఇపుడు టీజర్‌ను విడుదల చేశారు.. ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన



కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. హీరో శ్రీరామ్ మాట్లాడుతూ, దీనికి ముందు నాలుగు సినిమా లు స్టార్ట్‌చేశా మని, అవన్నీ ఇంకా పూర్తికాలేదన్నారు. కానీ రెండు నెలల్లో ఈసినిమా పూర్తయింద న్నారు. కరెక్టర్‌గా మొదలై కరెక్ట్‌గా పూర్తయిందని తెలిపారు. ఇ ంత మంచి నిర్మాతలను నా జీవితంలో చూడలేదన్నారు. మా దర్శకుడు చాలా క్లారిటీ ఉన్న వ్యక్తి అని చెప్పారు. ఈసినిమాలో భాగం కావటం సంతోషం గా ఉందన్నారు. కంటెంట్‌ను నమ్ముకుని చేసిన చిత్రమన్నారు. ప్రముఖ నిర్మాత కోన వెంకట్ మాట్లాడుతూ, ఈచిత్రానికి పనిచేసిన ప్రతిభావంతులైనవారు ఇండస్ట్రీలో ఉండాలన్నారు. ఈచిత్రం మంచి విజయం సాదించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత, దర్శకుడు బివిఎస్ రవి, నిర్మాత యశ్వంత్ దగ్గుమాటి, చిత్ర దర్శకుడు సాయి కిరణ్, ప్రముఖ నటుడు, దర్శకుడు అవసరాల శ్రీనివాస్, హీరోయిన్ ఖుషీ రవి తదితరులు ప్రసంగించారు. ఈచిత్రం హారర్ కథలా ఉంటుందని, ఇంతటి భయానక హారర్ చిత్రాన్ని టాలీవుడ్ ఇంతవరకూ చూడలేదని అన్నారు. కథ ఆద్యంతం ప్రస్తుతం, 1990, 1930ల్లో మూడు కాలక్రమాల్లో జరిగేదిగా ఉంటుందని మేకర్స్ తెలిపారు.

## 'హాయ్ నాన్న' ముచ్చట్లు!




నాచురల్‌స్టార్ నాని యూనిక్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ హాయ్ నాన్న.తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ పాన్ ఇండియా చిత్రం గ్లింప్స్, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. మ్యూజికల్ ప్రమోషన్స్ కూడ స్టార్ట్ అయ్యాయి. మొదటి రెండు పాటలు సూపర్‌హిట్లుగా నిలిచాయి.. తాజాగా ఈచిత్రం నుంచి మూడో సింగిల్‌ను విడుదల చేశారు. ఈపాట నవంబర్ 4న విడుదల కానుంది.. ఈసందర ్భంగా విడుదలచేసిన పోస్టర్ ఆకట్టుకుంది.. నాని, మృణాల్ ఠాకూర్ లవ్లీ కెమిస్ట్రీ ఆకట్టుకుం టోంది.. అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు.. శౌర్యున్ దర్శకత్వం వహిస్తున్నారు.. బేబి కియారా ఖన్నా నాని కుమార్తెగా కన్పించనుంది.. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై మోహన్ చెరుకూరి , డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఈఏడాది డిసెంబర్ 7న తెలుగు, తమిల, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

## బ్లాక్ బస్టర్ హిట్ అవుతుంది: విజయ్ దేవరకొండ




యంగ్ టాలెంటెడ్ దర్శకుడు తరుణ్‌భాస్కర్ దాస్యం తన మూడోచిత్రంగా క్రైమ్, కామెఈ మూవీ కీడాకోలాతో రాబోతున్నారు.. విజి సైన్మా బ్యానర్ పై ప్రొడక్షన్ నెం1గా రూపొందుతున్న ఈచిత్రాన్ని కె.వివేక్ సుదాంషు, సాయికృష్ణ గద్వాల్, శ్రీనివాస్ కౌశిక్, శ్రీపాద్ నిర్మిస్తున్నారు. హీరో రానా దగ్గుబాటి సమర్పిస్తు న్నారు. నవంబర్ 3న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. స్టార్ హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పెళ్లిచూపులు చిత్రం ద్వారా నన్ను పరిచయంచేసిన దర్శకుడు తరుణ్‌భాస్కర్ అని అన్నారు. ఈచిత్రంలో మంచి టాలెంటెడ్ యాక్టర్స్ కన్పిస్తున్నారని అన్నారు. తరుణ్‌కు తన కథలపై చాలా నమ్మకం ఉంటుదని తెలిపారు. వందశాతం అందరికీ నచ్చుతుందని తెలిపారు. నవంబర్ 3న అందరూ థియేటర్లలో చూడాలని అన్నారు. బ్రహ్మానందం, తరుణ్ భాస్కర్, రాగ్ మయూర్, చైతన్యరావు , నిర్మాత సాయికృష్ణ, నిర్మాత శ్రీపాద , రాజా గౌతమ్, వివేక్ సాగర్ మాట్లాడారు.




విక్టరీ వెంకటేష్ హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలోరూపొందుతున్న పాన్‌ఇండియా మూవీ సైంధవ్... నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకటేష్ బోయనపల్లి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, క్యారెక్టర్ లుక్స్, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా సైంధవ్ విడుదలకు కౌంట్ డౌన్ స్టార్ట్ చేస్తూ మేకర్స్ ఓ బ్రాండ న్యూ పోస్టర్‌ను విడుదలచేశారు. త్వరలో మ్యూజికల్ ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేయబోతున్నట్టు మేకర్స్ తెలిపారు. స్టార్ కంపోజర్ సంతోష్ నారాయణన్ అద్భుతమైన ఆల్బమ్ రెడీచేశారు.. త్వరలోనే ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేయబోతున్నారు.. ఈసందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో వెంకటేష్ సెలబ్రేషన్స్ మూడ్‌లో ఆనందంగా కన్పించారు.. వచ్చే ఏడాది జనవరి 13న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. నవాజుద్దీన్ సిద్ధిఖీ,శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, ఆండ్రియా జెరెమియా , బేబీసారా, జయప్రకాష్ వంటి భారీ తారాగణం కన్పించనుంది.. ఈచిత్రం కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

## నా కల నెరవేరింది: కత్రినా కైఫ్

యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆదత్యచోప్రా రూపొందిస్తున్న చిత్రం టైగర్3.. స్పైయూనివర్స్‌లో తొలి లేడీ స్పై జోయా . ఈపాత్రలో అందాల ముద్దుగుమ్మ కత్రినా కైఫ్ ఒదిగిపోయారు.. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్ టైటిల్‌పాత్రలో నటించారు. ఈభారీ బడ్జెట్ చిత్రంలో జోయా పాత్రలో కత్రినా కన్పిస్తారు.. దీపావళి సందర ్భరంగా నవంబర్ 12న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది.. మనీష్ శర్మ దర్శకుడు.. టైగర్ ఫ్రాంచైజీ మొదలైనప్పటి నుంచి ఈ పాత్రను మనం చూస్తు న్నాం.. హీరో పాత్రకు ఏమాత్రం తీసిపోని విధంగా తీర్చి దిద్దారు.. జోయా విషయానికొస్తే.. శత్రువులను చూస్తే భయపడదు. వారిపై భయంకరంగా ఎదురుదాడి చేస్తుంది.. అంతేకాఉద చాలా తెలివైందని తెలుస్తోంది.. ఈపాత్ర కత్రినా మనసుకి ఎంతో



నచ్చిది.. దీంతో ఆమె ఆ పాత్రలో ఒదిగిపోయింది.. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు.. తన దేశాన్ని లేదా కుటుంబాన్ని మానవ తావాదాన్ని కాపాడే సందర్భాల్లో ఓ మహిళ ఎలాంటి త్యాగానికైనా సిద్ధపడుతుందని టైగర్ 3లో చూపించామని, నా కెరీర్‌లో నేనుచేసిన పాత్రలో జోయా పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందన్నారు.. అమ్మాయిలు లేదా మహిళలు ఈసమాజానికి శక్తివంతమైన రక్షకులుగా వ్యవహరిస్తుంటారని, జోయా పాత్ర ధైర్యం, పట్టుదలతో ముందుకు సాగుతుందన్నారు.. యుద్ధంచేయాల్సి న సమయంలో ఆమె వెనకడుగు వేయదన్నారు. మగాళ్ల కంటే గొప్పగా ఆమె పోరాటం చేసు ఒదన్నారు.. నా పాత్రనుచాలా గొప్పగా చూపించారని, ఇలాంటి స్పై చిత్రంలో యాక్షన్‌సీక్వెన్సుల్లో నటించటంతో నా కల నెరవేరినట్టు అయ్యిందన్నారు.. నూరశాతం న్యాయంచేయటానికి ప్రయత్నించినట్టు ఆమె చెప్పుకొచ్చింది.. జోయా పాత్ర కోసం రెండు నెలలపాటు శిక్షణ తీసుకున్నానని తెలిపారు.. ప్రపంచంలోనే బెస్ట్ యాక్షన్ టీమ్‌తో కలిసి పనిచేసినట్టు తెలిపారు..

## నాగచైతన్య క్లాప్‌తో కొత్త చిత్రం ప్రారంభం

బేబి ఘన విజయంతో బ్లాక్‌బస్టర్ కాంబోగా పేరుతెచ్చుకున్నారు నిర్మాత ఎస్‌కెఎన్ , దర్శకుడు సాయి రాజేష్.. ఈ కల్ట్ బ్లాక్‌బస్టర్ కాంబినేషన్‌లో మరో కొత్త సినిమాకు శ్రీకారం చుట్టారు.



యంగ్ హీరో సంతోష్ శోభన్, సోషల్ మీడియా ఫేమ్ అలేఖ్య హీరో హీరో యిన్లుగా నటిస్తున్న ఈసినిమా సోమ వారం స్టార్ హీరో నాగచైతన్య క్లాప్‌తో ప్రారంభమైంది.. దర్శకుడు హరీశ్ శంకర్, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాత రవిశంకర్ స్క్రిప్టు అందిం చారు. .సుమన్ సాతూరి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈసినిమా ప్రారంభోత్స వానికి స్టార్ హీరో నాగచైతన్య తోపాటు పలువురు స్టార్ డైరెక్టర్లు హాజరయ్యారు.. దర్శకుడు చందు మొండేటి కెమెరా స్విచ్చాన్ చేశారు.. తొలి సన్నివేశానికి వశిష్ట మల్లిడి దర్శకత్వం వహించారు. హీరో సుశాంత్, దర్శకుడు హను రాఘవపూడి , రాహుల్ సాంకృత్యన్ మూవీ టీంకు విషెస్ తెలిపారు. నిర్మాత ఎస్‌కెఎన్ మాట్లాడుతూ, బేబి వంటి బ్లాక్‌బస్టర్ మూవీ తర్వాత ఎలాంటి సినిమా చేయాలనే ఆలోచనలో ఉండేవాళ్లమని, బేబి మేకింగ్ టైమ్‌లోనే కొన్ని కథలు అనుకున్నా మని తెలిపారు. అమృత ప్రొడక్షన్స్‌తో కలిసి ఈసినిమా చేస్తుండటం ఆనందంగా ఉందన్నారు.. నా స్నేహి తుడు సాయి రాజేష్ అద్భుతమైన రైటర్ అని, ఈ కథ విన్నప్పటి నుంచి కోర్ టీమ్ అంతా ఒకేలా హ్యాపీగా ఫీలయ్యామని అన్నారు. చిరకాల మిత్రు డు సుమన్ సాతూరి దర్శకత్వం వహించటం హ్యాపీగా ఉందన్నారు. కార్యక్రమంలో హీరో సంతో ష్ శోభన్, దర్శకుడు సాయి రాజేష్, సుమన్ సాతూరి, హీరోయిన్ అలేఖ్య హారిక, సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్ తదితరులు మాట్లాడారు.

## ఒకేసారి ఐదు సినిమాలు సంచలనం

### 'ఉపేంద్ర గాడి అడ్డా' ప్రీరిలీజ్ వేడుకలో బ్రహ్మానందం

ఒక సినిమా తీయటానికి కింద మీద పడుతునన ఈ రోజుల్లో ఒకేసారి ఐదు సినిమాలు తీస్తుండటం నిజంగా ఓ సంచలనం అని ప్రముఖ హాస్యనటుడు బ్రహ్మానందం అభివర్ణించారు.. కంచర్ల ఉపేంద్ర హీరోగా, సావిత్రి కృష్ణ హీరోయిన్‌గా, ఆర్యన్ సుభాస్ ఎస్‌కె దర్శకత్వంలో ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మించిన ఉపేంద్ర గాడి అడ్డా.. ప్రీరిలీజ్ వేడుకను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఇదే బ్యానర్‌లో ఇదే హీరోతో తీస్తున్న అయిదు సినిమాల టీజర్లను విడుదలచేశారు. బ్రహ్మానందం మాట్లాడుతూ, మా అబ్బాయి



కూడా హీరో అనే విషయం తెలిసిందే అన్నారు. ఇలాంటి కొత్త హీరోలను ఆశీర్వదించినపుడు మా అబ్బాయిని కూడా భగవంతుడు ఆశీర్వదిస్తాడనే ఉద్దేశ ్యంతోనే ఈ వేడుకు వచ్చానన్నారు. కుమారుడిని హీరోగా పరిచయం చేయటమే కాదు. ఒకేసారి ఈచిత్ర నిర్మాత అచ్యుతరావు ఒక ఫ్యాక్టరీలాగా ఒకేసారి అయిదు సినిమాలు తీస్తుండటం అభినందనీయం అన్నారు. నిర్మాత అచ్యుతరావు మాట్లాడుతూ, మంచి కథలను ఎంపిక చేసుకుని, టాలెంట్‌ను గుర్తించి మరీ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈసినిమాలను తీస్తున్నామని తెలిపారు. నవంబర్ నుంచి ప్రతి నెలా ఒక సినిమాను విడుదల చేస్తామన్నారు.. ఎన్నోఏళ్లుగా విశాఖలో మా ట్రస్టు ద్వారా సంక్షేమ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. సినిమాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రజా సేవా కార్యక్రమాలకు వెచ్చించదల్చుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో కంచర్ల ఉపేంద్ర, దర్శకుడు ఆర్యన్ సుభాస్ ఎస్‌కె, హీరోయిన్ సావిత్రి కృష్ణ, సహనిర్మాతలు కంచర్ల సుబ్బలక్ష్మి, కంచర్ల సునీత తదితరులు పాల్గొన్నారు.

## 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' నుంచి మరో పాట

సుహాస్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం అంబాజీపేట మ్యారేజి బ్యాండు.. ఈచిత్రాన్ని జీఏ2 పిక్చర్స్ , దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహిస్తు న్నారు.. కామెడీ డ్రామా కథతో తెరకెక్కుఓంది.. ఈచిత్రం జనవరిలో విడుదల కానుంది.. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఈచిత్రం నుంచి ఫస్ట్‌సింగిల్ గుమ్మా. సాంగ్‌ను



విడుదల చేశారు.. నిర్మాత దీపక్ మాట్లాడుతూ, మా బ్యానర్ నుంచి వస్తున్న మరో గుడ్ మూవీ అన్నారు. సినిమా అవుట్ పుట్ బాగా వచ్చిందన్నారు. మూవీని జనవరిలో రిలీజ్ చేయబోతున్నామని తెలి పారు.. అల్లు అరవింద్‌గారు చిత్రాన్నిచూసి అభినందించినట్టు తెలిపారు. నిర్మాత ఎస్‌కెఎన్ మాట్లాడుతూ, మంచి మూవీస్ ఎప్పుడొచ్చినా మనం చూస్తామని, సినిమా లవర్స్ కేవలం పెద్ద సినిమాలే చూడాలని అనుకోరని, వాటితోపాటు మంచి కాన్సెప్ట్ ఉన్న చిన్న సినిమాలను చూస్తార న్నారు. ఈచిత్రంలో మంచి కంటెంట్ ఉందన్నారు. సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు శేఖర్ చంద్ర, నటుడు జగదీష్, నటుడు నితిన్, కొరియోగ్రాఫర్ మోయిస్, హీరో సుహాస్, హీరోయిన్ శివాని నాగరం మాట్లాడారు.

**'మా ఊరి పొలిమేర' చిత్రంతో దర్శకుడిగా నిరూపించుకున్న దర్శకుడు డాక్టర్ అనిల్ విశ్వనాథ్, తాజాగా ఆయన రూపొందించిన చిత్రం మా ఊరి పొలిమేర 2.. పొలిమేర చిత్రానికి ఇది సీక్వెల్. సత్యం రాజేష్, కామాక్షి భాస్కర్ల జంటగా నటించారు. గౌరి కృష్ణ నిర్మాత.. నవంబర్ 3న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ప్రముఖ పంపిణీదారుడు వంశీ నందపాటి ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. సోమవారం చిత్ర దర్శకుడు డాక్టర్ అనిల్ విశ్వనాథ్ మీడియాతో మాట్లాడారు.**

**చిన్న చిత్రానికి సీక్వెల్ చేయటానికి కారణం?**
కథ రాసుకున్నపుడే తప్పనిసరిగా సీక్వెల్ చేద్దామని అనుకున్నాం. కథలో ఉన్న సీరియస్‌నెస్, ఇంకా చెప్పాలనుకున్న కథ మిగిలిపోవటంతో పార్ట్ 2లో చెబుదామని అనుకున్నా.. ఎక్కడైతే పార్ట్1 ముగిసిందో. స్టార్2 అక్కడే మొదలవుతుంది..

**ప్రచార చిత్రాలు చూస్తుంటే కార్తికేయ చిత్రానికి పొలిమేరకు పోలిక ఉన్నట్టు అన్పిస్తుంది?**
సినిమా విడుదల తర్వాత కార్తికేయకు మా కథకు ఎటువంటి సంబంధం లేదని తెలుస్తుంది. గుడి అనే కామన్ పాయింట్ తప్ప కార్తికేయ చిత్రానికి మా చిత్రానికి ఎటువంటి సంబంధం లేదు.



## అపుడు నాలో మరింత నమ్మకం పెరిగింది

**మొదటి పార్ట్‌లో ఊహించని ట్విస్టులు ఉంటాయి.. పతాక సన్నివేశాలు కూడ చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుంది.. పార్ట్2లో ఎటువంటి ట్విస్టులు ఉంటాయి?**
మొదటి పార్ట్ చూసిన వాళ్లు అందులోని ట్విస్టులను బాగా ఎంజాయ్ చేశారు.. పార్ట్2పై వాళ్లలో అంచనాలు పెరిగా యి.. అందుకే పార్ట్ 2 స్క్రీన్‌ప్లేను మరింత బలంగా తయారు చేసుకున్నాను.. ఈచిత్రంలో ప్రేక్షకులు, ఊహించని ఎనిమిది ట్విస్టులు ఉంటాయి.. తప్పకుండా పార్ట్1కు మించే విధంగా దాంతో పోల్చితే దాదాపు పది రెట్ల థ్రిల్‌ను ఫీలవుతారు. పతాక సన్నివేశాలుషాకింగ్‌గా ఉంటాయి.. పొలిమే 3 కూడ ఉంటుందని ప్రకటించాను.. దీనికి సంబంధించిన కథ కూడ రెడీగా ఉంది.

**మా ఊరి పొలిమే పార్ట్1కు మీకు లభించిన కాంప్లిమెంట్స్?**
వాస్తవంగా పార్ట్1 ఒటిటిలో విడుదల కావటంతో నాకు పెద్దగా స్పందన తెలియలేదు.. మేం ఎటు వంటి ప్రచారం లేకుండానే చిత్రాన్ని ఓటిటిలో విడుదలచేశాం... సినిమా చూసిన తర్వాత చాలా మంది బాగుందని సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టారు.. సీనియర్ నటుడు శుభలేఖ సుధాకర్ ఫోన్ చేసి అభినందించారు. ఆయన దర్శకుడిగా నీకు మంచి భవిష్యత్ ఉంది అని చెప్పటంతో నాలో నాపై మరింత నమ్మకం పెరిగింది.

**సత్యం రాజేష్ ఈచిత్రాన్ని ఓన్ చేసుకుని చేశాడని అన్పిస్తుంది?**
సత్యం రాజేష్ ఎంతో తపన పడే వ్యక్తి. నటుడిగా ఎటువంటి పాత్రను ఇచ్చిన చేయగలడు.. సత్యం రాజేష్ దర్శక, నిర్మాతల పట్ల ఎంతో గౌరవం ఉన్న వ్యక్తి.

**మా ఊరి పొలిమేర 2 థియేటర్‌లోనే విడుదల చేద్దామని అనుకున్నారా?**
ఈసినిమాను థియేటర్‌లోనే విడుదల చేద్దామని అనుకున్నాం అన్నకున్నట్టుగానే సినిమాను చేశాను.. నిర్మాత ఎక్కడా రాజీపడకుండా ఖర్చుపెట్టాడు. ఇపుడు వంశీ నందిపాటిగారి సహకారంతో చాలా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నాం.. బన్నీవాస్ గారు చూడటం ఆయనకు నచ్చటంతో మా సినిమా పెద్ద రేంజ్‌కు వెళ్లింది.. ఈసినిమాకు వీరి వాళ్లే మంచి బజ్ ఏర్పడింది.

**ఈచిత్ర కథానాయిక కామాక్షి మీ దర్శకత్వ శాఖలో భాగం చేసుకోవటానికి కారణం?**
ఆమెకు దర్శకత్వం మీద ఆసక్తి ఉండటంతో నేనుకూడ ఓకే అన్నారు.. మొదట్లో పెద్దగా నమ్మలేదు.. తర్వాత ఆమె ప్రతిభ చూసి నాకు నమ్మకం పెరిగింది. తెలుగులో ఫీమేల్ డైరెక్టర్స్ కూడ తక్కువే..ఆమె తప్పకుండా తెలుగులో మంచి దర్శకురాలు అన్పించుకుంటుందనే నమ్మకం ఉంది..

**మీ తదుపరి చిత్రం?**
పొలిమేర 3 కంటే ముందు మరో సినిమా చేయాలనుకుంటున్నాను.. ఎందుకంటే వెంటనే పొలిమేర 3 చేస్తే నన్ను అందరూ చేతబడుల దర్శకుడు అంటారేమో (నవ్వుతూ)

# సుస్థిర సర్కారుతో దేశాభివృద్ధి వేగవంతం



## ప్రధాని నరేంద్రమోడీ

**జైపూర్, అక్టోబరు 30:** సుస్థిరమైన ప్రభుత్వాల వల్లనే దేశాభివృద్ధి వేగంగా జరుగుతుందని ప్రధాని మోడీ అన్నారు. కచ్చితమైన మెజార్టీతోప్రభుత్వాల ఏర్పాటు ప్రజాశక్తితో సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజలు సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం వల్లే వేగంగా అభివృద్ధి జరుగుతోందని ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు దక్కుతున్నాయని ప్రధాని మోడీ అన్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని గుజరాత్‌లో పర్యటిస్తున్నారు. ఇందులోభాగంగా సోమవారం మెహసానా జిల్లాలో రూ.5,950కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఖచ్చితమైన నిర్ణయంతో గుజరాత్ ప్రజలు కొన్నేళ్లుగా సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం వల్లనే రాష్ట్ర అభివృద్ధి పథంలో పయనిస్తోందని ప్రధాని అన్నారు. 'మీరు నన్ను ప్రధానిగా కంటే మీ నరేంద్రభాయ్ ఒకసారి ప్రతిజ్ఞ చేశాడంటే. తప్పకుండా దాన్ని నెరవేరుస్తాడని మీ అందరికి తెలుసు. దేశం కూడా వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటుందంటే .. దానికి కారణం కేంద్రంలో కచ్చితమైన మెజారిటీతో ప్రభుత్వాన్ని నెలకొల్పేందుకు అవకాశం కల్పించిన ప్రజాశక్తే అని ప్రధాని తెలిపారు. అంతకు ముందు బనస్కాంత జిల్లా అంబాజీ నగరంలో ఉన్నఅంబాజీ ఆలయంలో ప్రధాని ప్రత్యేక పూజలు చేశారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాం.. సిసోడియాకు సుప్రీంలో చుక్కెదురు

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆప్ నేత, ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు సుప్రీంకోర్టులో చుక్కెదురయ్యింది. సిసోడియా బెయిల్ పిటిషన్‌ను సుప్రీం ధర్మాసనం సోమవారం తిరస్కరించింది. లిక్కర్ స్కాంలో నగదు లావాదేవీలు జరిగినట్లు దర్యాప్తు సంస్థలు ఆధారాలు చూపాయని, ఈ తరుణంలో సిసోడియాకు బెయిల్ ఇవ్వడం కుదరదని ధర్మాసనం తేల్చిచెప్పింది. రూ.338 కోట్ల నగదు బదిలీపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఇడి అనేక ఆధారాలను సమర్పించిందని బెయిల్ పిటిషన్‌పై జరిగిన వాదనల సందర్భంగా సుప్రీం కోర్టు తెలి పింది. దీనికి సంబంధించిన ఇప్పటికే విచారణ మొదయ్యిందని, ఈ దశలో బెయిల్ ఇవ్వడం వల్ల కేసు విచారణపై ప్రభావం చూపు తుందని సుప్రీం కోర్టు పేర్కొంది. అయితే ఈ కేసు విచారణ ఆరు నుంచి ఎనిమిది నెలలలోపు పూర్తి చేయాలని దర్యాప్తు సంస్థల అధికారులను ధర్మాసనం ఆదేశించింది. ఒకవేళ విచారణ నిదానంగా సాగినా, ఆలస్యమయినా సిసోడియా మూడు నెలలలోపు మళ్లీ బెయిల్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని సుప్రీం కోర్టు సూచించింది. లిక్కర్ స్కాంలో ఈ యేడాది ఫిబ్రవరి 26న సిసోడియాకు సిబిఐ అరెస్టు చేయడం తెలిసిందే.



## ఐక్యరాజ్యసమితిలో ఓటింగ్‌కు దూరంపై

# కేంద్రం వైఖరిని తప్పుబట్టిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య ఉద్రిక్తల నేపథ్యంలో గాజాకు మానవతా సాయంపై ఐక్యరాజ్యసమితిలో ప్రవేశపెట్టిన తీర్మానంపై జరిగిన ఓటింగ్‌కు భారత్ దూరంగా ఉండడాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. ఈ మేరకు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ కేంద్రం వైఖరిని తప్పుబట్టారు. కాంగ్రెస్ పార్టీ హమాస్ దాడులను తీవ్రంగా ఖండించిందని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ ప్రతీకార దాడులతో గాజాలోని అమాయక ప్రజలు నిస్సహాయులుగా మారిపోయారని అన్నారు. ఇజ్రాయెల్‌తో శాంతియుతంగా కలిసుండేందుకు, పాలస్తీనా సార్వభౌమత్వం కోసం సుదీర్ఘ చర్చలకు మద్దతు ఇవ్వడమే కాంగ్రెస్ పార్టీ వైఖరిగా పేర్కొన్నారు. 'ఇజ్రాయెల్-పాలస్తీనాల మధ్య న్యాయం జరగకుండా శాంతి నెలకొనే అవకాశం లేదు. జెరూసలెం సహా పశ్చిమ ప్రాంతంలో ఇజ్రాయెల్ ప్రజలు పాలస్తీనా వాసులకు వారి సొంత ప్రాంతాల నుంచి వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇరు దేశాలతో ఉన్న స్నేహబంధాన్ని గౌరవిస్తుంది. ఇజ్రాయెల్‌కు సంఘీభావం ప్రకటించే క్రమంలో పాలస్తీనా వాసుల హక్కుల గురించి ప్రధాని ప్రకటన చేయలేదని సోనియా ధ్వజమెత్తారు.

# అల్‌షిఫా ఆస్పత్రి సమీపంలో బాంబుల వర్షం

● గాజాలో 8 వేలకు చేరిన మృతుల సంఖ్య

**దెయిర్ అల్-బలా, అక్టోబరు 30:** గాజాలోని ఏ ప్రాంతాన్నీ ఇజ్రాయెల్ వదలడం లేదు. అనుమానం ఉన్న ప్రతిచోటా బాంబులతో విరుచుకుపడుతోంది. అది ఆస్పత్రి అయినా, శరణార్థి శిబిరం అయినా సమీపంలోనే బాంబుల వర్షం కురిపిస్తోంది. గాజాలోనే అతిపెద్దదైన అల్ షిఫా ఆస్పత్రి సమీపంలో ఆదివారం భారీగా దాడులు చేసింది. ఆస్పత్రి నిండా రోగులతోపాటు.. సురక్షితమన్న భావనతో వేలమంది పాలస్తీనా వాసులు ఆశ్రయం పొందుతున్నారు. ఆస్పత్రి కింద ఉన్న సొరంగంలో హమాస్ ఉగ్రవాదులు ఉన్నారని ఈ దాడులు చేశామని ఇజ్రాయెల్ అంటోంది. ఆదివారం ఉదయానికి గాజాలో కమ్యూనికేషన్ వ్యవస్థను పునరుద్ధరించారు. ఇటు భూతల దాడులూ కొనసాగుతున్నాయి. అటు ఇజ్రాయెల్‌పైకి హమాస్ మిలిటెంట్లు రాకెట్లను ప్రయోగిస్తూనే ఉన్నారు.

**ఖైదీలను వదిలితే బందీలను విడుదల చేస్తాం : హమాస్**

ఇజ్రాయెల్ జైళ్లలో ఉన్న వేల మంది పాలస్తీనీయులను విడిచిపెడితే తమ వద్ద బందీలుగా ఉన్న వారిని వదిలేస్తామని హమాస్ నేత యహ్యా సిన్వర్ ప్రకటించారు. దీనిని ఇజ్రాయెల్ సైనిక అధికార ప్రతినిధి డేనియల్ హగారి తోసిపుచ్చారు. ఇది మానసిక తీవ్రవాదమని వ్యాఖ్యానించారు. నెతన్యాహూ కూడా బందీలను అందరినీ వెనక్కి తీసుకొస్తామని తెలిపారు.

**పెరుగుతున్న మృతులు**

గాజాలో ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఇప్పటిదాకా 8,005 మంది మరణించారని హమాస్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదివారం వెల్లడించింది. దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్‌లో ఆదివారం ఇజ్రాయెల్ వైమానిక దాడిలో రెండతస్తుల భవనం ధ్వంసమైంది. ఈ ఘటనలో 13 మంది మరణించారు. అందులో ఒకే కుటుంబానికి చెందిన 10 మంది ఉన్నారు.



**గోదాము లూటీ**

గాజాలోని ఐక్యరాజ్య సమితి గోదామును ఆదివారం వేల మంది పాలస్తీనీయులు లూటీ చేసి పిండిని, ఇతర ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లారు. ఇవన్నీ స్థానికంగా ఉన్న పాఠశాలల్లో ఆశ్రయం పొందుతున్న వారికి ఉద్దేశించినవి. శనివారం కూడా నాలుగు కేంద్రాల్లో సామగ్రిని అపహరించారని ఐరాస ప్రతినిధి వెల్లడించారు.

**సామాన్య పౌరుల్ని రక్షించండి:**

**ఇజ్రాయెల్ పిఎంకు బైడెన్ ఫోన్**

**వాషింగ్టన్:** తమ దేశంలో ఉగ్రదాడికి పాల్పడిన హమాస్‌ను భూస్థాపితం చేసే లక్ష్యంతో గాజా నగరంపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. అటు వైమానిక, భూతల దాడుల వల్ల ఇటు కనీస సదుపాయాలు అందక గాజాలోని సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు. దాంతో ఎటువంటి అవాంతరాలు లేకుండా ఆ నగర ప్రజలకు మానవతా సాయం అందేలా చూడాలని ప్రపంచ నేతలు పిలుపునిస్తున్నారు. ఈ క్రమంలోనే అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు. హమాస్ మిలిటెంట్లు, పౌరులకు మధ్య తేడాను గుర్తించడం ద్వారా గాజాలోని అమాయక ప్రజలను రక్షించాల్సిందేనని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు సూచించారు. 'ఇజ్రాయెల్‌కు తనను తాను రక్షించుకునే హక్కు ఉంది. పౌరుల ప్రాణాలను రక్షించే అంతర్జాతీయ చట్టాలను అనుగుణం గానే ఇజ్రాయెల్ వ్యవహరించాలి. హమాస్ మిలిటెంట్లు, పౌరులకు మధ్య తేడాను గుర్తించడం ద్వారా గాజాలోని పౌరుల్ని రక్షించాలి' అని నెతన్యాహుకు బైడెన్ ఫోన్‌కాల్ ద్వారా సూచించారు. సామాన్య పౌరులు మిలిటరీ లక్ష్యాలు కాకూడదంటూ యుఎస్ జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలీవాన్ మీడియాతో వ్యాఖ్యానించిన నేపథ్యంలో బైడెన్ స్పందన వచ్చింది.

# రేపు ఇండో-బంగ్లా రైలు, విద్యుత్ ప్రాజెక్టు ప్రారంభం

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** ఇండో-బంగ్లా రైలు, పవర్ ప్రాజెక్టు నవంబరు 1న ప్రారంభించనున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, బంగ్లాదేశ్ షేక్ హసీనా నవంబరు 1న రెండు రైల్వే ప్రాజెక్టులు, మెగా పవర్ ప్లాంట్‌ను ప్రారంభించనున్నారు. బంగ్లాదేశ్ ఖుల్నా డివిజన్‌లోని రాంపాల్ వద్ద 1320 మెగావాట్ల మైత్రీ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు, 15.064 కిమీ అఖౌరా-అగర్తలా రైల్ లింక్ ప్రాజెక్టు, 86.87 కిమీ ఖుల్నా-మోంగ్లా పోర్ట్ రైలు లైన్ ప్రాజెక్టులను వారు ప్రారంభించనున్నారు. అఖౌరా-అగర్తలా కొత్త రైలు మార్గంలో 5.05 కి.మీ.లు భారతదేశంలో, 10.014 కి.మీ.లు బంగ్లాదేశ్‌లో ఉంటుంది. పశ్చిమ త్రిపురలోని నిశ్చింతపూర్ వద్ద అంతర్జాతీయ ఇమ్మిగ్రేషన్ స్టేషన్ ద్వారా బంగ్లాదేశ్‌లోని అఖౌరాను కలుపుతోంది. త్రిపుర, అసోం, మిజోరాం దక్షిణ భాగం రైలు ద్వారా కోల్‌కతాకు వెళ్లడానికి 22 గంటల ప్రయాణాన్ని ఆదా చేస్తుంది.

# ఖతార్‌లో ఉరిశిక్ష పడిన వారిని విడిపిస్తాం

## బాధిత కుటుంబాలను కలిసిన విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** ఖతార్‌లో ఉరిశిక్ష ఎదుర్కొంటున్న ఎనిమిది మంది నౌకాదళ మాజీ అధికారులను విడిపించేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. సోమవారం ఆ బాధిత అధికారుల కుటుంబసభ్యులను కలిసిన ఆయన, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ విషయాన్ని జైశంకర్ తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. 'ఖతార్ నిర్బంధంలో ఉన్న 8 మంది భారతీయుల కుటుంబాలను సోమవారం ఉదయం కలిశాను. ఈ కేసుకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిచ్చినట్లు వారికి తెలియజేశా. ఆ కుటుంబాల ఆవేదన, ఆందోళన మాకు అర్థమవుతోంది. వారి విడుదలకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తోంది. ఆ కేసు వివరాలను ఎప్పటికప్పుడు బాధిత అధికారుల కుటుంబ సభ్యులకు తెలియచేస్తాం' అని జైశంకర్ రాసుకొచ్చారు. గూఢచర్యం ఆరోపణలపై ఎనిమిది మంది భారత నౌకాదళ మాజీ అధికారులకు ఖతార్ కోర్టు ఇటీవల మరణశిక్ష విధించిన విషయం విదితమే. ప్రైవేటు భద్రతా సంస్థ అల్ దహ్రాలో పనిచేస్తున్న వీరిని గతేడాది ఆగస్టులో గూఢచర్యానికి పాల్పడుతున్నారన్న అభియోగాల కేసులో అదుపులోకి తీసుకున్నారు. దీనిపై ఇటీవల కేంద్ర విదేశాంగ శాఖ స్పందిస్తూ, ఈ కేసుపై న్యాయ పోరాటం చేస్తామని వెల్లడించారు. ఉగ్రవాదులకు భారత్ అతిపెద్ద బాధిత దేశమని, అందుకే ఉగ్రవాదాన్ని మనం బలంగా వ్యతిరేకిస్తున్నామని జైశంకర్ అన్నారు. ఇటీవల ఐక్యరాజ్యసమితిలో గాజాపై ఇజ్రాయెల్ దాడికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన తీర్మానంపై భారత్ ఓటింగ్‌కు దూరంగా ఉన్న విషయం విదితమే. అందులో హమాస్ దాడిని ప్రస్తావించకపోవడమే భారత్ గైర్హాజరీకి కారణమైంది. అయితే దీనిపై రాజకీయంగా విమర్శలు వ్యక్తమవుతున్న వేళ, జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఇక 'వందే సాధారణ్' రైళ్లు!

**ముంబయి, అక్టోబరు 30:** రిజర్వేషన్‌లేని ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా వందేసాధారణ్ రైళ్లను భారతీయ రైల్వే తీసుకొస్తుంది. ఈ వారంలో వీటి ట్రైల్‌రన్ నిర్వహించనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన వందేభారత్ రైళ్లు దేశంలోని పలు రాష్ట్రాల్లోని ముఖ్య నగరాలను అనుసంధానిస్తూ సర్వీసులను అందిస్తున్నాయి. ఇప్పటి వరకు 34 వందే భారత్ రైళ్లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. త్వరలో వందేభారత్ స్లీపర్ రైళ్లు పట్టాలెక్కనున్నాయి. వందే సాధారణ్ రైలు ముంబయిలోని వాడి బందర్ యార్డుకు చేరుకుంది. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. వందేసాధారణ్‌లో మొత్తం 22 కోచ్‌లు ఉంటాయి. వీటిలో ఎనిమిది అన్ రిజర్వేడు బోగీలు 12 స్లీపర్ బోగీలు కాగా, మిగిలిన రెండు లోకో మోటివ్‌లు పుష్-పుల్ విధానంలో రైలు పనిచేస్తుంది. గంటకు 130 కి.మీ. వేగంతో ఈ రైలు ప్రయాణిస్తుంది. తొలి రైలు ఢిల్లీ -ముంబయి మధ్య నడపనున్నారు.

# మహారాష్ట్ర స్పీకర్‌కు 'సుప్రీం' మళ్లీ గడువు

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల కేసు

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ శివసేన వర్గాలు దాఖలు చేసిన పిటిషన్లపై మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నార్వేకర్ ఎడతెగని జాప్యం చేస్తుండటంతో ఇప్పటికే రెండుసార్లు తీవ్రంగా మందలించిన సుప్రీం కోర్టు సోమవారం నాడు కీలక నిర్ణయం తీసుకుంది. అజిత్ పవార్ వర్గంపై శరద్ పవార్ ఎన్‌సీపీ వర్గం దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై కూడా ఇదే సమయంలో నిర్ణయం తీసుకుంది. శివసేన వర్గాల పిటిషన్లపై ఈ ఏడా డిసెంబర్31వ తేదీలోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గడువు విధించింది. శివసేన వర్గాల క్రాస్-పిటిషన్లపై స్పీకర్ 2024 జనవరి 31వ తేదీలోగా నిర్ణయం తీసుకుంటారని మహారాష్ట్ర స్పీకర్ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మోహతా కోర్టుకు విన్నవించారు. దీనిపై సీజేఐ డీవై చంద్రచూడ్ స్పందిస్తూ, 2023 డిసెంబర్31లోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ పవిత్రతను కాపాడాలని స్పష్టం చేశారు. డిసెంబర్31వ తేదీ నాటికి ప్రొసీడింగ్స్ మొత్తం పూర్తి చేయాలని ఆదేశాలిచ్చారు. జస్టిస్ ఎస్‌బీ షర్దివాలా, జస్టిస్ మనో జ్ మిశ్రా కూడా ఈ ధర్మాసనంలో ఉన్నారు. ఎన్‌సీపీ శరద్ పవార్ గ్రూప్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపైనా 2024 జనవరి 31వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.

**'పొలిటికల్ ఫండింగ్ గురించి తెలుసుకునే హక్కు పౌరులకు లేదు'**

రాజకీయ పార్టీలకు వచ్చే ఎలక్టోబాండ్ల గురించి సమాచారం తెలుసుకునే హక్కు పౌరులకు లేదని అటార్నీ జనరల్ సుప్రీం కోర్టుకు తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1) ప్రకారం ఆ హక్కులేదని అటార్నీ వెంటరమణి వెల్లడించారు. ఎలక్టోరల్ బాండ్లస్కీమ్‌ను సుప్రీం ముందు సమర్థించుకున్నది. ఆంక్షలు లేకుండా ఎటువంటి విషయాన్ని తెలుసుకోలేమని అటార్నీ తన స్టేట్మెంట్‌లో సుప్రీంకు తెలిపారు.

# రైల్వే శాఖను వెంటాడుతున్న వరుస ప్రమాదాలు

● నిన్నటి వరకు మానవ తప్పిదాలు.. నేడు సిగ్నలింగ్ వైఫల్యం



**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** ఎపిలోని విజయనగరం జిల్లాలో ఆదివారం జరిగిన ఘోర రైలుప్రమాదం రైల్వేలో భద్రతను మరోసారి ప్రశ్నార్థకం చేసింది. గత జూన్ నెలలో ఒడిషాలోని బాలాసోర్ జిల్లా బహనాగ్ స్టేషన్‌లో జరిగిన ఘోర దుర్ఘటనను మరువకముందే అదే తరహాలో ఒక రైలును మరోరైలు ఢీకొన్న ఉదంతం దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. బహనాగ్ ఘటన తరువాత ఇటువంటివి పునరావృత్తం కానివ్వమని రైల్వే శాఖ చెప్పడం తెలిసిందే. రెండు ప్రమాదాలకు సిగ్నలింగ్ వ్యవస్థ వైఫల్యం కావడం గమనార్హం. సామూహిక రవాణా వ్యవస్థలో ప్రపంచంలోనే రెండస్థానం దేశంలో మొదటిగా వున్న భారతీయ రైల్వేలో నిన్నటి వరకు మానవ తప్పిదాల వల్ల ప్రమాదాలు జరగగా ఇప్పుడు సిగ్నలింగ్ వ్యవస్థల వైఫల్యం కారణంగా వరుస దుర్ఘటనలు వెలుగు చూడసాగాయి. గత జూన్ నెలలో ఒడిషాలోని బహనాగ్‌లో సిగ్నలింగ్ వ్యవస్థ వైఫల్యంకారణంగా కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ఏకంగా ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొంది. బహనాగ్ దుర్ఘటనను ప్రజలు ఇంకా మరచిపోకముందే విజయనగరం జిల్లాలో ఆదివారం రాత్రి కంటకాపల్లి వద్ద సిగ్నల్ కోసం ఎదురుచూస్తున్న ఓ ప్యాసింజర్ రైలును వెనకాలే వేగంగా వచ్చిన మరో ప్యాసింజర్ రైలు ఢీకొంది. ఈ ఘటన ఎలా జరిగిందనే దానిపై రైల్వే శాఖ ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదు. దీనిపై ఎపి సిఎం జగన్ సైతం అనేక అనుమానాలను లేవనెత్తడంతోపాటు రైల్వే శాఖ వైఫల్యాలను ఎండగట్టారు. ఒకే మార్గంలో ఒకదాని వెనకాల మరో రైలు రావడం అనేది ప్రమాదకరమైనదిగా తెలిసినా ఈ విషయంలో రైల్వే అధికారులు ఏం చేస్తున్నారనే దానిపై ఇంతవరకు ఏమీ తెలియరాలేదు. అయితే ప్రమాదానికి గురైన రెండు రైళ్లు ప్యాసింజర్ రైళ్లే కావడం, ఇందులో ఒకటి ఆగి వుండడం, రెండవది పరిమిత వేగంతోనే రావడంతో కేవలం కొన్ని బోగీలే పట్టాలు తప్పాయి. ఇదే సమయంలో ఆగివున్న గూడ్స్ రైలు బోగీలపై కొన్ని బోగీలు పడినా వాటివల్ల ప్రాణ నష్టం పెద్దగా లేకపోవడం అదృష్టంగా చెప్పాలి. బహనాగ్ దుర్ఘటనలో దెబ్బతిన్న పట్టాలను సరిచేసేందుకు మూడురోజుల సమయం పట్టగా విజయనగరంలో 19 గంటలకే ఇది పూర్తి చేశారు.

**గాలిలో దీపంలా రైలు ప్రయాణం**

నాలుగు నెలల వ్యవధిలో బహనాగ్, విజయనగరంలో జరిగిన రెండు రైలు దుర్ఘటనలు రైలు ప్రయాణం గాలిలో దీపంలా మారిందని చెప్పాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. బహనాగ్ తరువాత దేశ వ్యాప్తంగా కొన్ని రైలు దుర్ఘటనలు జరిగాయి. అయితే ఇవన్నీ గూడ్స్ రైళ్లు కావడం, ఈ ప్రమాదాలకు సిగ్నలింగ్ వైఫల్యం, సిబ్బంది తప్పిదాలు కావడం విశేషం. ఇటీవల కాలంలో రైల్వే శాఖలో భద్రతకు పెద్దపీట వేయడంతో పాటు అనేక చర్యలు చేబట్టిన తరువాత ప్రమాదాల సంఖ్య తగ్గిందని గణాంకాలు చెబుతున్నా ఇవన్నీ తూచ్ అని వరుస ప్రమాదాలు చెబుతున్నాయి. రైల్వేలో ప్రమాదాలు తగ్గినట్లు అధికారులు చెబుతున్నా బహనాగ్, విజయనగరం దుర్ఘటనలు రైల్వేలో భద్రత అంతా డొల్లగా తేలిపోయింది. ఈ రెండు దుర్ఘటనలకు సిగ్నలింగ్ వ్యవస్థలో లోపం వుందని ప్రాథమిక విచారణలో తేలింది. రైల్వేలో ఇటీవల కాలంలో సిగ్నలింగ్ వ్యవస్థ అంతా ఆటోమేటిక్‌గా మారింది. గతంలో మాన్యువల్‌గా వున్నదానిని ఆటోమేటిక్‌గా మార్చి సమయపాలనను పెంచారు. అంతవరకు బాగానే వున్నా ఆటోమేటిక్‌గా మారిన సిగ్నలింగ్ వ్యవస్థను నిపుణులైన వారు నిత్యం పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా వుందని ఉద్యోగ సంఘాల నేతలు అంటున్నారు. రైల్వే ఉద్యోగుల స్థానంలో కాంట్రాక్ట్ పద్ధతిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగు లను నియమించుకుంటున్నారని ఉద్యోగ సంఘాల నేతలు మండిపడుతున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు సరైన శిక్షణ వుండడం లేదన్నారు.

# ఎక్కువ వాహనాలున్న నగరాల్లో హైదరాబాద్‌ది ఐదోస్థానం

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** దేశంలోని ఎక్కువ వాహనాలు ఉన్న ప్రధాన నగరాలలో హైదరాబాద్ 5వ స్థానంలో ఉంది. బెంగుళూరు, చెన్నై, ఢిల్లీ, ముంబై తర్వాత ఎక్కువ వాహనాలు ఉన్న నగరాల జాబితాలో హైదరాబాద్ ఒకటిగా నిలిచింది. బెంగుళూరు నగరంలో 1.1 కోట్ల వాహనాలు ఉండగా, ఢిల్లీలో 79 లక్షల వాహనాలు ఉన్నాయి. హైదరాబాద్ నగరంలో 77.4 లక్షల వాహనాలు ఉన్నాయి. రవాణా శాఖ లెక్కల ప్రకారం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లాల్లో 56.9 లక్షల బైక్‌లు, 14.1 లక్షల నాలుగు చక్రాల వాహనాలు రిజిస్టర్ అయ్యాయి. మొత్తంగా హైదరాబాద్ నగరంలో 77. 4 లక్షల రిజిస్టర్ అయిన వాహనాలు ఉండగా, ఇందులో 1.07 లక్షల ఆటో రిక్షాలు, 3.07 లక్షల గూడ్స్ క్యారేజ్‌లు, 90 వేలకు పైగా క్యాబ్‌లు ఉన్నాయి.

# కిసాన్ క్రెడిట్ కార్డులు డిజిటలైజ్

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రుణాల మంజూరు వ్యవస్థను సమర్థంగా నిర్వహించాలని రిజర్వ్ బ్యాంక్ నిర్ణయించింది. ఇందుకుగాను రైతాంగానికి మంజూరు చేసిన కిసాన్ క్రెడిట్ కార్డులను ఇక డిజిటలైజ్ చేయనుంది. ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా ఎంపి, తమిళనాడు రాష్ట్రాల్లో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టింది. తద్వారా వచ్చిన ఫలితాల ఆధారంగా దేశ వ్యాప్తంగా ఉన్న కిసాన్ క్రెడిట్ కార్డ్‌లను డిజిటలైజేషన్ చేయనున్నట్లు వెల్లడించింది. తద్వారా రుణ ప్రక్రియని మరింత సమర్థవంతంగా చేయడం దీని లక్ష్యంగా పేర్కొంది. అలాగే రైతుల వ్యయాన్ని సైతం తగ్గించడంలో సహాయ పడుతుందని భావిస్తోంది.

# తెలంగాణ కోటా 50 లక్షల టన్నులు బియ్యం

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** ప్రస్తుత ఖరీఫ్ సీజనులో దేశ వ్యాప్తంగా సాగైన వరి పంట నుండి మొత్తంగా 521.27 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించాలని భారత ఆహార సంస్థ ఎఫ్‌సిఐ నిర్ణయించింది. ఇందులో భాగంగా తెలంగాణ నుండి 50 లక్షల టన్నులను సేకరించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రాష్ట్రంలో వానాకాలం సీజనులో సాగైన వరి ధాన్యాన్ని బియ్యం కింద మార్చి ఇవ్వనుంది. ఈ వానాకాలం సీజనులో తెలంగాణలో వరి ధాన్యం దిగుబడి పెరుగుతుందని, దీంతో 67 లక్షల టన్నులమే మేర బియ్యం సేకరించాలని రాష్ట్ర సర్కార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అయితే ఇందులో 50 లక్షల టన్నుల మేర బియ్యం తీసుకునేందుకు కేంద్రం అంగీకరించింది.

# రామగుండం విద్యుత్ కేంద్రం మూసివేత!

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా రామగుండంలోని థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం మూ సివేతకు రంగం సిద్ధం అవుతోంది. 25 సంవత్సరాలు దాటిన ఈ ప్లాంట్‌ను ఇప్పటికే కాలం చెల్లిన జాబతాలోకి చేరింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత 2023-04 ఆర్థిక సంవత్సరాంతానికి మూసివేసేందుకు చర్యలు చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బొగ్గు, నీరు అందుబాటులో ఉండటంతో రామగుండంలో 1965లో అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి 62.5 మెగావాట్ల సామర్థ్యంతో 14.80 కోట్ల రూపాయల వ్యయం కాగలిగిన థర్మల్ పవర్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారు.

నిర్మాణం పూర్తయిన తదుపరి 1971 నుండి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించింది. ప్రారంభంలో 62.5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయగా, నేడు అది 45 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ గ్రిడ్‌కు అనుసంధానం చేస్తున్నారు. ఈ ప్లాంట్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ ఉత్పత్తి చేస్తుండటంతో ప్లాంట్ లైఫ్‌ను పొడిగిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో 52 ఏళ్లుగా కరెంట్ ఉత్పత్తి జరుగుతూనే ఉంది. అయితే ప్లాంట్‌లోని బాయిలర్ ట్యూబ్స్ లీక్ కావడం, మిల్స్, టర్బైన్ విభాగాల్లో తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతుండటంతో దీన్ని మూసి వేసేందుకు అధికారులు నిర్ణయం తీసుకున్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో వారసుల జోరు

## ఈసారి బరిలో 30 మందికిపైగా వారసులు

### తొలిసారిగా అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న యువ నేతలు

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** ఎన్నికలు రాగానే మీది కుటుంబ పార్టీ అంటే కాదు మీదే కుటుంబ పార్టీ అంటూ పరస్పరం విమర్శలు గుప్పించుకోవడం సహజమే. అయితే, ఈ విమర్శలు ప్రత్యర్థి పార్టీపై చేయడానికే తప్ప తమకు వర్తించవని రాజకీయ నాయకులంతా భావిస్తుంటారు. ముఖ్యంగా వారసత్వపు రాజకీయాల చుట్టూనే రాజకీయాలు తిరుగుతుంటాయి. ప్రాంతీయ పార్టీలన్నీ కుటుంబ పార్టీలేననీ, వాటి వల్ల అభివృద్ధికి విఘాతం కలుగుతుందని విమర్శలు వినిపిస్తున్నా అవేమీ పట్టకుండా తమ వంతు ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. సుదీర్ఘ కాలం పదవులు అనుభవించిన నేతలు తమ వారసులను రంగంలోకి దింపాలని శ్రమిస్తుంటారు. రాష్ట్రంలోని మూడు ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ తమ వారసులను ఈసారి ఎన్నికల బరిలోకి దింపుతున్నాయి. ఆయా పార్టీల నుంచి తమ రాజకీయ వారసులుగా కొందరు యువ నేతలను ఎన్నికల బరిలో దింపుతున్నారు. ఈసారి తెలంగాణ అసెంబ్లీకి జరుగనున్న ఎన్నికలలో 30 మంది వారసులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. అధికార బీఆర్ఎస్ నుంచి సీఎం కేసీఆర్ రాజకీయ వారసులుగా తనయుడు కేటీఆర్, మేనల్లుడు హరీశ్‌రావు కొనసాగుతూ ఈసారి కూడా అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచారు. కంటోన్మెంట్ బరి నుంచి దివంగత సాయన్న కూతురు లాస్య తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. మంత్రిగా కొనసాగుతున్న మహేందర్ రెడ్డి సోదరుడు నరేందర్ రెడ్డి మరోసారి ఎమ్మెల్యేగా తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. కోరుట్ల నుంచి బీజేపీ సీనియర్ నేత జితేందర్‌రెడ్డి తన తనయుడు మిథున్ రెడ్డికి టికెట్ ఇప్పించుకున్నారు. బీజేపీ సీనియర్ నేత మాజీ గవర్నర్ విద్యాసాగరరావు తనయుడు డా.వికాస్‌రావుకు టికెట్ దాదాపు ఖాయమైనట్లేనని ప్రచారం జరుగుతోంది. ఇక కాంగ్రెస్ పార్టీ నుంచి ఇప్పటికే మంథని నుంచి మాజీ స్పీకర్ శ్రీపాదరావు వారసునిగా ఆయన తనయుడు మాజీమంత్రి శ్రీధర్‌రావు కొనసాగుతుండగా, ఆ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి కుమారుడు జైవీర్ రెడ్డికి టికెట్ ఇప్పించుకున్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌గా పిలువబడే కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఇద్దరూ ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీలో ఉన్నారు. దివంగత వెంకటస్వామి తనయులు వినోద్, వివేక్ ఆయన వారుసులుగా రాజకీయాలలో కొనసాగుతున్నారు. మాజీ మంత్రి కొండా సురేఖ ఆమె భర్త కొండా మురళీధర్ రావు కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్నారు.పీజేఆర్ కుమార్తె విజయారెడ్డి తొలిసారిగా అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉండి కేవలం ఆయన రాజకీయ వారసునిగా తనయుడు రోహిత్‌కు ఆ పార్టీలో టికెట్ కోసం చేసిన ప్రయత్నం విఫలం కావడంతో ఏకంగా కాంగ్రెస్ పార్టీ గూటికి చేరి ఆ పార్టీలో టికెట్ ఇప్పించుకుని తన పంతం నెగ్గించుకున్నారు. ఇటీవలే మరణించిన గద్దర్ రాజకీయాలలో అంతగా క్రియాశీలకంగా లేనప్పటికీ కేవలం ఆయన మీద అభిమానంతో ఆయన కూతురు వెన్నెలకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది. ఇదే పార్టీ నుంచి దివంగత చిట్టెం నర్సిరెడ్డి వారసురాలిగా పర్ణికరెడ్డి తొలిసారి అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగుతోంది. ఇక ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ వారసునిగా ఆయన సోదరుడు అక్బరుద్దీన్ సుదీర్ఘ కాలంగా ఎమ్మెల్యేగా కొనసాగుతుండగా ఈసారి ఆయన స్థానంలో ఆయన తనయునికి అవకాశం ఇస్తారని ఆపార్టీ వర్గాలలో చర్చ సాగుతోంది.

# బడుగు బలహీనవర్గాలకు జగనన్న అధిక ప్రాధాన్యత

**జగ్గయ్యపేట, అక్టోబరు 30, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతికి ముఖ్యమం త్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని ప్రభుత్వవిప్, టిటిడి పాలకవర్గ సభ్యులు, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని ధర్మవరప్పాడుతండ గ్రామంలో జరిగిన ఎస్‌టి సెల్ సభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంలో గ్రామంలోని తెలుగుదేశం పార్టీకి చెందిన 8 కుటుంబాల్లోని 30 మంది వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువాలతో సాదరంగా ఆహ్వానించిన ఉదయభాను వారికి అన్ని విధాలుగా ప్రభుత్వం, పార్టీ అండదండగా ఉంటుందన్నారు. బలహీన వర్గాలకు సిఎం ఇస్తున్న ప్రాధాన్యతను గమనించి అనేకమంది తమ పార్టీలోకి వలసలతో వెల్లువెత్తుతున్నారన్నారు.

**పర్యాటకులను ఆకర్షించే విధంగా చెరువు ఆధునీకరణ**

పర్యాటక కేంద్రంగా జగ్గయ్యపేటను తీర్చిదిద్దే క్రమంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఊరచెరువు ఆధునీకరణ పనులను ప్రభుత్వవిప్ ఉదయభాను సోమవారం పరిశీలించారు. వాకింగ్ ట్రాక్‌కు ఇరువైపులా సుందరీకరణ చేస్తూ మొక్కలు నాటారు. అత్యంత త్వరలో చెరువు ఆహ్లాదకర వాతావరణంతో ప్రజలు సేద తీరే విధంగా రూపుదిద్దుకుంటుందన్నారు. కాగా కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కెడిసిసి మాజీఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పుల్వామాలో వలసకూలీపై కాల్పులు

**శ్రీనగర్, అక్టోబరు 30:** జమ్మూకశ్మీర్‌లోని పుల్వామాలో స్థానికేతరుడిపై సోమవారం ముష్కరులు కాల్పులకు తెగబడ్డారు. తుపాకీ గాయాలతో అతడు మృతి చెందాడు. మృతుడు ఉత్తర్‌ప్రదేశ్ నుంచి వచ్చిన వలసకూలీ అని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో గాలింపు జరుగుతోందని చెప్పారు. పుల్వామాలోని నౌపోరా ప్రాంతంలో ఓ వలసకూలీపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. తూటా గాయాలతో అతడు ప్రాణాలు కోల్పోయాడు. మృతుడిని ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ముఖేశ్‌గా గుర్తించాం' అని పోలీసులు తెలిపారు. జమ్మూకశ్మీర్‌లో 24 గంటల వ్యవధిలో జరిగిన రెండో ఘటన ఇది. ఆదివారం కూడా ఇదే తరహా ఘటన చోటు చేసుకుంది. శ్రీనగర్‌లోని ఈద్గా మైదానంలో క్రికెట్ ఆడుతున్న జమ్మూకశ్మీర్ పోలీసు ఇన్‌స్పెక్టర్ మస్రూర్ అహ్మద్ వనీపై ఓ ఉగ్రవాది కాల్పులు జరిపి, పారిపోయాడు. ఇన్‌స్పెక్టర్ జట్టులోని ఇతర సభ్యులు ఆ ఉగ్రవాదిని పట్టుకునేందుకు ప్రయత్నించినప్పుడు గాలిలో కాల్పులు జరిపి భయభ్రాంతులకు గురిచేశాడు. ప్రస్తుతం ఆ ఇన్‌స్పెక్టర్ పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు.

# ఇంద్రకీలాద్రి హుండీలు లెక్కింపు

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 30, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం 6వఅంతస్థులో ఎస్‌పిఎఫ్ మరియు వన్‌టౌన్ పోలీసు సిబ్బంది, దేవదాయ శాఖ అధికారులు, ఆలయ ఈవో కెఎస్ రామారావు'ల ఆధ్వర్యంలో రెండు రోజులు కొనసాగే హుండీ లెక్కింపులో మొదటిరోజు సోమవారం నగదు రూపకముగా రూ.2,58,64,740/-లు, 367 గ్రాములు బంగారం, 8కేజీల 745 గ్రాముల వెండి రూపకముగాను భక్తులు సమర్పించుకున్నారని ఆలయ ఈవో కెఎస్ రామారావు తెలిపారు.


హుండీలు లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

### అన్నదాన పథకానికి విరాళాలు

ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం నిర్వహించే నిత్య నిరతాన్నధాన పథకమునకు గుంటూరు చంద్రమౌళీనగర్‌కు చెందిన ఎన్ తంగిరాల అన్నపూర్ణ రూ.1,00,001/- లు, హైదరబాద్ మియాపూర్‌కు చెందిన నందిగాం రాజా శ్రీనివాస్, ప్రణవ్ పేర్ల మీద, ఒక్కో లక్ష చొప్పున వారి కుటుంబ సభ్యులు రూ.2,00,000/-లు విరాళాన్ని ఆలయ ఇన్‌స్పెక్టర్ ప్రతాప్‌కు అందచేశారు. దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం, వేదపండితులు ఆశీర్వచనం చేసి, ప్రసాదము, శేషవస్త్రము, అమ్మవారి చిత్రపటము అందచేశారు.

### దుర్గమ్మ సన్నిధిలో ప్రముఖులు

ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ డి.వెంకటరమణ, జస్టిస్ జి.నరే ంద్ర'లను ఆలయ ఈవో, ఏఈవో మరియు అధికారులు స్వాగతించి వారికి శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం, వేదపండితులు ఆశీర్వచనం చేసి, ప్రసాదము, శేషవస్త్రము, అమ్మవారి చిత్రపటము అందచేశారు.

## రాంకో సిమెంట్స్‌కు కారుచౌకగా

# ప్రభుత్వస్థలం కేటాయింపు యోచన తగదు

### అధికార వైఎస్సార్‌కాంగ్రెస్ నేతల చర్యలపై సొంత పార్టీ వారి ధ్వజం

### భూమి కేటాయింపు చర్యలు ఆపకుంటే న్యాయపోరాటానికి సిద్ధం

**జగ్గయ్యపేట, అక్టోబరు 30, ప్రభాతవార్త :** వేల కోట్ల రూపాయల టర్నోవర్ కలిగివున్న సిమెంట్ ఫ్యాక్టరీకి కారుచౌకగా జిల్లా పరిషత్ భూమిని కేటాయించబూనటంలో అవినీతి, అక్రమాలు ఉన్నాయని, ఇలాంటి దుర్మార్గచర్యలను వ్యతిరేకిస్తూ న్యాయపోరాటం చేసేందుకు తాము సిద్ధంగావున్నామని మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ (చిన్నా), మాజీ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చౌడవరపు జగదీష్ స్పష్టంచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని జగదీష్ నివాసంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అవినీతి, అక్రమాలు జరుగుతుంటే తాము చోద్యం చూసినట్లు ఊరకుండేది లేదన్నారు. అధికార వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలోనే తాము కొనసాగుతున్నామని, కళ్ళ ముందు జరుగుతున్న అవినీతి పనుల గురించి ప్రజలకు తెలియజెప్పటం, అవసరమైతే న్యాయం కోసం పోరాడేందుకు తాము వెనుకడుగు వేసే ప్రసక్తిలేదన్నారు. జగ్గయ్యపేటకు అతి సమీపంలోగల రాంకో సిమెంట్స్ ఫ్యాక్టరీ వారు కాలుష్యాన్ని ప్రజలపై ఎదజల్లుతూ హాని కలిగిస్తుండగా బాధితులుగా ఈప్రాంత ప్రజలు అల్లాడుతున్నారని, రోగాలతో ప్రాణాలు కోల్పోతున్నారని ఆరోపించారు. జగ్గయ్యపేట నుండి చిల్లకల్లుకు పోవుమార్గంలో నివాసాల కేటగిరిలోవున్న జిల్లా పరిషత్ భూమి 11.32 ఎకరాలను ఎం/ఎస్ రాంకో సిమెంట్స్ ప్రవైట్ లిమిటెడ్ కంపెనీ కొత్త ప్లాంట్ నిర్మాణానికి ఏపిఐఐసి (విజయవాడ) వారి ద్వారా కేటాయించేందుకు రెవిన్యూ శాఖ నుండి మున్సిపాల్టీకి లేఖ పంపారని, ఈనెల 31వ తేదీన జరుగనున్న మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 24వ అంశంగా చేర్చి ఫ్యాక్టరీ వారికి సానుకూలంగా ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికే ఎస్ శ్రీనివాసరావు అనే వ్యక్తి లోకాయుక్తలో ఈవ్యవహారంపై ఫిర్యాదుచేశారని, ఏపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, జిల్లా కలెక్టర్, పురపాలక సంఘం వారిపై అభియోగాలు మోపివున్నారని, అలాగే హైకోర్టులో కూడా రిట్ పిటీషన్ దాఖాలుచేశారని, రెండు కేసులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ ప్రభుత్వభూమిని ఫ్యాక్టరీ వారికి అప్పగించేందుకు ఎంఎల్ఏ, మాజీ ఎంఎల్ఏ, మాజీ మంత్రి కూడా ఏమాత్రం స్పందించకుండా పెద్ద మనసు చేసుకోకుండా ప్రజల నెత్తిన కాలుష్య దుమ్మును మరింత పోసేందుకు సహకరించబూనటం సమంజసం కాదన్నారు. రెసిడెన్షియల్ జోన్‌లోవున్న ఈభూమిని జగనన్న కాలనీలకు కేటాయింప జేయకుండా బలుసుపాడు రోడ్‌లోని భూమిని మాత్రమే ఎంఎల్ఏ ఎందుకు సేకరింపజేశారని ప్రశ్నించారు.

రూ.23 కోట్ల 40 లక్షల విలువచేసే 11.32 ఎకరాల భూమిని రూ.2 కోట్ల 34 లక్షలకే రాంకో సిమెంట్స్‌కు కట్టబెట్టటంలోని అంతర్యం ఏమిటని నిగ్గదీశారు. జగ్గయ్యపేట ప్రాంత ప్రజలకు ఏవిధమైన సేవలు అందించకుండా సిఎస్‌ఆర్ గ్రాంట్ కూడా సరిగా వెచ్చించకుండా, ప్రజారోగ్యాలను దెబ్బతీస్తున్న ఫ్యాక్టరీపై చర్యలు తీసుకోవాల్సింది పోయి వారికి అతి చౌకగా ప్రభుత్వభూమి ఎందుకు అప్పగిస్తున్నారో ప్రజలకు సమాధానం ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ప్రజా సమస్యలు పట్టించుకోకుండా కేవలం తమ స్వార్థప్రయోజనాల కోసం తాపత్రయపడుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు తమ తీరు మార్చుకోకుంటే న్యాయపోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మాజీచైర్మన్ ఇంటూరి చిన్నా మాట్లాడుతూ చెరువు పనులు చేసే విధానం తప్పని, ఎప్పుడో మొదలు పెట్టిన పనులకు ఈమధ్యే టెండర్లు వేసారాన్నారు. చెరువు పనుల్లో అవకతవకలు, అవినీతి పక్కాగా జరిగిందని ఆరోపించారు. అభివృద్ధిని తాము అడ్డుకోవటం లేదని, అవినీతి గురించి ప్రశ్నిస్తే అభివృద్ధిని అడ్డుకోవటం ఎలా అవుతుందన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్, మాజీ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చౌడవరపు జగదీష్

# అగ్నికి ఆహుతైన ప్రైవేట్ బస్సులు

- కర్ణాటకలోని బెంగళూరులో ఘటన

**కుప్పం, అక్టోబరు 30, ప్రభాతవార్త :** కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలో సోమవారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ప్రైవేట్ గ్యారేజ్‌లో సుమారు 35 బస్సులు ఆగి ఉండగా దాదాపు 22 బస్సులు మంటల్లో తగలబడ్డాయని స్థానికులు తెలిపారు. బెంగళూరు నగరం వీరభద్రనగర్ ప్రాంతంలో ఉన్న ప్రైవేట్ బస్సు గ్యారేజ్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. అయితే ఓ బస్సుకు మరమ్మత్తులు చేస్తున్న నేపథ్యంలో వెల్డింగ్ పనులు చేస్తుండగా అగ్నిప్రమాదం సంభవించి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. అధిక సంఖ్యలో బస్సులు తగలబడడంతో ఆ ప్రాంతమంతా నల్లటి పొగ కమ్ముకుంది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అక్కడున్న వారు బయటకు వచ్చేశారు.భారీ ఎత్తున మంటలు ఎగిసిపడుతుండడంతో సమీప ప్రాంత ప్రజలు భయంతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న ఎన్‌డిఆర్‌ఎఫ్, ఫైర్ సిబ్బంది మంటలు అదుపు చేసే ప్రయత్నం చేశారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తిస్థాయి విచారణ చేపట్టనున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.


బస్సుల్లో మంటలు ఆర్పుతున్న దృశ్యం

# అధికార దుర్వినియోగం, రాజకీయ కుట్రలు

### చంద్రబాబుపై మరో అక్రమకేసు దుర్మార్గం: అచ్చెన్నాయుడు

**అమరావతి, అక్టోబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి హయాంలో ఎక్సైజ్ శాఖలో అక్రమాలు జరిగితే నాలుగున్నరేళ్లపాటు ఎందుకు జగన్‌రెడ్డి మౌనంగా ఉన్నారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. సోమవారం రాత్రి ఆయన ఈ మేరకు ప్రకటన చేశారు.. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఇపుడే కన్పించిందా? అని ప్రశ్నించారు.. మంగళవారం చంద్రబాబు మధ్యంతర బెయిల్‌పై తీర్పు వచ్చే ముందు రోజే కనపడిందా? అని పేర్కొన్నారు.

ఇది పక్కా రాజకీయ కుట్ర అని, ఇది జగన్‌రెడ్డి డైరెక్షన్‌లో జిత్తుల్లో భాగమే అని తెలిపారు. జగన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో లక్ష కోట్ల మద్యం కుంభకోణం జరిగిందని, నాసిరకం మద్యం పోసి ప్రజల ప్రాణాలు తీస్తున్నారని తెలిపారు.. కనుక దీనిపై విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వానికి బిజెపి నాయకులు ఫిర్యాదుచేసినట్టు వెల్లడించారు.. ఈ కుంభకోణం నుంచి ప్రజల దృష్టి మళ్లించటానికి దొంగే దొంగ అన్నట్టుగా చంద్రబాబుపై మద్యం పేరుతో మరో అక్రమ కేసుపెట్టారన్నారు.

చంద్రబాబుకు మంగళవారం హైకోర్టు బెయిల్ ఇస్తే తిరిగి వేధించటానికి ఈ కేసు పెట్టారని విజ్ఞత కలిగిన ప్రజలందరికీ అర్థమవుతుందన్నారు.. ప్రజల విజ్ఞత అంటే లెక్కలేని జగన్‌రెడ్డి మరో అక్రమ కేసు పెట్టి ప్రజల విజ్ఞతను రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్నారన్నారు.. అక్రమ కేసులతో, అరాచకాలతో వ్యవహరిస్తున్నజగన్‌రెడ్డి రానున్న కాలంలో శిక్షకు గురికాక తప్పదన్నారు.

# సామాజిక న్యాయాన్ని తుంగలో తొక్కి ఇప్పుడు బస్సుయాత్రలా?

### టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నసీర్ అహ్మద్

**అమరావతి, అక్టోబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా ప్రభుత్వం నాలుగున్నరేళ్లు అధికారంలో ఉండి సామాజిక న్యాయాన్ని తుంగలో తొక్కి, ఇపుడు బస్సుయాత్రలు చేయటం విడ్డూరంగా ఉందని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి, గుంటూరు తూర్పు'తెదేపా ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్ అహ్మద్ ఆరోపించారు. సోమవారం ఆయన ఇక్కడి మీడియాతో మాట్లాడారు. జగన్‌రెడ్డి తాను అధికారంలో ఉన్నాననే అహంకారంతో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల నడ్డివిరిచారన్నారు. వారికి ప్రభుత్వం తరపున అందించాల్సిన సహాయ సహకారాలు అందించకపోగా, వారి జీవితాలను కూడ నాశనంచేశారన్నారు.. కేవల తన సామాజిక వర్గమైనవారికి మేలుచేయటం, వారికి దోచిపెట్టటం తప్ప జగన్ సిఎంగా ఏ వర్గానికి ఏమీ చేయలేదన్నారు. 900 నామినేటెడ్ పదవులోల 782 పదవులను సిఎం తన సామాజిక వర్గం రెడ్లకే కట్టబెట్టారన్నారు. వైస్‌చాన్సలర్లుగా చదువుకున్నమేధావుల్ని నియమించకుండా 36 వైస్‌చాన్సలర్లలో రెడ్డి సామాజిక వర్గానికే అధికప్రాధాన్య ఇచ్చారన్నారు. అదేవిధంగా 45 మందికి పైగా ప్రభుత్వ సలహాదారుల్ని నియమించిన జగన్ వారిలో 35 మందికి వరకు అదేసామాజిక వర్గాలకు చెందిన వారినే నియమించారని ఆరోపించారు. చంద్రబాబు మైనారిటీల కోసం తీసుకొచ్చిన దాదాపు 11 పథకాలను సిఎం జగన్ రద్దుచేసి ముస్లిం సమాజానికి తీరని అన్యాయం చేశారని దుయ్యబట్టారు. మైనారిటీ సంక్షేమానికి చెల్లించాల్సిన రూ.5,400 కోట్ల సబ్‌ప్లాన్ నిధులను ఎందుకు దారిమళ్లించారో జగన్ మైనారిటీలకు సమాధానం చెప్పాలన్నారు. మౌలానా అబుల్ కలాం జయంతిని పురస్కరించుకుని, గత ఏడాది నవంబర్ 2న ప్రకటించిన పురస్కారాలను నేటికీ ఎందుకు ఇవ్వలేదో సిఎం , మైనారిటీ శాఖ మంత్రి సమాధానం చెప్పాలని నసీర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వంలో మైనారిటీలు బిక్కుబిక్కుమని భయంతో బతికే పరిస్థితి ఎందుకొచ్చిందో ఆయా వర్గాలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు.

# జెఎస్పీ, టిడిపి విభజనకు ముఖ్యమంత్రి జగన్ కుట్ర

### ఉమ్మడి కృష్ణా జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో వక్తలు

**విజయవాడ,అక్టోబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ, జనసేనను విభజించి పాలించాలని సీఎం జగన్ కుట్ర చేస్తున్నారని విజయవాడలో జరిగిన జెఎస్పీ,టీడీపీ ఉమ్మడి కృష్ణా జిల్లా సమన్వయ కమిటీ సమావేశం అభిప్రాయపడింది.ఎవ్వరెన్ని కుటిల యత్నాలు చేసిన 160కిపైగా సీట్లను సాధించి,తమ కూటమి అధికారంలోకి వస్తుందని, వైకాంగ్రెస్‌పార్టీకి సింగిల్ డిజిట్ సీట్లు వచ్చే అవకాశం లేదని సమావేశం వ్యాఖ్యానించింది. టీడీపీ.జెఎస్పీలు కుల పార్టీలు కాదని.రెండు పార్టీల పొత్తుకు సంబంధించి ఎవ్వరి మధ్య విభేదాలు లేవన్నారు.రెండు పార్టీలు కలిసి ఉమ్మడి పోరాటం సాగించాలని ఈ సమావేశం పిలుపునిచ్చింది.

రాజకీయాల్లో కక్ష సాధింపు చర్యలు సరికాదని సమావేశంలో వక్తలు అన్నారు.జగన్ నియంత ఆయన పార్టీకి సిద్ధాంతం లేదని వారు ధ్వజమెత్తారు.సైద్ధాంతిక విలువలు లేని జగన్ టీడీపీ .జెఎస్పీల ప్యాక్షనిస్టు తరహాలో భయపెట్టాలని ప్రయత్నిసు _న్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి పరంగా సర్వనాశనం చేసి, మూడు ప్రాంతాల సమాభివృద్ధి అంటున్నారని సమావేశం ఏద్దేవా చేసింది.జగన్ కుళ్ళు రాజకీయాలకు కాలం చెల్లిందన్నారు.

పిచ్చివాగుడు, వాగితే జనం చూస్తూ ఊరుకోరని,దానికి కులాల రంగు పులిమితే వారే నష్టపోతారన్నారు.రాష్ట్రం జగన్ పాలనలో దెబ్బతిందన్నారు.హైదరాబాద్ మరో అమరావతిలా కాకూడదని తెలంగాణా నేతలు మాట్లాడున్నారంటే ఏపీనీ జగన్ ఎంతలా దెబ్బ తీసారో అర్థమవుతుందన్నారు.

రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన ఒకే మాట, ఒకే బాటగా ముందుకు సాగుతాయన్నారు.మరో మూడు నెలల్లో ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున ఉభయ పార్టీలు ఉమ్మడి కార్యచరణతో ముందుకు వెళ్ళాలన్నారు.రాక్షస పాలన అంతమొందించేందుకే చం ద్రబాబు,పవన్ కల్యాణ్ చేతులు కలిపారన్నారు. వచ్చే ఎన్నికలే రాష్ట్రంలో రాక్షస పాలనకు అంతమన్నారు.టీడీపీ తరపున మాజీ మంత్రి బండారు సత్య నారాయణమూర్తి,జనసేన తరుపున చోగొండి సూర్యప్రకాశ్‌లు ఈ సమావేశానికి పరిశీలకులుగా హాజరయ్యారు. టీడీపీ నేతలు వర్ల రామయ్య, కొనకళ్ళ నారాయణ.జనసేన నేత పోతిన మహేష్,వీరవనిత శ్రీలక్ష్మి తదితరులు సమావేశంలో పలు అంశాలు ప్రస్తావించారు.


జెఎస్పీ, టిడిపి ఉమ్మడి కృష్ణా జిల్లా సమన్వయ కమిటి సమావేశం దృశ్యం

# రైతులకు ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారం ఇవ్వాలి

### అధికారుల నిర్లక్ష్యం వల్లే తాళ్లూరు లిఫ్ట్ కింద ఎండిన పొలాలు

### నష్టపరిహారం ఇచ్చే వరకూ ఆమరణ దీక్ష

### జనసేన పార్టీ ఇన్‌చార్జి పాఠంశెట్టి శ్రీదేవి సూర్యచంద్ర


ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి పాఠంశెట్టి శ్రీదేవి సూర్యచంద్రలు

**గండేపల్లి, అక్టోబరు 30, ప్రభాతవార్త:** మెట్ట ప్రాంతాన్ని గోదావరి జలాలతో సస్య శ్యామలం చేయాలనే లక్ష్యంతో నిర్మించిన శ్రీ తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంతో రైతులకు నిరందించకపోవడంతోనూ, తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లోనూ వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంట పొలాలు నీరందక ఎండిపోయాయని తక్షణం ఆయా రైతులకు ఎకరాకు రూ.50వేలు చొప్పున నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి పాఠంశెట్టి శ్రీదేవి సూర్యచంద్రలు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ గత మూడు నెలలుగా తాళ్లూరు పుష్కర లిఫ్ట విషయమై రైతులకు చేదోడుగా అధికారులతో పోరాడుతున్నామని అప్పటి నుండి ప్రభుత్వం అధికారులు నిర్లక్ష్య వైఖరినే వ్యవహరిస్తూ వేలాది రూపాయలు పెట్టుబడి పెటి ట పండించిన పంటలు ఎండిపోయేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తాళ్లూరు పుష్కర లిఫ్టులో ఐదు మోటారు పంపులు పనిచేయక పోగా జిల్లా కలెక్టర్‌కు సమస్యను తెలియజేయడంతో రూ.22లక్షల రూపాయలు సిఎస్‌ఆర్ నిధులను విడుదల చేయడం జరిగిందని వాటిని అవగాహన రాహిత్యంతో ఇరిగేషన్ అధికారులు రెండు మోటార్లు పంపులు రిపేరు పనులు చేపట్టి ట అట్టహాసంగా ప్రారంభించారన్నారు.

ప్రారంభించిన వారం రోజుల్లోనే అవి పాడైపోయాయని దీంతో రైతులకు నీరు అందించ లేకపోయారని సూర్యచంద్ర తెలిపారు. దీంతో సిఎస్‌ఆర్ నిధులు రూ.22 లక్షలు వృధా అయ్యాయన్నారు. పది రోజుల క్రితం అధికారులను కలిసి సమస్య తెలియజేశారని వారు పటి ట్రించుకోకపోవడంతో సోమవారం మెమొరాండం ఇచ్చి సాయంత్రం నాలుగు గంటలకు గండేపల్లి మండలం తాళ్ళూరు పుష్కర లిఫ్ట్ వద్ద పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించేంత వరకూ ఆమరణ నిరాహార దీక్ష చేపడుతున్నానని బైటాయించి కూర్చున్నారు.

దీంతో పలువురు రైతులు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు సంఘీభావం తెలిపారు.

# ఇక పారిశ్రామిక విప్లవం

≫ సానుకూల క్రియాశీలతను మరింత బలోపేతం చేయాలన్నారు.పరిశ్రమల ఏర్పాటు కోసం ఇచ్చే అనుమతులు,తదితర అంశాల్లో ప్రభుత్వం నుంచి వేగంగా స్పందిస్తున్నామన్నారు.ఏ సమస్య ఉన్నా ఒక్క ఫోన్ కాల్ దూరంలో ఉన్నామన్న భరోసాను వారికి కల్పిస్తున్నామన్నారు. అనుమతులు, క్లియరెన్స్ విషయంలో ఇప్పుడున్న వేగాన్ని మరింతగా పెంచాల్సిన అవసరం ఉందన్నారు.పారిశ్రామిక వర్గాల నుంచి వచ్చే ప్రతిపాదనల పట్ల చురుగ్గా వ్యవహరించడంతో పాటు,వాటికి త్వరగా అనుమతుల మంజూరు చేసి ప్రక్రియ వేగాన్ని ఇంకా పెంచాలన్నారు.గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాల అమలు విషయంలో మరింత వేగం పెంచాలన్నారు.గత ప్రభుత్వంలో కన్నా పరిశ్రమలకు ప్రోత్సహకాల విషయంలో ఈ ప్రభుత్వం హయంలో పెద్ద ఎత్తున మేలు చేకూర్చామన్నారు.ఎంఎస్ఎంఈల రంగానికి పునర్జీవం ఇచ్చామన్నారు.ఇన్సెంటివ్‌లు ఇస్తూ వారికి చేదోడుగా నిలిచామన్నారు. ఎంఎస్ఎంఇల పట్ల చాలా సానుకూలతతో ఈ ప్రభుత్వం ముందుకు సాగుతొందన్నారు. ప్రైవేటు రంగంలో ఎక్కువ మందికి ఉపాధిని కల్పించేది ఎంఎస్ఎంఈలేనని ఈ సందర్భంగా సిఎం జగన్ అన్నారు.

లాక్‌డౌన్ కారణంగా ఈ రంగం పూర్తిగా కుదేలైన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.వీటిని ఆర్థిక పరిస్దితి బాగా లేకపోయినా అన్ని రకాలుగా ఆదుకుంటున్నామన్నారు.గత ప్రభుత్వం పారిశ్రామిక ప్రోత్సహకాలు ఇస్తామని చెప్పిందన్నారు.అయితే ఒక్క రూపాయికుడా చెల్లించలేదన్నారు.ఎంఎస్ఎంఈలకు గత ప్రభుత్వం మొత్తం రూ.828కోట్లు బకాయిలు చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టిందన్నారు.2015 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వం ఎంఎస్ఎంఇలకు రూ.828కోట్లు బకాయిలు పెట్టిందన్నారు. 2014-15లో రూ.43కోట్లు,15-16లో రూ.70కోట్లు,16-17లో రూ.195కోట్లు, 17-18లో రూ.207కోట్లు,18-19లో రూ.313కోట్లు తెలుగుదేశం ప్రభుత్వం బకాయి పెట్టిందన్నారు.ఈ మొత్తాలతో కలిపి ఎంఎస్ఎంఈలకు పూర్తి ప్రోత్సహకా నిధులను మంజూరు చేసినట్లు వివరించారు.ప్రతి పరిశ్రమకు తక్కువ వడ్డీకే రుణాలు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నామన్నారు.వర్కింగ్ క్యాపిటల్ రుణాలు తక్కువ వడ్డీకి ఇప్పించేందుకు వీలుగా రూ.200కోట్లు కార్పస్ నిధిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు,ఆరు నుండి ఎనిమిది శాతం వరకు వడ్డీ రుణాలను అందిస్తామన్నారు.

ఈ ఏడాది ఫిబ్రవరి29 నాటికి ప్రామాణిక ఖాతాలు నిర్వహిస్తున్న ఎంఎస్ఎంఈలకు ఎటువంటి పూచీకత్తు లేకుండా అదనపు నిర్వాహణ మూలధనం పరిమితిని 20శాతానికి పెంచినట్లు వివరించారు.రుణ వత్తిడిలో వున్న ఎంఎస్ఎంఈలకు వాటి ఈక్విటీలో 15శాతంకు సమానంగా గరిష్ఠంగా రూ.75లక్షల వరకు బ్యాంకుల రుణాలను మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఎంఎస్ఎంఈలకు గత ప్రభుత్వం పెట్టిన బకాయిలతో సహా మొత్తం రూ.904.80కోట్ల మేరకు పారిశ్రామిక ప్రోత్సహకాలను మంజూరు చేసామన్నారు.ఇందులో తొలి విడుతగా రూ.450కోట్లు విడుదల చేసామన్నారు.ఈ డబ్బు చిన్న,చితక పరిశ్రమలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఇంకా ఏమీ చేస్తే ఈ పరిశ్రమలు నిలబడతాయనే విషయంలో ఆలోచించి ఒక ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

అటవీ పర్యావరణ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్దిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్,పురపాలక.పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, పరిశ్రమలు,ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, పర్యాటకశాఖా మంత్రి ఆర్కె రోజా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి, రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ, ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్,ఆర్దిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్. పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్,పరిశ్రమలు,వాణిజ్యశాఖ(చేనేత.జౌళి) ముఖ్య కార్యదర్శి కె.సునీత.ఏపీఐఐడీసీ ఎండీ ప్రవీణ్‌కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బదలీ అయిన న్యాయమూర్తులు

## జస్టిస్ లక్ష్మణ్ , జస్టిస్ అనుపమా చక్రవర్తికి ఘనంగా వీడ్కోలు

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** బదలీ అయిన న్యాయమూర్తులు జస్టిస్ ఎం.లక్ష్మణ్ , జస్టిస్ జి.అనుపమా చక్రవర్తిలకు హైకోర్టు ఫుల్ కోర్టు సోమవారం ఘనంగా వీడ్కోలు పలికింది .ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే అధ్యక్షతన ఫస్టు కోర్టులో వీడ్కోలు కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఈ ఇద్దరు న్యాయ మూర్తులు అందించిన సేవలను సీజే ప్రస్తావించి ప్రశంసించారు.కార్యక్రమంలో జస్టిస్ పి.శ్యాంకోషీ, జస్టిస్ అభినందకుమార్ షావిలీతోపాటు ఇతర న్యాయమూర్తులు. అడ్వకేట్ జనరల్ బిఎస్ ప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు, టీఎస్ బార్ కౌన్సిల్ ఛైర్మన్ ఎ.నర్సింహారెడ్డి పెద్ద సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు. రాజస్థాన్ హైకోర్టుకు జస్టిస్ ఎం. లక్ష్మణ్, పాట్నా హైకోర్టుకు జస్టిస్ జి. అనుపమా చక్రవర్తి బదలీ అయిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.

# తెలంగాణ సమాజానికి అర్థమైన మొండి కత్తి డ్రామా

## టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ట్వీట్

**హైదరాబాద్, అక్టోబర్ 30,ప్రభాతవార్త:** డ్రామా రావు కెసిఆర్ అంటేనే గజకర్ణ, గోకర్ణ,టక్కుటమార విద్యలకు మారు పేరని తెలంగాణ సమాజానికి అర్థమైపోయింది అని రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికపై ట్వీట్ చేశారు. ఒక ఎంపిపై దాడి జరిగితే దానిని చిల్లర దాజకీయ ప్రయోజనాలకు వాడుకునే మీ కచరా ప్రయత్నం చూస్తుంటే బిఆర్ఎస్ ఓటమి ఖాయం ఐనట్టే అని ఆయన తెలిపారు. ఈ సరికొత్త మొండికత్తి డ్రామను మీరు,మీతండ్రి కలిసి రక్తి కట్టిస్తున్నారని తెలంగాణ సమాజం గమనిస్తోంది. జరిగిన దుర్ఘటనను కాంగ్రెస్‌కు అంటగట్టే మీ కుటిల నీతి ప్రజలకు అర్థమైంది. ఏదీ ఏమైనా దాడిని ఖండిస్తున్నామని అహింసనే ఆయుధంగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిన కాంగ్రెస్‌కు మీ తండ్రిలాంటి మరుగుజ్జును ఓడించడం పెద్ద లెక్కకాదు.



టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడ్డ హవాలా నగదు

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన హవాలారాయుళ్లు

# రూ.34.50 లక్షల నగదు జప్తు

**హైదరాబాద్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో హవాలా డబ్బులు పట్టుబడుతూనే ఉన్నాయి. ఎన్నికల వేళ రాజకీయ పార్టీల అవసరాలతోపాటు ఇతరుల కోసం కొందరు హవాలా ఏజెంట్లు నగదుమార్పిడి కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో ఆదివారంరాత్రి రాంగోపాల్‌పేట్ పరిధిలో ముగ్గురు వ్యక్తులు 34.50 లక్షల రూపాయల హవాలా నగదును తరలిస్తూ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు దొరికిపోయారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి నితికా పంత్ సోమవారం మీడియాకు వెల్లడించారు. శివార్లలోని శివరాంపల్లికి చెందిన శివాంషు రాయ్ (41) ఓ రియల్టర్. ఇదే సమయంలో ఇతను హవాలా నగదును చలామణి చేస్తుంటాడు. తన అవసరాలతోపాటు రాంగోపాల్ పేట్‌లోని నల్లగుట్టకు చెందిన తనస్నేహితుడు భవేష్ కుమార్ జైన్ (36)తో కలిసి ఆదివారం ఉదయం నగరంలోని పలుచోట్ల కొందరి వద్ద 34.50లక్షల హవాలా నగదును వసూలు చేశారు.

ఈ నగదును మరికొందరికి ఇచ్చేందుకు జీపులో డ్రైవర్ మహమ్మద్ మన్సూర్ (38)తో కలిసి సికింద్రాబాద్‌కు వస్తుండగా నల్ల గుట్ట వద్ద సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసుల వాహనాల తనిఖీలో దొరికిపోయారు. ఈ సంద ర్భంగా శివాంషు రాయ్‌తో పాటు భవేష్ కుమార్ జైన్, జీపు డ్రైవర్ మన్సూర్‌ను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 34.50 లక్షల రూపాయల నగదును మూడుసెల్‌ఫోన్లను జప్తుచేశారు. పట్టుబడ్డ నగదుకు సంబంధించి నిందితులు ఎలాంటి వివరాలను వెల్లడించలేకపోయారు. ముగ్గురు నిందితులను, పట్టుబడ్డ నగదును తదుపరి విచారణ నిమిత్తం రాంగోపాల్‌పేట్ పోలీసులకు అప్పగించారు.




సోమవారం హైదరాబాద్‌లో జరిగిన మహాసభలో ప్రసంగిస్తున్న కూనంనేని సాంబశివరావు

# రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్న కేంద్రం: కూనంనేని ఆరోపణ

**హైదరాబాద్ (సైఫాబాద్),అక్టోబరు 30 ప్రభాత వార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నిరంకుశ పాలన, మత వాదం, నకిలి జాతీయవాదం మన రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుందని అది మన శాస్త్రీయ స్వభావం, హేతుబద్ధమైన ఆలోచన, భావ ప్రకటన స్వేచ్ఛపై దాడి చేస్తున్నదని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు ఆరోపించారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర ద్వితీయ మహాసభలు సోమవారం రెండోవరోజు హిమాయత్‌నగర్‌లోని తేరాఫంత్ భవన్‌లో జరిగిన ప్రతినిధుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వ హాయంలో ఉపాధిహక్కు , జీవనోపాధి సమస్యల కోసం యువత పోరాడాల్సిన దుస్థితి ఏర్పడిందని సాంబశివరావు ఆవేదన వ్యక్తంచేశారు.అంతకు ముందు ఎఐవైఎఫ్ జాతీయ ప్రధానకార్యదర్శి ఆర్.తిరుమలై ఎఐవైఎఫ్ పతాకాన్ని ఎగరవేసి అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం ప్రారంభమైన ప్రతినిధులసభకు ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డా.ఉలిఉల్లాహఖాద్రి,కె.ధర్మేంద్ర స్వాగతం పలికారు. ఈ మహాసభలలో వేదికపైన సిపిఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యుడు ఇ.టి. నర్సింహ్మా, హైదరాబాద్‌జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి, ఎఐవైఎఫ్ నాయకులు నిర్లేకంట శ్రీకాంత్, లింగం రవి, వెంకటేశ్వర్లు, శంకర్, యుగేందర్, సురేష్, రామకృష్ణ, సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన టిఎస్ సెట్ పరీక్షలు

## మూడో రోజు 78 శాతం హాజరు

## 40,838 మంది దరఖాస్తు..

## పరీక్షలకు 31,866 మంది హాజరు

## సెట్ మెంబర్ సెక్రటరీ మురళీకృష్ణ

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ల ఉద్యోగాలకు అర్హత సాధించడం కోసం నిర్వహించే తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(టీఎస్ సెట్) పరీక్షలు సోమవారంతో ప్రశాంతంగా ముగిశాయి. శనివారం ప్రారంభమైన పరీక్షలు సోమవారంతో ముగిశాయి. మూడో రోజైన సోమవారం 22కేంద్రాల్లో 7 సబ్జెక్టులకు పరీక్షలను ఉదయం సెషన్‌లో నిర్వహించారు. ఉదయం సెషన్‌కు 78.4 శాతం మంది హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్‌లో 24 కేంద్రాల్లో 3 సబ్జెక్టులకు పరీక్షలను నిర్వహించారు. రెండో సెషన్‌కు 78.1 శాతం మంది హాజరయ్యారు. మొత్తం మూడు రోజులపాటు జరిగిన పరీక్షలకు 78.03 శాతం మంది హాజరైనట్టు టీఎస్ సెట్ మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ మురళీ కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీఎస్ సెట్ పరీక్షలకు 40,838 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో మూడు రోజుల్లో 181 పరీక్షా కేంద్రాల్లో 29 సబ్జెక్టులకు పరీక్షలను నిర్వహించగా దరఖాస్తు చేసుకున్న వారిలో 31,866 మంది హాజరైనట్టు తెలిపారు. తెలంగాణలోని హైదరబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, కర్నూల్, వైజాగ్‌లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

# మహిళా ఆర్థికాభివృద్ధికి పాటుపడని బిఆర్ఎస్?

## కవిత మినహా ఎవరు బాగుపడలేదు: ఎఐసిసి జాతీయ అధికార ప్రతినిధి మాజీ మంత్రి రేణుకాచౌదరి



సోమవారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రేణుకా చౌదరి

**హైదరాబాద్,అక్టోబర్ 30,ప్రభాతవార్త:** తెలంగాణలో మహిళా అభివృద్ధికి ఏం చేశారని భారత రాష్ట్రసమితికి ఓటు వేయాలని ఏఐసిసి జాతీయ అధికారప్రతినిధి మాజీ మంత్రి రేణుకా చౌదరి ప్రశ్నించారు. సోమవారం గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల హడావిడిలో సిఎం చంద్రశేఖర్‌రావు ప్రదక్షిణ చేస్తూ ఓట్లు అడుక్కుంటున్నారని ఆమె ఎద్దేవాచేశారు. మహిళలకు రక్షణ కల్పించావని మీకు ఓటు వేయాలలా అన్నారు. చట్టవి రుద్దంగా 18 యేళ్ళలోపు అమ్మాయిలకు వివాహం జరుగుతున్నా ఎందుకు నియంత్రించడలేదని నిలదీశారు. ఆడపిల్లలకు చదువు కోసం కాంగ్రెస్ విద్యా చట్టం తెచ్చింది. కానీ మీ ప్రభుత్వం మాటలకు పరిమితమైంది. కెజి టుపిజి ఉచిత విద్య ఏమైంది కెసిఆర్ అని ప్రశ్నించారు. కనీస అవసరాలు లేక ఆడపిల్లలు చదువు మధ్యలోనే ఆపివేస్తున్నారు తెలంగాణలో ఒకే ఒక్క ఆడపిల్ల కవిత మాత్రమే బాగుపడ్డారు. మొదటి క్యాబినెట్‌లో ఒక్క మహిళ లేదు. రెండో క్యాబినెట్‌లో అవకాశం కల్పించారు. మహిళా అభ్యున్నతితోనే సామాజిక అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ ఆలోచన చేస్తుంది. బంగారుతల్లిలేదు బంగారంలేదు పుట్టబోయే ఆడ బిడ్డ మీద ఐదులక్షల అప్పు మాత్రం వేశారు. నిత్యావసర వస్తువుల ధరలు గ్యాస్ ధరలు పెరగడంతో మహిళలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఇది చేతగానికి ప్రభుత్వం మహిళలను మోసం చేసిన ప్రభుత్వం మహిళలకుస్థానిక సంస్థలలో 33శాతం ఉన్న రిజర్వేషన్ 50శాతంకు పెంచినది కాంగ్రెస్ ప్రభుత్వం టికెట్లకేటాయింపులో కమ్మలకు బిసిలకు ప్రాధాన్యత ఇంకా ఎక్కువ ఇవ్వాల్సి వుండే అందుకే కెసిఆర్ ఎన్ని చెప్పిన ఎవ్వరు నమ్మరు. విలేకరుల సమావేశంలో షమమహ్మద్, కల్వల సుజాత, భవానిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఆయకట్టులో ఎండుతున్న పంటలు

## నీటి విడుదలకు రైతాంగం డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని రైతాంగం డిమాండ్ చేస్తోంది. వానాకాలం సాగు నిమిత్తం సాగర్ నుండి పది రోజుల పాటు అధికారులు నీటిని విడుదల చేశారు. సాగర్ ఆయకట్టు పరిధిలో ప్రస్తుతం వరి పంట అత్యధిక శాతం పొట్ట దశలో ఉంది. భూగర్భ జలాలు అంతంత మాత్రంగానే ఉండగా, మరో వైపు విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయాలు ఏర్పడుతున్నాయి. దీనికి తగినట్లుగా ఇప్పుడు సాగర్ నీటి విడుదలను కూడా నిలిపేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సాగర్ ఎడమ కాల్వ కింద దాదాపు 2.50 లక్షల ఎకరాల్లో వరి నాట్లు వేశారు. ఇందులో ముందస్తుగా దాదాపు 80 వేల ఎకరాల్లో నాట్లు వేయగా, అవి వరి ఈత, గింజ పోసుకునే దశలో ఉన్నాయి. మరో 1.20 లక్షల ఎకరాల్లో ఆలస్యంగా నాట్లు వేయడంతో అవి చిరు పొట్ట దశలో ఉన్నాయి. వీటికి దాదాపు నవంబరు మొదటి వారం వరకూ నీరు అవసరం ఉంటుంది. అయితే దాదాపు పది రోజులుగా నీటి సరఫరాను నిలిపివేయడంతో పంటలు ఎండిపోయి దిగుబడులు రావని రైతులు చెబుతున్నారు. ఒక్క ఎకరంకు 20 నుండి 25 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేస్తున్న వరి పంట ఎండిపోతోందని కన్నీటి పర్యాంతమవుతున్నారు. చేతికి వచ్చే సమయంలో నీటిని విడుదల చేయకపోయినట్లయితే ఆరుగాలం పడిన కష్టం, పెట్టిన పెట్టుబడి వృధా అవుతుందని రైతులు వాపోతున్నారు.

# అసెంబ్లీ ఎన్నికలు సమర్థంగా నిర్వహణకు అంతా సిద్ధం

## జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, అక్టోబరు 30 ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అంతా సిద్ధం చేసినట్లు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ వివరించారు. తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్‌కుమార్ వ్యాస్, డైరక్టర్ ఎలక్షన్ పంకజ్ శ్రీవాస్తవ, తెలంగాణ సిఈఓలతో పాటు జిల్లాల ఎన్నికల అధికారులతో ఎన్నికల ఏర్పాట్లపై న్యూఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నికల సందర్భంగా నవంబరు 3వ తేది నుంచి నామినేషన్లు వేసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆర్ఓ కార్యాలయం వద్ద లా అడ్ ఆర్డర్ నామినేషన్ సందర్భంగా అఫిడవిట్ పరిశీలన, క్లైమ్ అండ్ ఆబ్జెక్షన్, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ కేంద్రాలలో సదుపాయాలు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు, నిఘా, సీజ్ చేసిన మొత్తం విడుదలకు జిల్లా పిర్యాదుల కమిటీ ఏర్పాటు పనితీరు, మద్యం వివరాలు, ఈవిఎం ర్యాండమైజేషన్ ఇతర ఎన్నికల ఏర్పాట్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ నగదు, ఆభరణాలు, మద్యం, గంజాయి, మత్తు పదార్థాలను పట్టుకునేందుకు నియోజకవర్గానికి మూడు బృందాలు 24 గంటల పాటు నిఘా ఉండేందుకు 105 బృందాలను ఏర్పాటు చేసినట్లు, వారికి తగిన శిక్షణ కూడా ఇచ్చామన్నారు. టీంలో సగం మందిని కేంద్ర బలగాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధం లేని నగదు, ఆభరణాలు జిల్లా ఫిర్యాదుల కమిటీ ద్వారా విచారణ చేసి బాధిత వ్యక్తులకు అందజేస్తున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు 128 కేసులకు గానూ 99 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. 10లక్షల కంటే ఎక్కువ నగదు సీజ్ చేసిన 12 కేసులను ఐటిశాఖకు నివేదించినట్లు తెలిపారు.

సీజ్ చేసిన మొత్తం ప్రజలకు ఇబ్బంది కాకూడదనే ఉద్దేశ్యంతో జిల్లా ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు చేసినట్లు డైరక్టర్ పంకజ్ శ్రీవాస్తవ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా విచారణ చేసి రోజువారీగా విడుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. నవంబరు 3వ తేది నుంచి నామినేషన్ దాఖలు చేసే సందర్భంగా పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. అక్కడ లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా తీసుకోవాలన్నారు. ఆర్ఓ కార్యాలయంలో లా అండ్ ఆర్డర్, సెక్యూరిటీ ఆరేంజ్‌మెంట్ పోలీసు నోడల్ అధికారి రేపటిలోగా ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు కమిషనర్ వివరించారు. అంతేకాకుండా సిసి టీవి వీడియోగ్రఫి, వాల్ క్లాక్‌లు కూడా ఏర్పాటు, ఈనెల 31లోగా ఏర్పాటు చేస్తామని, అఫిడవిట్ పరిశీలన చేసేందుకు ఆర్ఓలకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల కోసం ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రకారంగా అన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు అందులో కొన్ని ఇప్పటికే ఏర్పాటు పూర్తిచేసినట్లు రోనాల్డ్‌రోస్ కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సిపి సందీప్‌శాండిల్య, అదనపు సిపి విక్రమ్‌సింగ్‌మమాన్, జిల్లా కలెక్టర్, డిప్యూటీ డిఈఓ అనుదీప్ దురిశెట్టి, అదనపు కమిషనర్ శంకరయ్య, నోడల్ అధికారులు డిప్యూటీ కలెక్టర్‌లు, అదనపు కమిషనర్ స్నేహ శబరీష్‌లు పాల్గొన్నారు.

# పారదర్శకత, జవాబుదారీతనం రైల్వే ఉద్యోగుల ప్రత్యేకత

## సెంట్రల్ విజిలెన్స్ మాజీ కమిషనర్ కెవి చౌదరి



**హైదరాబాద్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** పారదర్శకత, జవాబుదారీతనం ద.మ.రైల్వే ఉద్యోగుల ప్రత్యేకతలని సెంట్రల్ విజిలెన్స్ మాజీ కమిషనర్ కెవి చౌదరి అన్నారు. ద.మ.రైల్వే నిఘా విభాగం చేపడుతున్న ప్రివెంటివ్ విజిలెన్స్ కార్యకలాపాలను అభినందించారు. సోమవారం ద.మ. రైల్వే అక్టోబర్ 30 నుంచి నవంబర్ 5 వరకు నిర్వహించనున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన 56వ విజిలెన్స్ బులెటిన్ అనిమిషను విడుదల చేశారు. అనంతరం ద.మ.రైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ మల్లేడే అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ద.మ.రైల్వే నిఘా విభాగం చేపడుతున్న నేరపరిశోధన, నిఘా కార్యక్రమాలతో ప్రయాణికులకు మరింత భద్రతతో కూడిన సౌకర్యాలు అందుతాయన్నారు. సంస్థాగత సామర్థ్యంలో మొత్తం మెరుగుదలలో ఈ కార్యకలాపాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా ద.మ.రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, రైల్వే బోర్డు మార్గదర్శకత్వంలో 3 నెలల పాటు ప్రివెంటివ్ విజిలెన్స్ కార్యకలాపాలను నిర్వహించడానికి వీలుగా జోన్ మొత్తంను ఫోకస్ ఏరియాలుగా కవర్ చేయడంలో కచ్చితమైన ప్రణాళిక కోసం చేస్తున్న కృషికి గాను రైల్వే విజిలెన్స్ విభాగాన్ని అభినందించారు. ఈ ప్రచారంలో గణనీయమైన ఫలితాలను సాధించేందుకు అందరూ చురుకుగా పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ద.మ.రైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ మల్లేడే మాట్లాడుతూ చీఫ్ విజిలెన్స్ కమిషన్, రైల్వే బోర్డు దిశా నిర్దేశం మేరకు నిర్వహిస్తున్న నిఘా అవగాహన విధానాలను వివరించారు.

# డీఎస్‌సీకి 1,77,502 దరఖాస్తులు: ఎన్నికల తరువాతే పరీక్షలు

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లోని ఉపాధ్యాయుల ఖాళీల భర్తీ కోసం నిర్వహించనున్న డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ(డీఎస్‌సీ)కి దరఖాస్తుల ప్రక్రియ ముగిసింది. దరఖాస్తుల సమయం ముగిసే సమయానికి 1,77,502 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు ప్రకటించారు. పేమెంట్ చెల్లించడానికి శుక్రవారంతో గడువు ముగియగా.. దరఖాస్తులను అప్‌లోడ్ చేయడానికి శనివారం వరకు అవకాశం కల్పించిన సంగతి తెలిసిందే. నవంబర్ 30న తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఉన్నందున నవంబర్ 20 నుంచి 30 వరకు నిర్వహించాలని నిర్ణయించిన పరీక్షలను వాయిదా వేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో 5089 ఉపాధ్యాయుల పోస్టులకు డీఎస్‌సీ నిర్వహించాలని నోటిఫికేషన్‌ను జారీ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. అప్పటి నుంచి ఎన్నికల విధుల్లో ఉండే అధికారులు డిసెంబర్ 3న జరిగే కౌంటింగ్ వరకు అదే విధుల్లో కొనసాగుతారు. ఈ నేపథ్యంలో నవంబర్ 20 నుంచి 30 వరకు నిర్వహించాల్సిన డీఎస్‌సీ పరీక్షలను నిర్వహించడం కష్టంగా ఉండనున్న నేపథ్యంలో పరీక్షలను వాయిదా వేయాలని అధికారులు నిర్ణయించిన విషయం తెలిసిందే. పరీక్షలను ఎప్పుడు నిర్వహిస్తారనేది తరువాత ప్రకటిస్తామని అధికారులు ప్రకటించారు.

# నవంబర్ 4 నుంచి ఆన్‌లైన్‌లో జ్యుడీషియల్ పోస్టుల హాల్ టికెట్లు: హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్

**హైదరాబాద్, అక్టోబర్ 30, ప్రభాతవార్త :** నవంబర్ 4న జరిగే జ్యుడీషియల్ సర్వీసెస్‌కి సంబంధించిన టైపిస్ట్, కాపీయిస్ట్ పోస్టులకు పరీక్షల హాల్ టికెట్లను అందుబాటులో ఉంచారు. అర్హులైన అభ్యర్థులు హాల్ టికెట్లను హైకోర్టు వెబ్‌సైట్ టీఎస్ హెచ్‌సీ.గవ్.ఇన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని హైకోర్టు రిజిస్ట్రార్ తెలిపారు. అదనపు సమాచారం కోసం 040 23688394 నంబరును సంప్రదించాలని సూచించారు.

# విష్ణుకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తాం: మంత్రి హరీశ్‌రావు



విష్ణు ఇంటికి వెళ్లిన మంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్30:** రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి రావాలని మంత్రి హరీశ్‌రావు అన్నారు. సోమవారంనాడు జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డి ఇంటికి ఆయన వెళ్లారు.ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌ను బిఆర్ఎస్‌లోకి మంత్రి ఆహ్వానించారు. విష్ణుకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన మాతో కలిసి పనిచేశారని చెప్పారు. బిఆర్ఎస్‌లో చేరాలని విష్ణుని కోరామని, దానికి ఆయన సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటే పి.జనార్ధన్‌రెడ్డి (పిజేఆర్) అనే విధంగా ఉండేదని, కాంగ్రెస్‌తమను అవమానించిందని విష్ణు బాధపడ్డాడు అని తెలిపారు. అనేక ఉద్యమాల్లో ఆయన మాతో కలిసిపోరాడారని,పట్టపగలు డబ్బు కట్టలతో దొరికిన వ్యక్తి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, అతడు సీట్లు అమ్ముకున్నాడని ఆరోపించారు. ఈ రాష్ట్రం ఎవరి చేతుల్లో ఉంటే బాగుంటుందనేది ప్రజలుగుర్తించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకివస్తే రాష్ట్రం నాశనం అవుతుందన్నారు. ఈ ఎన్నికలు తెలంగాణవాదులకు, ద్రోహులకు మధ్య జరుగుతున్నాయన్నారు. విష్ణువర్ధన్‌రెడ్డి జూబీహిల్స్ నుంచి కాంగ్రెస్ టికెట్‌ను ఆశించగా నిరాశే మిగిలింది. అక్కడ మాజీ ఎంపీ మహమ్మద్ అజహరుద్దీన్ ఆ పార్టీ టికెట్ కేటాయించింది. ఈ క్రమంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన విష్ణు ఆదివారం సిఎం కెసిఆర్‌ను కలిశారు. ఈ నేపథ్యంలో హరీశ్‌రావు ఆయన నివాసానికి వెళ్లి పార్టీలోకి ఆహ్వానించారు.

# కూకట్‌పల్లి సీటు జనసేనకు ఇవ్వొద్దని బిజెపి కార్యాలయం వద్ద నిరసన

**హైదరాబాద్, అక్టోబరు 30 ప్రభాతవార్త:** బిజెపిలో టికెట్‌లు ప్రకటించకుండానే లొల్లి మొదలైంది. బిజెపి, జనసేన పొత్తు పార్టీలో చిచ్చు రేపుతుంది. పొత్తులో భాగంగా కుకట్‌పల్లి నియోజకవర్గాన్ని జనసేనకు ఇస్తున్నారన్న ఊహాగానాల నేపథ్యంలో సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయం ముందు బిజెపి కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు ప్లకార్డులతో నిరసనలు తెలిపారు. కూకట్‌పల్లి గడ్డ, బిజెపికిఅడ్డా అంటూ నినాదాలు చేశారు. ఈ సీటును జనసేకు ఇస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా బిజెపి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీశ్‌రెడ్డి మాట్లాడుతూ జనసేనకు కూకట్‌పల్లి సీటు కేటాయిస్తారని వార్తలు వస్తున్నాయని,మా నేతలు అదే పేర్కొంటున్నారని, అయితే జనసేనకు ఇస్తే ఊరుకునేది లేదన్నారు. బిజెపి గుర్తు మీద ఎవరు పోటీ చేసిన గెలుస్తామని, ఇది మా నాయకులకు తెలిపేందుకు నిరసన తెలుపుతున్నామన్నారు. జనసేనకు ఆ స్థానాన్ని కేటాయించి తమ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయవద్దన్నారు. కూకట్‌పల్లి స్థానాన్ని జనసేనకు కేటాయించడం అంటే బిఆర్ఎస్‌ను గెలిపించడమేనని అన్నారు.

# మోసగించేందుకే బిసి ముఖ్యమంత్రి

## రాహుల్ ప్రధాని అయితే బిసి కులగణన

## బిజెపి రిమోట్‌కంట్రోల్ మోహన్ భగత్ వద్ద ఉంది: వి.హనుమంతరావు

**హైదరాబాద్, అక్టోబర్ 30,ప్రభాతవార్త:** బిసిలను మోసం చేయడానికి బిజెపి తెరపైకి బిసి ముఖ్యమంత్రి ప్రతిపాదన తీసుకొచ్చిందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు ఆరోపించారు.గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ముస్లిం రిజర్వేషన్ తొలగిస్తామని బిజెపి అంటున్నది ఇదేం లేక్క అని ప్రశ్నించారు. మోదీ బిసి మంత్రిత్వశాఖను పెట్టాలని కోరినా ఏర్పాటు చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిసి వర్గానికి చెందిన బండిసంజయ్‌ని తొలగించి కిషన్‌రెడ్డిని పెట్టిండ్రు ఎన్నికలలో ఓట్లకోసమే బిసి సిఎం డ్రామా చేస్తున్నారు,బిసి రిజర్వేషన్ పెంచాలని క్రిమిలేయర్ ఎత్తివేయాలని వేయాలని కోరాం అని అన్నారు.బిసిలో నోట్లో మన్నుకొట్టేపాలసీలు చేస్తున్నారని ఆవేదన చెందారు. బిసి కులగణ రాహుల్ ప్రధానమంత్రి అయితే చేస్తాడని కెసిఆర్ బిసి కులగనణ చేసి ఎందుకు బయటపెడతలేదని నిలదీశారు. బీహార్‌లో నితీష్ గనణ చేశారు. తమిళనాడు, ఒరిస్సాలలో కూడా గణన చేస్తున్నారు. బిజెపి ఏం హామి ఇచ్చినా నాగపూర్‌లో దాని రిమోట్ మోహన్‌భగత్ చేతిలో వుంటదని ఎద్దేవా చేశారు. అంబర్‌పేట టికెట్టు ఆశించిన నూతి శ్రీకాంత్‌కు టికెట్ ఇవ్వకూడదని నేనే చెప్పాను రోహిన్‌రెడ్డిని గెలిపించుకుంటాం అని అన్నారు. నన్ను తిట్టినోడికి కొట్టినోడికి నేను టికెట్టు ఇప్పించాలా అని ప్రశ్నించారు.

# హింసను కాంగ్రెస్ ఎప్పుడు నమ్ముకోదు

## ప్రభాకర్‌రెడ్డిపై దాడిచేసిన ఘటనపై పారదర్శకంగా విచారణ జరపాలి: టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 30,ప్రభాతవార్త:** దుబ్బాక అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి చేసిన సంఘటనను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ హింసను ఎప్పుడు నమ్ముకోదని ఆయన ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అహింస మూల సిద్దాంతంగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. కత్తితో దాడిచేసిన వ్యక్తి ఎవరైనా కేసు నమోదు చేసి అరెస్టు చేసి పూర్తిస్థాయిలో విచారణ జరిపి విషయాలు బయటపెట్టాలనిఅనిఆయన కోరారు.

**బిజెపి కార్యకర్త దాడిచేశారని ప్రాథమిక సమాచారం : చామల కిరణ్ కుమార్‌రెడ్డి**

దుబ్బాకలో కొత్తప్రభాకర్‌రెడ్డిపై దాడి చేసిన వ్యక్తి



బిజెపికి చెందిన కార్యకర్త అని టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఆ వ్యక్తిని రఘు నందన్‌రావు కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారని ఆయన తెలిపారు. కాంగ్రెస్‌వ్యక్తి అని బిజెపి ప్రచారం చేయదం దుర్మార్గం ప్రజలను తప్పుదోవ పట్టించడం అని ఆయన అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటే. దుబ్బాక ఘటనపై డిజిపి స్పందించాలి. దుబ్బాక ఘటనను ఖండిస్తున్నాం.

# బుమ్రా నాకంటే మంచి బౌలర్

## పాకిస్థాన్ మాజీ క్రికెటర్ వసీమ్ అక్రమ్

**న్యూఢిల్లీ:** వన్డేప్రపంచకప్‌లో టీమిండియా పేస్‌బౌలర్ జస్ప్రీత్‌బుమ్రా అదరగొడుతున్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో బుమ్రా నిప్పులు చెరిగాడు. ఈమ్యాచ్‌లో 6.5ఓవర్లు బౌలింగ్ చేసిన బుమ్రా ..32పరుగులు ఇచ్చి 3వికెట్లు పడగొట్టాడు. ఇప్పటివరకు ఈటోర్నిలో ఆడిన ఆరుమ్యాచ్‌లలో 14వికెట్లు పడగొట్టిన బుమ్రా ..అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో మూడోస్థానంలో కొనసాగుతున్నాడు. ఈనేపథ్యంలో బుమ్రాపై పాకిస్థాన్ క్రికెట్ దిగ్గజం వసీం అక్రమ్ ప్రశంసల వర్షం కురిపించాడు. కొత్తబంతితో బుమ్రా అద్భుతాలు సృష్టిస్తున్నాడని బుమ్రాను కొనియాడారు. బుమ్రా పవర్ ప్లేలో అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు. బంతిని రెండువైపులా స్వింగ్ చేయగల సత్తా అతనికి ఉంది. బ్యాటర్ మూమెంట్స్‌కు తగ్గట్లుగా బౌలింగ్ చేస్తున్నాడు. కొత్తబంతితో నాకంటే బాగా బౌలింగ్ చేస్తున్నాడనటంలో ఎలాంటి సందేహం లేదు. వరల్డ్ క్రికెట్‌లో నావరకు అయితే బుమ్రానే అత్యుత్తమ బౌలర్ అని ఓటివి ఛానెల్‌తో మాట్లాడుతూ అక్రమ్ పేర్కొన్నాడు.






# సెమీస్‌రేసులో అఫ్ఘానిస్థాన్

## శ్రీలంకపై 7వికెట్లతేడాతో ఘనవిజయం

### పాయింట్ల పట్టికలో 5వ స్థానం

**లక్నో:** వన్డేప్రపంచకప్‌లో అగ్రశ్రేణి జట్లను సైతం సవాల్ చేస్తున్న అఫ్ఘానిస్తాన్ మరోసారి అదరగొట్టింది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో అదరగొట్టి వరల్డ్‌కప్‌లో మూడో విజయాన్ని నమోదు చేసింది. ఇంగ్లాండ్ ,పాకిస్తాన్‌లకు షాకిచ్చిన అఫ్గానిస్థాన్ ..సోమవారం పూణేవేదికగా జరిగిన మ్యాచ్‌లో శ్రీలంకను ఓడించి సెమీస్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. తొలుత బౌలింగ్ చేసి శ్రీలంకను 241 పరుగులకే కట్టడి చేసిన ఆఫ్ఘాన్ ..ఛేదనలో 45.2ఓవర్లలో 3వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని అందుకుంది. దీంతో శ్రీలంకపై 7వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈమ్యాచ్‌లో ఆఫ్ఘాన్ ఆటగాళ్లు రహ్మత్ షా (73బంతుల్లో 62, 7ఫోర్లు )రాణించగా ..కెప్టెన్ హస్మతుల్లా షాహిది (74బంతుల్లో 58 నాటౌట్, 2ఫోర్లు 1సిక్స్), అజ్మతుల్లా ఓమర్‌జయ్ (62 బంతుల్లో 72 నాటౌట్ , 6ఫోర్లు 3సిక్సర్లు )అజేయంగా నిలిచి ఆజట్టుకు తిరుగులేని విజయాన్ని అందించారు. ఈమ్యాచ్‌లో గెలుపుతో పాయింట్ల పట్టికలో లంక, పాకిస్థాన్‌లను వెనక్కి నెట్టిన అఫ్గాన్‌జట్టు ఐదోస్థానానికి దూసుకెళ్ళింది.

**మొదట్లో తడబడినా..**

లంకేయులు నిర్దేశించిన మోస్తారు లక్ష్యఛేదనలో అఫ్గాన్‌కు తొలి ఓవర్లోనే భారీషాక్ తగిలింది. ఆజట్టు ఓపెనర్ రహ్మనుల్లా గుర్బాజ్ పరుగులేమీ చేయకుండానే ఔట్ అయ్యాడు. దిల్షాన్ మధుశంక అద్భుతమైన ఇన్‌స్వింగర్‌తో గుర్బాజ్‌ను బౌల్డ్ చేశాడు. స్కోర్‌బోర్డుపై పరుగులఖాతా తెరవడానికంటే ముందే ఆఫ్ఘాన్ వికెట్ల ఖాతా తెరిచింది. కానీ మరో ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ (57 బంతుల్లో 39, 4ఫోర్లు, 1సిక్సర్)కు జతకలిసిన రహ్మత్‌షా రెండో వవికెట్‌కు 73పరుగుల జోడించారు. లంకబౌలర్లు కవ్వించే బంతులు వేసినా అనవసర షాట్ల జోలికి పోకుండా ఇన్నింగ్స్‌ను నిర్మించారు. తొలి పవర్ ప్లేలో ఓవర్‌కు ఒకబౌండరీ చొప్పున రన్‌రేట్‌పడిపోకుండా ఆడిన ఈజోడీని మధుశంక విడదీశాడు. అతడు వేసిన 17వ ఓవర్లో సార్ట్‌బాల్‌ను ఆడబోయి థర్డ్‌మ్యాన్ వద్ద ఉన్న కరుణరత్నె చేతికి చిక్కాడు. జద్రాన్‌స్థానంలో వచ్చిన కెప్టెన్ హష్మతుల్లా షాహిది కూడా లంకబౌలర్లకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. రహ్మత్‌షా -హష్మతుల్లా జోడీ అంతగా అనుభవం లేని లంక పేసర్లతోపాటు మహీశ్ తీక్షణ, ధనుంజయ డిసిల్వల స్పిన్ దాడిని సమర్థవంతంగా ఎదుర్కొంది. మూడోవికెట్ నష్టానికి ఈఇద్దరు 58 పరుగులు భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. 61బంతుల్లో అర్థ సెంచరీ పూర్తి చేసిన రహ్మతుల్లా ..కసున్ రజిత్ వేసిన 28వ ఓవర్‌లో ఆఖరిబంతికి కరుణరత్నెకు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. 28ఓవర్‌లో 3వికెట్లు కోల్పోయి 131 పరుగులు చేసిన అఫ్గాన్‌మరో వికెట్ కోల్పోకుండా విజయం దిశగా దూసుకెళ్ళింది. అజ్మతుల్లా ఒమర్‌జయ్‌తో కలిసి కెప్టెన్ హష్మతుల్లా అఫ్ఘాన్‌ను విజయ తీరాలు చేర్చాడు.

## శ్రీలంక జట్టు వీరాభిమాని అబేశేఖర కన్నుమూత

### సంతాపం తెలిపిన దిగ్గజ క్రికెటర్లు



**కొలంబో:** శ్రీలంక క్రికెట్ జట్టు వీరాభిమాని పెర్సీ అబేశేఖర (87) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం తనస్వగృహంలో తుది శ్వాస విడిచారు. అందరూ అబేశేఖరను ముద్దుగా "అంకుల్ పెర్సీ" అని పిలుచుకునేవారు. శ్రీలంక జట్టు ఎక్కడ ఆడిన ఆయన స్టేడియంకు వచ్చి సపోర్టు చేసేవాడు. 1979ప్రపంచకప్ నుంచి తనజట్టును ఉత్సాహపరుస్తూ వచ్చాడు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత స్టేడియాల్లో అంకుల్ పెర్సీ శ్రీలంక జాతీయ జెండాను రెపరెపలాడించేవారు. గతేడాది వరకు జట్టుతోనే కలిసి ప్రయాణం చేసిన అంకుల్ పెర్సీ ..అనారోగ్యం కారణంగా ఇంటికే పరిమితమయ్యారు. ఈక్రమంలోనే ఈఏడాది సెప్టెంబర్‌లో వైద్యఖర్చుల కోసం రూ.50లక్షల చెక్‌ను శ్రీలంక క్రికెట్‌బోర్డు అబేశేఖరకు అందించింది. అదేవిధంగా ఈఏడాది ఆసియాకప్ సందర్భంగా టీంఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ కూడా అభేశేఖరను తన నివాసంలో కలిశాడు. కాగా ఆయన మృతిపట్ల శ్రీలంక దిగ్గజాలు సనత్ జయసూర్య, రస్సెల్ అర్నాల్డ్, సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలిపారు.

## ఆటగాళ్ల ఎంపికపై అవినీతి ఆరోపణలు

### పాకిస్థాన్‌జట్టు చీఫ్ సెలక్టర్ పదవికి ఇంజమామ్ ఉల్‌హక్ రాజీనామా

**ఇస్లామాబాద్:** వన్డేప్రపంచకప్‌లో పాకిస్థాన్ పేలవ ప్రదర్శన చేస్తుంది. దీంతో ఈటోర్ని ముగిసిన తర్వాత జట్టుతోపాటు సెలక్షన్ కమిటీలో మార్పులు చేస్తామని పాకిస్థాన్ క్రికెట్‌బోర్డు (పిసిబి) ఇటీవల హింట్ ఇచ్చింది. కెప్టెన్‌గా బాబర్ అజామ్‌ను తొలగిస్తారని వార్తలొస్తున్నాయి. ఈక్రమంలోనే పిసిబిలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఛీఫ్‌సెలక్టర్‌గా ఉన్న ఇంజమామ్ ఉల్ హక్ తనపదవికి రాజీనామా చేశాడు. తన రాజీనామా లేఖను పిసిబి ఛీఫ్ జకా అష్రఫ్‌కు పంపించాడు. అవినీతి ఆరోపణలపై విచారణ చేపట్టడానికి పిసిబి ఐదుగురు సభ్యులతో నిజనిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసింది. 'కొం తమంది వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారు. ఆ ఆరోపణలపై నిజనిజాలు తెలుసుకోవాలి. ఈఅంశంపై పిసిబి విచారణ చేయాలి. నాకు ప్లేయర్ ఏజెంట్ కంపెనీతో ఏ సంబంధమూ లేదు "అని ఇంజమామ్ ఉల్ హక్ పేర్కొన్నాడు. కాగా యజో ఇంటర్నేషనల్ లిమిటెడ్ ప్లేయర్స్ ఏజెన్సీలో ఇంజమామ్ వాటాదారుగా ఉన్నట్లు తెలుస్తుంది. పాక్‌జట్టులోని ప్రధాన ఆటగాళ్లు బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్ , షాహీన్ అఫ్రీది మరికొంతమంది ప్లేయర్లకు ఈసంస్థతో అనుబంధం ఉంది. ఇంజమామ్ ఉల్‌హక్‌కు అనుకూలంగా ఉండే ఆటగాళ్లనే ప్రపంచకప్‌కు ఎంపిక చేశారని ఆరోపణలు ఉన్నాయి.

## 'మహిళల పని గురించి మాట్లాడరే?: రాధికా గుప్తా

**ముంబై, అక్టోబరు 30:** అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ చేరాలంటే దేశ యువత వారానికి 70 గంటల చొప్పున పని చేయాల్సి అవసరం ఉందని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి వ్యక్తంచేసిన అభిప్రాయంపై దుమారం కొనసాగుతూనేఉంది. కొందరు వ్యాపారవేత్తలు ఆయనకు మద్దతుగా నిలవగా, మరికొందరు మాత్రం వ్యతిరేకిస్తున్నారు. తాజాగా



ఎడెల్వీస్ మ్యూచువల్ ఫండ్ సిఇఒ, మేనేజింగ్ డైరెక్టర్ రాధికా గుపాక్త దీనిపై స్పందించారు. భారత మహిళలు కొన్ని దశాబ్దాలుగా వారానికి 70 గంటల కంటే ఎక్కువే చాకిరీ చేస్తున్నా, దాని గురించి ఎవరూ పట్టించుకోవడం లేదంటూ నారాయణ మూర్తి వ్యాఖ్యలకు గట్టిగా బదులిచ్చారు. 'ఇళ్లు, ఆఫీసుల మధ్య ఎంతో మంది భారతీయ మహిళలు ఈ దేశాన్ని నిర్మించేందుకు, తర్వాతి తరాన్ని తయారు చేసేందుకు వారానికి 70 గంటల కంటే ఎంతో ఎక్కువ సమయమే పనిచేస్తున్నారు. కొన్ని యేళ్లు, దశాబ్దాలుగా ఎలాంటి డబ్బులు డిమాండ్ చేయకుండా చిరునవ్వుతో ఓవర్‌టైమ్ చేస్తున్నారు. తమాషా ఏంటంటే, మా పని గురించి ట్విట్టర్‌లో ఎవరూ డిబేట్ చేయట్లేదు' అని రాధికా గుప్తా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. రాధికా గుప్తా అభిప్రాయాన్ని పలువురు సిఇఒలు, నెటిజన్లు స్వాగతించారు. 'సరిగ్గా చెప్పారు. ప్రతి ఇంట్లో మొదటగా లేచి ఆఖరిగా తినేది అమ్మే. ఆఖరిగా నిద్రపోయేదీ అమ్మే. పితృస్వామ్య భావన నుంచి బయటపడనంత వరకు మహిళలు, పురుషుల మధ్య ఈ అసమానతలు తొలగిపోవు' అంటూ కొందరు నెటిజన్లు అభిప్రాయపడ్డారు. ఇటీవల తన పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ నారాయణ మూర్తి పనిగంటలపై ఈ వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జపాన్, జర్మనీ ప్రజలు ఎలాగైతే విరామం ఎరుగక పనిచేశారో, అదే తరహాలో దేశ యువత పనిచేయాలని అన్నారు. అయితే ఈ వ్యాఖ్యలను నెటిజన్లు వ్యతిరేకించగా, కొందరు బాస్‌లు మాత్రం స్వాగతించారు.

# 'జి' మాజీ సిఇఒ గోయెంకాకు ఊరట..

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** జీ ఎంటర్‌టైన్‌మెంట్ మాజీ ప్రమోటర్ పునీత్ గోయెంకాకు 'సెక్యూరిటీస్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌లో ఊరట లభించింది. జీ గ్రూప్ సహా సోనీతో విలీనం తర్వాత ఏర్పాటు కాబోయే సంస్థల్లో ఎలాంటి కీలక పదవులు చేపట్టొద్దంటూ గతంలో సెబి ఆయనను ఆదేశించింది. ఈ ఆదేశాలను తాజాగా ఎస్ఎటి పక్కన పెట్టింది. దీంతో గోయెంకా మళ్లీ జీ గ్రూప్‌లో కీలక బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. జీ-సోనీ విలీనం తర్వాత ఏర్పాటయ్యే నూతన సంస్థకు ఎండి, సిఇఒగానూ వ్యవహరించేందుకు ఆయనకు ఎస్ఎటి అనుమతించింది. జీ ఎంటర్‌టైన్‌మెంట్ షేరు విలువ సోమవారం 1.24శాతం పెరిగి రూ.252.25 వద్ద ట్రేడవుతోంది. పునీత్ గోయెంకా, ఆయన తండ్రి, జీ ఎంటర్‌టైన్‌మెంట్ మాజీ చైర్మన్ సుభాష్ చంద్రపై సెబి జరుపుతున్న దర్యాప్తు మాత్రం కొనసాగుతుందని స్పష్టం చేసింది. దీనికి ఇరువురూ సహకరించాలని ఆదేశించింది. సెబి ఆదేశాలను సవాల్ చేస్తూ గోయెంకా ఎస్ఎటిని ఆశ్రయించిన నేపథ్యంలోనే తాజా తీర్పు వెలువడింది. తమ పదవులను అడ్డం పెట్టుకొని జీ మీడియా సంస్థ నుంచి నిధులు మళ్లించారన్న ఆరోపణల నేపథ్యంలోనే గోయెంకా, సుభాష్ చంద్రపై సెబి చర్యలకు ఉపక్రమించింది. దీనిపై ఎనిమిది నెలల్లో విచారణను పూర్తి చేస్తామని ఆగస్టులో తెలిపింది, మరోవైపు గోయెంకా అభ్యర్థన మేరకు దీనిపై విచారణ జరిపిన ఎస్ఎటి తమ తీర్పును సెప్టెంబరు 27న రిజర్వ్ చేసి సోమవారం వెలువరించింది. సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్ ఇండియా, జీ ఎంటర్‌టైన్‌మెంట్ విలీనం అయ్యేందుకు 2021 డిసెంబరులోనే ఒప్పందాలపై సంతకం చేశాయి. ఇరు కంపెనీల నెట్‌వర్క్‌లు, డిజిటల్ ఆస్తులు, ప్రొడక్షన్ కార్యకలాపాలు, ప్రోగ్రామ్ లైబ్రరీలన్నీ కలిసిపోతాయని ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి. కానీ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో కొంత జాప్యం జరుగుతూ వచ్చింది.




## ఆర్థిక సంవత్సరం మొదటి భాగంలో టెక్కీల నిరాశ..

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** 2023 ఐటి రంగంలో పెను మార్పులను సృష్టించింది. చాలా మంది కట్టుకున్న టెక్ కలలు వాస్తవ రూపందాల్చలేదు. ప్రస్తుతం దేశంలో నాన్‌టెక్నాలజీ ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా పెరుగుతున్నాయని జాబ్ పోర్ట్స్ సమాచారం ప్రకారం తెలుస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరం మొదటి అర్థభాగంలో దేశంలోని టాప్-10 టెక్ కంపెనీలు తమ ఉద్యోగుల వివరాలను అందించాయి. ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో వీటిలో రూ.21.1 లక్షల మంది మొత్తం ఉద్యోగులు ఉండగా, సెప్టెంబరు చివరి నాటికి ఈ సంఖ్య 20.6 లక్షలకు క్షీణించింది. ఫలితంగా 51,744 మంది ఉద్యోగాలను కోల్పోయారు. దేశంలోని టాప్ ఐటి సేవల కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్‌టెక్నాలజీ, టెక్ మహీంద్రా, కాగ్నిజెంట్, ఎంఫాసిస్, పెర్సిస్టెంట్ సిస్టమ్స్, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ కంపెనీలు 25యేళ్లలో మొదటిసారిగా ఏకకాలంలో ఉద్యోగుల పతనాన్ని నమోదు చేసినట్లు స్టాటిస్ట డేటా వెల్లడించింది. దీంతో ఈ యేడాది మొదటి అర్థభాగంలో ఐటి కంపెనీల్లో ఉద్యోగుల సంఖ్యలు తగ్గిన తర్వాతవాస్త సంఖ్యలను పరిశీలిస్తే, టిసిఎస్ 6,06,985, విప్రో 2,44,707, టెక్ మహీంద్రా 1,50,604, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ 85,532, కాగ్నిజెంట్ 3,45,600, ఇన్ఫోసిస్ 3,28,764, హెచ్‌సిఎల్ టెక్నాలజీ 2,21,139, పెర్సిస్టెంట్ సిస్టమ్స్ 22,842, ఎంఫసిస్ 33,771 మంది ఉద్యోగులను కలిగి ఉన్నాయి. అలాగే రెండవ త్రైమాసికంలో టాప్ టెక్ కంపెనీలు రానున్న త్రైమాసికాల్లో నియామకాలను తగ్గిస్తామని ఇప్పటికే స్పష్టం చేశాయి. ఇన్ఫోసిస్ సిఎఫ్ఒ నిలంజన్ రాయ్ అయితే కంపెనీ క్యాంపస్ నియామకాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. విప్రో ఇప్పటికే ఇచ్చిన ఆఫర్లను నిలుపుకునే ప్రయత్నంలో కొత్త ఆఫర్లను నిలిపివేసింది.


## ఎయు స్మాల్ ఫైనాన్స్‌లో ఫిన్‌కేర్ విలీనం!

**ముంబై, అక్టోబరు 30:** స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు (ఎస్‌ఎఫ్‌బి) రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఏయూ ఎస్‌ఎఫ్‌బిలో ఫిన్‌కేర్ ఎస్‌ఎఫ్‌బి విలీనం కానుంది. అన్ని అనుమతులు లభిస్తే 2024 ఫిబ్రవరి 1 నుంచి విలీనం అమల్లోకి రానుంది. ఇది పూర్తిగా షేరు ఆధారిత విలీన ఒప్పందం. తాజా పరిణామం నేపథ్యంలో ఫిన్‌కేర్ రూ.625 కోట్ల ప్రతిపాదిత ఐపిఒ నిలిచిపోనుంది. విలీన ఒప్పంద నిబంధనల ప్రకారం ఫిన్‌కేర్‌లో ఉన్న ప్రతి 2వేల షేర్లకుగానూ ఏయూలో 579 షేర్లు వాటాదారులకు లభిస్తాయి. ఈ ప్రక్రియ పూర్తయితే, ఫిన్‌కేర్ వాటాదారులకు ఏయూలో 9.9శాతం వాటా లభిస్తుంది. ఈ విలీన ఒప్పందానికి ఇరు సంస్థల వాటాదారులతో పాటు ఆర్‌బిఐ, 'కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ)' నుంచి అనుమతిరావాల్సి ఉంది. అలాగే ఫిన్‌కేర్ ఎస్‌ఎఫ్‌బి ప్రమోటర్లు రూ.700 కోట్ల మూలధనాన్నీ అందచేయాల్సి ఉంటుంది. విలీనం తర్వాత ఫిన్‌కేర్ ఉద్యోగులంతా తమ సంస్థలో భాగమవుతారని ఏయూ ఎస్‌ఎఫ్‌బి వెల్లడించింది. అలాగే ఫిన్‌కేర్ ఎండీ, సిఇఒ ఏయూ డిప్యూటీ సిఇఒగా వ్యవహరిస్తారు. ఫిన్‌కేర్ బోర్డు డైరెక్టర్ దివ్య సెహగల్ ఏయూ బోర్డులో చేరతారు. డిజిటల్-ఫస్ట్ ఎస్‌ఎఫ్‌బిగా పేరొందిన ఫిన్‌కేర్ వివిధ రకాలడిపాజిట్, అసెట్ ఉత్పత్తులను అందిస్తోంది. దీనికి దాదాపు 54 లక్షల మంది కస్టమర్లున్నారు. ఈసంస్థ అందిస్తున్న మైక్రోఫైనాన్స్ లోన్లలో 93.6శాతం గ్రామీణ ప్రాంతాల్లోనే ఉండడం విశేషం. తమ డిపాజిట్లు రూ.9,543 కోట్లుగా, మంజూరు చేసిన రుణాల విలువ రూ.10,541 కోట్లుగా ఉన్నట్లు బ్యాంకు వెల్లడించింది.




# వచ్చే నెల స్టాక్ మార్కెట్లకు సెలవులు ఇవే..

**ముంబై, అక్టోబరు 30:** నవంబరు 2023లో దేశీయ స్టాక్ మార్కెట్లు మొత్తం 10 రోజుల పాటు సెలవులో ఉండనున్నాయి. అలాగే దీపావళి సందర్భంగా ముహూరత్ ట్రేడింగ్ కూడా ఈ నెలలోనే ఉండడం విశేషం. దేశంలోని ఈక్విటీ బెంచ్ మార్క్ సూచీలు ఐఎస్ఇ, ఎన్ఎస్ఇలు. ఇవి నవంబరు నెలలో సాధారణ సెలవు దినాలతో పాటు పండుగ సెలవుల కారణగా దాదాపు 10 రోజుల పాటు మూతపడనున్నాయి. ఈ క్రమంలో ముందుగా నవంబరు 14న దీపావళి బలిప్రతిపాదం సందర్భంగా, గురునానక్ జయంతి కారణంగా నవంబరు 27న దేశీయ బెంచ్‌మార్క్ సూచీలు క్లోజ్ అవుతాయి. ఈ క్రమంలోనే దీపావళి బలిప్రతిపాదానికి ముందు నవంబర్ 12న ఆదివారం రోజున సాయంత్రం 6 నుంచి 7.15 వరకు ప్రత్యేకంగా ఒక గంట ట్రేడింగ్ కోసం తెరవబడతాయి. మొత్తంగా నవంబరు నెలలో సెలవులను పరిశీలిస్తే, నవంబరు 4 శనివారం, నవంబరు 5 ఆదివారం, నవంబరు 11 శనివారం, నవంబరు 12 ఆదివారం, నవంబరు 14 దీపావళి, నవంబరు 18 శనివారం, నవంబరు 19 ఆదివారం, నవంబరు 25 శనివారం, నవంబరు 26 ఆదివారం, నవంబరు 27 గురునానక్ జయంతి సందర్భంగా దేశీయ స్టాక్ మార్కెట్లు పనిచేయవు. ప్రస్తుతం అనేక మంది మార్కెట్లోకి కొత్త ఇన్వెస్టర్లు వచ్చినందుకున వారికి ముహూరత్ ట్రేడింగ్ అంటే ఏమిటో తెలియదు. దీపావళితో కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం అవుతుందని భారతీయుల నమ్మకం. అందుకే ఈ రోజున ట్రేడింగ్ చేయడం మంచిని చూకూరుస్తుందని, అదృష్టాన్ని తెచ్చి పెడుతుందని ఇన్వెస్టర్లు నమ్ముతుంటారు. అందుకే నవంబరు 12న సాయంత్రం 6 నుంచి 7.15 గంటల వరకు మార్కెట్లు గంట పాటు ట్రేడింగ్ కొనసాగిస్తాయి. ఈ సమయంలో 15 నిమిషాల ప్రీఓపెనింగ్ ట్రేడ్ కూడా ఉంటుంది. ఈ సమయంలో పెట్టుబడిదారులు ఈక్విటీలతో పాటు, ఎఫ్అండ్ఒ కేటగిరిలో ట్రేడింగ్ చేసేందుకు అనుమతి ఉంటుంది.



# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 30:** హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ వంటి దిగ్గజ కంపెనీల షేర్లు రాణించడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ మన సూచీలు రాణించాయి. సానుకూల కార్పొరేట్ ఫలితాలు మార్కెట్లకు అండగా నిలిచాయి. ఉదయం సెన్సెక్స్ 63,885.56 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైచివరికి 329.85 పాయింట్లు లాభపడి 64,112.65 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 93.65 పాయింట్లు పెరిగి 19,140.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.25 వద్ద నిలిచింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీఎయిర్ టెల్, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, ఇండస్‌ఇండ్‌బ్యాంకు, టిసిఎస్, ఎల్‌అండ్‌టి, కోటక్‌మహీంద్రా బ్యాంకు, ఎస్‌బిఐవంటి షేర్లు లాభాల్లోముగిసాయి. టాటా మోటార్స్, మారుతిసుజుకి, యాక్సిస్ బ్యాంకు, ఎంఅండ్‌ఎం, ఐటిసి, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## అంబానీ నయా బిజినెస్ ప్లాన్..

**ముంబై, అక్టోబరు 30:** ఆసియాలో సంపన్నుడిగా కొనసాగుతున్న అంబానీ ఆన్‌లైన్ రిటైల్, ఫైనాన్షియల్ రంగాల్లో తన కంపెనీ వ్యాపార ప్రయోజనాలను విస్తరించడంలో బిజీగా ఉన్నారు. ఈ క్రమంలోనే భారత దేశపు రూ.1.33 లక్షల కోట్ల క్రెడిట్ కార్డు వ్యాపారంలోకి అడుగుపెడుతున్నారు. దీనిలో భాగంగా కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డులను ప్రారంభించేందుకు రిలయన్స్ గ్రూప్ పెద్ద అడుగు వేస్తోంది. దేశీయ రూపే నెట్‌వర్క్‌లో రెండు క్రెడిట్ కార్డులను ప్రారంభించేందుకు రిలయన్స్ భారత దేశంలోని అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటైన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాతో చేతులు కలిపింది. 'రిలయన్స్ ఎస్‌బిఐ కార్డు' పేరుతో ఇవి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని తెలుస్తోంది. ఇవి రిలయన్స్ కస్టమర్లకు ప్రత్యేకమైన ప్రయోజనాలను ఈ కార్డులు అందిస్తాయి. వీటిలో రిలయన్స్ రిటైల్ కోసం వోచర్‌లు, అలాగే రిలయన్స్ గ్రూప్‌లోని జియోమార్ట్, ఎజియో, అర్బన్ లాడర్, ట్రెండ్స్‌పై డిస్కౌంట్స్ అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం దేశంలో వెస్ట్రన్ క్రెడిట్ కార్డు వినియోగం కల్చర్ వేగంగా విస్తరిస్తోంది. గత యేడాది దేశంలో డెబిట్ కార్డు ట్రాన్సాక్షన్లు రూ.53వేల కోట్ల విలువైనవి జరగ్గా, క్రెడిట్ కార్డు చెల్లింపులు ఏకంగా 1,33,000 కోట్ల రూపాయలుగా నమోదయ్యాయి. దీంతో ఇంతపెద్ద క్రెడిట్ కార్డు మార్కెట్లోకి అడుగుపెట్టాలని రిలయన్స్ అధినేత నిర్ణయించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 ,Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14